సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 8.00 సంపుటి: 18 సంచిక: 284

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ నాటికి సొంత ఇల్లు కలిగి ఉండేటట్లు చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత'

సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్

ఫిజికల్ సైన్స్
ప్రిపరేషన్ ప్లాన్, ముఖ్యమైన ప్రశ్నలు- సమాధానాలు, క్విజ్

- వివరాలు 13,14ల్లో ▶

'సీమ' ఎత్తిపోతల పనులు

నేనే ఆపించా

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

నా మీద గౌరవంతో చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పనులు ఆపేశారు

- ఆయనతో ఏకాంతంగా సమావేశమై ఆ పనులు నిలిపి వేయించా
- కావాలంటే నిజ నిర్ధారణ కమిటీని పంపి చెక్ చేసుకోవచ్చు
- తద్వారా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులకు అనుమతులు తెస్తున్నామని స్పష్టీకరణ
- చంద్రబాబు వైఖరితో 'సీమ' ఎత్తిపోతలకు మరణ శాసనం
- ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రయోజనాలు తాకట్టు
- బాబు తీరుపై విస్తుపోతున్న సాగు నీటి రంగ నిపుణులు, రైతులు

2 లో

మాతృభాషతోనే మనుగడ!

- అధికారిక వ్యవహారాల్లో తెలుగుభాషకు ప్రాధాన్యత అవసరం
- జిల్లా స్థాయి వరకు కోర్టుల్లో తీర్పులు తెలుగులో ఉండాలి
- ప్రపంచ తెలుగు మహాసభల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఉద్ఘాటన

10 లో

నేటి గ్రుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్	157 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	267 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	184 కిలో	స్కిన్ లెస్	304 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

మదురోను తరలిస్తున్న ఫొటోను విడుదల చేసిన ట్రంప్



వెనెజువెలాపై అమెరికా భీకర దాడులు

దేశాధ్యక్షుడు బందీ

- ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- మదురో దంపతులు న్యూయార్క్‌కు తరలింపు
- దక్షిణ అమెరికా దేశంలో ట్రంప్ సేన దమనకాండ
- ఏడు చోట్ల బాంబు పేలుళ్లతో పెను విస్ఫోటం
- అమెరికాలోకి డ్రగ్స్ పోటెత్తడానికి, హింస పేట్రేగడానికి మదురోయే కారణమన్న ట్రంప్

16 లో

మా నాన్న ఆది.. మీ సంగతి తేలుస్తా..

- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు వీరంగం
- గంజాయి మత్తులో పోలీసులపై బూతులతో రెచ్చిపోయిన వైనం
- స్నేహితులతో పార్టీ చేసుకుంటూ ఈగల్ టీంకు అడ్డంగా దొరికిన సుధీర్‌రెడ్డి
- డ్రగ్స్ టెస్ట్ పాజిటివ్ రావడంతో డీ అడిక్షన్ సెంటర్‌కు తరలింపు
- గతంలోనూ డ్రగ్స్ తీసుకుంటూ రెండు సార్లు దొరికిన సుధీర్‌రెడ్డి
- కేసు నుంచి తప్పించేందుకు ఇరు రాష్ట్రాల నుంచి పెద్ద స్థాయిలో ఒత్తిళ్లు

5 లో

‘సీమ’ ఎత్తిపోతల పనులు నేనే ఆపించా

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

నా మీద గౌరవంతో చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పనులు ఆపేశారు

రెండు రాష్ట్రాల మధ్య మంచి వాతావరణం ఉండాలని ఇప్పటి దాకా నేను సాధించిన విజయాలను చెప్పకోలేదు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుతో నేను ఏకాంతంగా (క్లోజ్డ్ రూమ్) సమావేశమైనప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపేయాలని విజ్ఞప్తి చేశాను. నా మీద గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు. అధ్యక్షా.. రాయలసీమ ఎత్తిపోతలు పనులు ఆగినాయా? లేదా? తెలుసుకోవడానికి కావాలంటే నిజ నిర్ధారణ కమిటీ వేయండి. సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నేత అక్బరుద్దీన్, బీజేపీ నేత మహేశ్వరరెడ్డి, కావాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూడా కమిటీలో నియమించి అక్కడికి పంపండి. ఒకవేళ శ్రీశైలంలో మేం కట్టే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు కొత్తదని మీరు అభ్యంతరం పెడితే.. మేం తక్షణమే పాత ప్రతిపాదన అయిన జూరాల నుంచి రోజుకు రెండు టీఎంసీలు తరలించేలా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల చేపడతామని చంద్రబాబుకు చెప్పాను. ఆ చర్చల ద్వారా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను సాకారం చేస్తున్నాం.

- తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, అమరావతి: రాయలసీమ ఎత్తిపోతలకు, ఆ దుర్భిక్ష ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబునాయుడు మరణ శాసనం రాశారన్న కఠోర వాస్తవం శనివారం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బహిర్గతమైంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుతో తాను ఏకాంతంగా సమావేశమైనప్పుడు రాయలసీమ ఎత్తిపోతలను ఆపేయాలని విజ్ఞప్తి చేశానని, తన మీద గౌరవంతో చంద్రబాబు ఆ ఎత్తిపోతల పనులు ఆపేశారని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కావాలంటే ఆ ఎత్తిపోతల పనులు ఆగాయో లేదో తెలుసుకోవడానికి నిజ నిర్ధారణ కమిటీని అక్కడికి పంపుదామన్నారు. చంద్రబాబు సర్కార్ అధికారంలోకి వచ్చాక రాయలసీమ ఎత్తిపోతల పనులు పూర్తిగా ఆగిపోవడాన్ని బట్టి చూస్తే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పింది అక్షర సత్యమన్నది స్పష్టమవుతోంది. గత ఏడాది ఫిబ్రవరి 27న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఈఏసీ (ఎక్స్‌పర్ట్ అప్రయిజల్ కమిటీ) సమావేశంలో చంద్రబాబు సర్కారు సమర్థవంతమైన వాదనలు వినిపించక పోవడం ద్వారా రాయలసీమ ఎత్తిపోతల పనులకు సమాధి కట్టడాన్ని బట్టిచూస్తే ఇది వాస్తవమేనని తేటతెల్లమవుతోంది. ఓటుకు కోట్లు కేసులో 2015లో తెలంగాణ సర్కార్‌కు అడ్డంగా దొరికిపోయిన సీఎం చంద్రబాబు.. ఆ కేసు నుంచి తప్పించుకోవడానికి కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టారని.. ఇప్పుడు తన శిష్యుడు రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం అదే కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను వదిలేసుకుని రాయలసీమ ఎత్తిపోతలతోపాటు ఆ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు మరణ శాసనం రాశారని సాగు నీటి రంగ నిపుణులు, రైతులు మండిపడుతున్నారు.

హక్కులను కాపాడుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల

➔ ఆంధ్రప్రదేశ్, తెలంగాణల ఉమ్మడి ప్రాజెక్టు అయిన శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు. సీమ ప్రాజెక్టులకు సాగునీరివ్వడం కోసం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 841 అడుగుల ఎత్తులో అమర్చారు. శ్రీశైలంలో 880 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుంది. 854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు, 841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే అవకాశం ఉంటుంది. శ్రీశైలంలో 841 అడుగుల కంటే దిగువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేం. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా చెన్నైకి 15 టీఎంసీలు, ఎస్సార్బీసీకి 19, తెలుగు గంగకు 29, గాలేరు–నగరికి 38.. మొత్తంగా 101 టీఎంసీలు సరఫరా చేయాలి.

➔ రాష్ట్ర విభజన నేపథ్యంలో కృష్ణా బోర్డు పరిధిని నిర్దేశించే వరకు శ్రీశైలం ప్రాజెక్టును ఏపీ, నాగార్జునసాగర్‌ను తెలంగాణ నిర్వహించాలని కేంద్రం ఆదేశించింది. కానీ.. శ్రీశైలం ఎడమ గట్టు కేంద్రం తమ భూ భాగంలో ఉందని తెలంగాణ సర్కార్ దాన్ని తన అధీనంలోకి తీసుకున్నా.. ఆ రాష్ట్రంలో రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చంద్రబాబు సర్కార్ నోరు మెదపలేదు. ఫలితంగా కృష్ణా బోర్డు కేటాయింపులు చేయకున్నా, దిగువన నీటి అవసరాలు లేకున్నా.. తెలంగాణ సర్కార్ ఏకపక్షంగా శ్రీశైలం జలాశయంలో 798 అడుగుల నుంచే ఎడమ గట్టు కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీటిని తరలిస్తూ ప్రాజెక్టును ఖాళీ చేస్తూ వస్తోంది. 800 అడుగుల నుంచే నీటిని తరలించేలా అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తోంది.

➔ తెలంగాణ సర్కార్ ఎలాంటి అనుమతి తీసుకోకుండా 2015లో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు–రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాటి చంద్రబాబు సర్కార్ అడ్డుకోలేదు. ఇలా తెలంగాణ సర్కార్ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నా సరే వాడుకోలేని దుస్థితి నెలకొంది. వర్షాభావ పరిస్థితుల్లో రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగు నీటి మాట దేవుడెరుగు.. గుక్కెడు తాగు నీటికి సైతం తల్లడిల్లాల్సిన దయనీయ పరిస్థితి.

➔ తడారిన గొంతులను తడిపేందుకు.. హక్కుగా దక్కిన నీటిని వాడుకోవడానికే తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా రూ.3,825 కోట్ల వ్యయంతో 2020 మే 5న రాయలసీమ ఎత్తిపోతలను చేపట్టడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తద్వారా చెన్నైకి 15 టీఎంసీలు సరఫరా చేయడం, ప్రాజెక్టుల కింద 9.6 లక్షల ఎకరాలకు నీళ్లందించాలన్నది లక్ష్యం.

➔ ఈ నేపథ్యంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎక్కడ మంచి పేరొస్తుందోననే ఈర్ష్యతో.. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ ఎన్జీటీ (చెన్నై) బెంచ్‌లో తెలంగాణ ప్రాంతంలోని రైతులతో టీడీపీ నేతలు అప్పట్లో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. దీనిపై విచారించిన ఎన్జీటీ పర్యావరణ అనుమతి తీసుకుని, ఆ పనులు చేపట్టాలంటూ 2020 అక్టోబర్ 29న ఆదేశించింది.

తాగునీటి పనులకూ బ్రేక్

రాయలసీమ ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతి కోసం ప్రయత్నిస్తూనే.. ఆ అనుమతి వచ్చేలోగా చెన్నైకి 15 టీఎంసీలు, రాయలసీమలో దుర్భిక్ష ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే పనులను తొలి దశలో చేపట్టాలని 2023 ఆగస్టు 11న నాటి వైఎస్సార్‌సీపీ సర్కార్ నిర్ణయించింది. చెన్నైకి నీటిని సరఫరా చేయాలంటే.. తెలుగు గంగ ప్రధాన కాలువపై ఉన్న వెలిగోడు రిజర్వాయర్ (9.5 టీఎంసీలు), సోమశిల (17.33 టీఎంసీలు), కండలేరు (8.4 టీఎంసీలు) రిజర్వాయర్‌లలో మొత్తంగా కనీసం 35.23 టీఎంసీలు నిల్వ ఉండాలి. అప్పుడే చెన్నైకి 15 టీఎంసీలను సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి తోడు రాయలసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటి కోసం 8.6 టీఎంసీలు వెరసి 58.83 టీఎంసీలు (35.23+15+8.6) శ్రీశైలం నుంచి తరలించాలని ప్రభుత్వానికి జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదన పంపారు. పర్యావరణ అనుమతి వచ్చేలోగా రాయలసీమ ఎత్తిపోతలలో తాగు నీటి కోసం తరలించడానికి అవసరమైన పనులను చేపట్టడానికి అనుమతి ఇవ్వాలన్న అధికారుల ప్రతిపాదనపై ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఆ మేరకు అధికారులు పనులు చేపట్టారు. కానీ.. గతేడాది ఫిబ్రవరి 27న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిర్వహించిన ఈఏసీ సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వం సమర్థవంతంగా వాదనలు విన్పించక పోవడంతో రాయలసీమ ఎత్తిపోతల తొలి దశ పనులకు బ్రేక్ పడింది. పర్యావరణ అనుమతులు వచ్చేలోగా తాగునీటి పనులు కొనసాగించడంలో ఏమాత్రం తప్పులేదని చెప్పలేకపోయింది. ఫలితంగా ఈ ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీ కోసం చేసిన పనులను తొలగించి, యథాస్థితికి తేవాలని ఈఏసీ ఆదేశించింది.

నిర్విఘ్నంగా పాలమూరు-రంగారెడ్డి

- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున 60 రోజుల్లో గరిష్టంగా 120 టీఎంసీలు తరలించేలా 2015లో తెలంగాణ సర్కార్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల (1.5 టీఎంసీలు), డిండి ఎత్తిపోతల (0.5 టీఎంసీలు) చేపట్టింది. తద్వారా మన రాష్ట్ర హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని అటు రైతులు.. ఇటు నీటి పారుదల రంగ నిపుణులు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేసినా అప్పటి చంద్రబాబు సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది.
- ఇటు ఏపీ, అటు తెలంగాణలో రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవాలన్న రెండు కళ్ల సిద్ధాంతం.. ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకోవడం కోసం.. వ్యక్తిగతంగా లబ్ధి పొందాలన్న లక్ష్యంతో 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ మొదటి సమావేశంలో నాటి సీఎం చంద్రబాబు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలపై నోరు మెదపలేదు. దాంతో 2019 నాటికి ఆ ప్రాజెక్టు పనులను సింహ భాగం తెలంగాణ సర్కార్ పూర్తి చేసింది.
- కృష్ణా జలాల్లో చిన్న నీటి పారుదల విభాగంలో 45.6 టీఎంసీల మిగులు ఉందని.. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్టు నుంచి కృష్ణా డెల్టాకు మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలకుగాను 45 టీఎంసీల కృష్ణా జలాలు అదనంగా తమకే దక్కుతాయని తనకు తానే తెలంగాణ సర్కార్ తీర్మానించుకుంది. ఆ రెండూ కలిపి 90 టీఎంసీలతో పాలమూరు–రంగారెడ్డిని చేపట్టినట్లు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను రూపొందించింది. ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలంటూ సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపగా.. దాన్ని సీడబ్ల్యూసీ అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పంపి అభిప్రాయాన్ని కోరింది.
- చిన్న నీటి పారుదల విభాగంలో 45.6 టీఎంసీల మిగులు లేదని.. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కృష్ణా జలాల్లో అదనంగా దక్కే 45 టీఎంసీల్లో ఎవరి వాటా ఎంత అన్నది ట్రిబ్యునల్ తేల్చాలని సీడబ్ల్యూసీకి 2022 సెప్టెంబరు 19న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నివేదించింది. నీటి లభ్యతే లేని ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని, తద్వారా ఏపీ హక్కులను పరిరక్షించాలని కోరింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన సీడబ్ల్యూసీ.. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల డీపీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వానికి వెనక్కు పంపింది.
- దీంతో ఇప్పుడు తెలంగాణ సర్కార్ కొత్త ఎత్తు వేసింది. చిన్న నీటి పారుదల విభాగం కింద తమకు కేటాయించిన నీటిలో 45.6 టీఎంసీలు మిగులు ఉందని.. ఆ నీటిని తాగునీటి అవసరాల కోసం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల తొలి దశ ద్వారా తరలించడానికి అనుమతి ఇవ్వాలంటూ సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పించింది. ఆ మేరకు నిర్విఘ్నంగా పనులు చేస్తున్నా చంద్రబాబు సర్కార్ నోరు మెదపకపోవడం పట్ల సాగు నీటి రంగం నిపుణులు, రైతులు విస్తుపోతున్నారు.

రాష్ట్రానికి, రాయలసీమకు చంద్రబాబు మరణశాసనం

- ‘సీమ’ ప్రాంతాన్ని ఎడారి చేసేందుకు ఆయన రహస్య ఒప్పందం బట్టబయలైంది
- తెలంగాణ సీఎం కోరగానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆపేశారు
- ‘ఎక్స్’లో వైఎస్సార్‌సీపీ ఫైర్

సాక్షి, అమరావతి: రాష్ట్రాన్ని, రాయలసీమ ప్రాంతాన్ని చంద్రబాబు దారుణంగా దెబ్బతీసి మరణశాసనం లిఖించారని.. ‘సీమ’ ప్రాంతాన్ని ఎడారి చేసేందుకు, చంద్రబాబు చేసుకున్న రహస్య ఒప్పందం బట్టబయలైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. స్వార్థ ప్రయోజనాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను చంద్రబాబు బలిపెట్టారని శనివారం ‘ఎక్స్’లో ఆ పార్టీ మండిపడింది. ‘నేను కోరినందువల్లే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆపేశారు. చంద్రబాబుతో జరిగిన ఏకాంత సమావేశంలో నేను కోరగానే ఆయన ఒప్పుకున్నారు. అందుకే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోయాయి. కావాలంటే నిజనిర్ధారణ కమిటీ కూడా వెళ్లి చూసుకోవచ్చు’.. అంటూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక విషయాలు వెల్లడించారని వైఎస్సార్‌సీపీ ఆ పోస్టులో పేర్కొంది.

సీమ అంటే గిట్టని చంద్రబాబు

రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులు, అభివృద్ధి విషయంలో చంద్రబాబుకు తొలి నుంచీ చిత్తశుద్ధి లేదు. ఆ విషయం ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలతో తేటతెల్లమైంది. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బృహత్తర రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తొలి నుంచి చంద్రబాబు మోకాలడ్డుతూనే ఉన్నాడు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రజల గొంతు కోయడం సరికాదు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు. రాయలసీమ ప్రజలు ఈ విషయంలో పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలి. – సీహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యక్షుడు, రాయలసీమ కార్మిక, కర్షక సమితి

సీమకు చంద్రబాబు అన్యాయం

నిత్యం కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమకు సీఎం చంద్రబాబు నాయుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఇదే విషయం శనివారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా బయట పెట్టడంతో చంద్రబాబు నిజస్వరూపం మరోసారి బయటపడింది. ఇద్దరు సీఎంలు చర్చించుకున్న సమయంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపాలని చెప్పడంతో పనులు ఆగిపోయిన విషయం రేవంత్ రెడ్డే చెప్పారు. కరువు ప్రాంతమైన రాయలసీమకు అన్యాయం చేస్తే వారికి భవిష్యత్‌లో రైతులే గుణపాఠం చెబుతారు.
– గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సీమ అంటే చులకన భావం

రాయలసీమ ప్రయోజనాలను చంద్రబాబు తెలంగాణకు తాకట్టు పెట్టారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గతంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబును కోరగానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపేయడం ఇక్కడి రైతులను దగా చేయడమే. సొంత రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే చంద్రబాబు లాంటి ముఖ్యమంత్రి ఉండడం మన దౌర్భాగ్యం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అధికంగా కృష్ణా జలాలు ఆంధ్రాకు తీసుకెళ్లారని రేవంత్ రెడ్డే చెప్పారు. కానీ ఇప్పుడు చంద్రబాబు స్వార్థం వల్ల రాయలసీమకు అన్యాయం జరుగుతోంది.
– సాకే శైలజానాథ్, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత

ఇద్దరు సీఎంలూ మోసం చేశారు..

రాయలసీమకు సాగునీటిని అందించే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కుమ్మక్కై తీవ్ర అన్యాయానికి పాల్పడ్డారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభిస్తే ఇదే టీడీపీ నాయకులు కోర్టులకు వెళ్లి నిలుపుదల చేయించారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు రాజకీయ స్వలాభం కోసం రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణా జలాలు రాకుండా అడ్డుకున్నారు.
– ఆర్.రమేష్ కుమార్ రెడ్డి, హిందూపురం పార్లమెంటరీ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు

ఇది ఏపీ ప్రజల హక్కులపై దాడి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలపై ఏపీ సీఎం చంద్రబాబు తక్షణం స్పందించాలి. చంద్రబాబు ఏపీ ప్రజల హక్కులపైన దాడి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాయలసీమకు ఎత్తిపోతల పథకం చాలా అవసరం. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దాదాపు రూ.7వేల కోట్లతో తీసుకొచ్చారు. ఇందులో పైపులైన్ పనులు చాలావరకు పూర్తయ్యాయి. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన ఆందోళన కలిగిస్తోంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మరో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ తానే నిలిపేయించానని చెప్పడమే కాకుండా కమిటీ వేస్తానంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి రేవంత్ రెడ్డి ప్రకటనను ఖండించాలి. రాయలసీమలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రతి ఎమ్మెల్యే స్పందించాలి. లేదంటే రాయలసీమ చరిత్రలో ఒక మాయని మచ్చగా తెలుగుదేశం పార్టీ మిగిలిపోతుంది.
– మాకిరెడ్డి పురుషోత్తం రెడ్డి, సమన్వయకర్త, రాయలసీమ మేధావుల ఫోరం

సీమ ద్రోహి చంద్రబాబు

రాయలసీమ ప్రాజెక్టులకు తాగునీరు అందించే ఉద్దేశంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహి అని రుజువు చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాము ఏపీ చంద్రబాబు నాయుడికి చెప్పి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేయించానని సాక్షాత్తు తెలంగాణ సాక్షిగా కుండ బద్దలుకొట్టారు. సీఎం చంద్రబాబు తక్షణం నోరు విప్పాలి. చంద్రబాబుకు రాయలసీమ ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలి.
– పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు

ప్రతిసారి రాయలసీమకు ద్రోహమే

చంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతిసారి రాయలసీమకు అన్యాయమే చేశాడు. సీమపై బాబు వైఖరి మరోసారి బట్టబయలైంది. తన శిష్యుడైన రేవంత్‌రెడ్డి ఏకంగా తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను తానే ఆపించానని.. కావాలంటే అసెంబ్లీ వేదికగా నిజనిర్ధారణ కమిటీ వేసి చంద్రబాబును అడగండి అన్నారంటే సీమకు గురుశిష్యులు కలిసి ఏ స్థాయిలో ద్రోహం చేస్తున్నారో అర్థమవుతోంది. వెంటనే రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందించాలి. లేదంటే ఆయన్ను రాయలసీమ ద్రోహిగా భావించాల్సి వస్తుంది. రాయలసీమలో పుట్టి, ఈ ప్రాంతంలోని రాయలసీమ లిఫ్ట్‌ను ఒకరు చెబితే నువ్వు నిలిపేశావంటే ఇంతకంటే ద్రోహం సీమకు మరొకటి ఉండదు. – కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు

తన ఆర్థిక ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎంతకైనా తెగిస్తారు

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో ఏపీ సీఎం చంద్రబాబు చేతులు కలిపి రాయలసీమకు మరణ శాసనం రాశారని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, రాష్ట జల వనరుల శాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ‘తన స్వార్థం కోసం తెలంగాణ సీఎంతో లాలూచీపడి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చంద్రబాబు ఆపేశారు. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డే తెలంగాణ అసెంబ్లీలో వెల్లడించారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి తన సొంత రాష్ట్రాన్ని ఈ రకంగా తాకట్టు పెట్టడం, రాష్ట్ర ప్రయోజనాలను ఈ రకంగా తన స్వార్థంకోసం అమ్ముకోవడం బహుశా దేశ చరిత్రలో ఎక్కడాచూసి ఉండం. కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్ట్ కమీషన్ల కోసమే ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టాడు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా ఇలా దెబ్బతీస్తూనే ఉన్నాడు. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరు’ అని అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు.
– అంబటి రాంబాబు, మాజీ మంత్రి

సీమకు అన్యాయం చేసేందుకే కుట్ర

రాయలసీమకు నీరు రాకుండా చంద్రబాబు కుట్ర చేశారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయం బయటపెట్టారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపివేయాలని ఏపీ సీఎం చంద్రబాబుకు చెప్పడం చూస్తుంటే ఆ కుట్ర బహిర్గతమైంది. గతంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ బలోపేతానికి కృషి చేశారు. సీఎం చంద్రబాబు రాయలసీమ ద్రోహిగా నిలిచిపోతారు.
– ఆకేపాటి అమర్నాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు

రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం చంద్రబాబుకు మొదటి నుంచీ అలవాటే. ఏపీకి దక్కాల్సిన కృష్ణా జలాలను తెలంగాణకు తరలించినట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ముఖ్యంగా రాయలసీమకు సీఎం చంద్రబాబు మరణ శాసనం రాస్తున్నారన్నది మరోసారి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రుజువైంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆపాలని తాను అడిగానని, చంద్రబాబు ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆపించానని రేవంత్ రెడ్డి పేర్కొనడం ద్వారా రాయలసీమ రైతులకు చంద్రబాబు తీవ్రంగా అన్యాయం చేశారన్నది రుజువైంది. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి.. రాజకీయంగా పబ్బం గడుపుకోవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య.
– అనంత వెంకట్రామి రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, అనంతపురం

సీమ ద్రోహి చంద్రబాబు

తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలతో చంద్రబాబుచరిత్రలో రాయలసీమ ద్రోహిగా నిలిచిపోతారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను సీమ ప్రాంతానికి రాకుండా తాను చంద్రబాబుతో కలిసి అడ్డుకున్నానని తెలంగాణ సీఎం చెప్పడం గమనార్హం. ఏనాడూ చంద్రబాబు సీమ ప్రాంతం గురించి ఆలోచించలేదు. అమరావతి తప్ప సీమ ప్రాంతానికి నిధులు, ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు. తెలంగాణలో చంద్రబాబు శిష్యుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే తన నిజాయితీని నిరూపించుకోవాలి. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇస్తామని చెప్పిన బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఇప్పుడైనా నిధులు రాబట్టాలి.
– ఎస్వీ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై శనివారం తెలంగాణ శాసనసభలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన వీడియో కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

శిష్యుడికి గురువు దక్షిణ ఇచ్చినట్లుగా ఉంది..



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను చంద్రబాబుతో మాట్లాడి తాను నిలిపివేయించినట్లు తెలంగాణ సీఎం చేసిన ప్రకటన తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు నీరు అందిస్తామని ఇంత కాలం చెప్పారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని ఆపేయడానికి చంద్రబాబు అంగీకరించారన్నది నిర్ధారణైంది. గురువుకు శిష్యుడు దక్షిణ ఇవ్వడం చూశాంగానీ.. ఇప్పుడు గురువు శిష్యుడికి దక్షిణ ఇచ్చినట్లు ఉంది. – రాంభూపాల్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు

రాయలసీమకు మరణశాసనం రాసిన చంద్రబాబు

చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్ ద్రోహి అనేది ఈరోజు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తేటతెల్లమైంది. దీనిబట్టి చంద్రబాబు రాయలసీమకు మరణ శాసనం రాసినట్లు రుజువైంది. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా సస్య శ్యామలం చేయడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తే చంద్రబాబు ఆలోచన అందుకు విరుద్ధంగా ఉంది.
– కేవీ రమణ, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

చంద్రబాబు, రేవంత్ ఇద్దరూ తోడుదొంగలు

ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడుదొంగలు. ఓటుకు కోట్లు కేసులో ఇద్దరూ ఉన్నారు. చంద్రబాబుకు నీటి ప్రాజెక్టులు ఏమాత్రం పట్టవు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు చంద్రబాబు పూర్తి వ్యతిరేకం. కాబట్టే ఆపేశాడు. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ సీఎం చెబుతున్నాడు. రాయలసీమకు ఇంతకంటే ద్రోహం చేసేవారు మరొకరు ఉండరు.
– ఇమాం, కదలిక ఎడిటర్

... నువ్ నీళ్లు తాగు! నేను నీ తిండి తింటా!!

RAMRAJ
CULTURE CLUB®
MATCHING DHOTIS • SHIRTS
రామ్‌రాజ్ మ్యాచింగ్ పంచెలు
మరియు చొక్కాలతో ఈ సంక్రాంతిని
గౌరవప్రదంగా వేడుక చేసుకోండి.
బలమైన సాంస్కృతిక మూలాలతో మరియు నేటి ఆధునిక శైలికి
తగినవిధంగా ఉత్పత్తి చేయబడిన రామ్‌రాజ్ పండుగకాలపు దుస్తులు
అభివృద్ధి పథాన్ని ఆలింగనం చేస్తూనే సంప్రదాయాన్ని గౌరవించేవిధంగా
మరియు సౌకర్యవంతంగా, గౌరవనీయంగా, కాలాతీత సోగసుతో
రూపొందించబడుతున్నాయి.
మకర
సంక్రాంతి
శుభాకాంక్షలు
STORE LOCATION
OUR PRESTIGIOUS BRANDS
LITTLE STARS
GENXT
lagnaa
ACHARYA
Culture India
CULTURE CLUB
LINEN PARK
RAMYYAM
UNIBRO Athleisure | Innerwear
Kokhila
ACOSTE VEST | BRIEF | TRUNKS
mithu TOWELS
Available at Ramraj Showrooms & All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు.
వారు పక్షిరాజుల వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు.
అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచిపోవుదురు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.పాడ్యమి ప.2.30 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** పునర్వసు సా.5.41 వరకు, తదుపరి పుష్యమి, **వర్జ్యం:** రా. 1.21, నుండి 2.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.08 నుండి 4.56 వరకు, **అమృత ఘడియలు:** ప.3.24 నుండి 4.56 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.35
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జోహ్రాన్ మమ్దానీ (న్యూయార్క్ మేయర్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

నీ పక్కన ఎవరు నిలబడి ఉన్నారన్నది నీ బలాన్ని తెలుపుతుంది. నువ్వు ఎవరి పక్కన నిలబడి ఉంటున్నావన్నది వారి పట్ల నీలోని బలమైన ఆపేక్షను చూపుతుంది.

నేను, న్యూయార్క్ సిటీ... నా బాల్య మిత్రులం. ఎప్పటికీ ఒకరి పక్కన ఒకరం నిలబడి ఉండేవాళ్లం.

హడ్సన్ నది ఒడ్డున, న్యూయార్క్ సిటీ నా భుజం పైన చెయ్యేసి నడుస్తుంది. నాకెంతో ఇష్టమైన గోధుమ పిండి 'బురిటో'ను క్వీన్స్ – బ్రూక్లిన్ స్టేషన్‌ల మధ్య తిరుగుతుండే 'క్యూ' ట్రైన్‌లో తనతో ఇష్టంగా పంచుకోనిస్తుంది.

వలస వచ్చిన వారిని కలవనివ్వటం అంటే, రమ్మని పిలిచి కలవటం కాదు. రావచ్చా అని అడిగి వెళ్లి కలవటం. న్యూయార్క్ మర్యాదగల మనిషి. మానవ మర్యాదల కోసం చూడని నగరం. ఇలాగే కదా నాగరికత ఉండాల్సింది!

జనవరి 1 అర్ధరాత్రి... కొత్త ప్రయాణికుడిలా ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్‌లో దిగాన్నేను. లగేజ్ లేదు. లగేజ్‌లు మోయటానికి వచ్చినవాడి దగ్గర లగేజ్ ఎందుకు ఉంటుంది?

"ఎవరతను, ఈ టైమ్‌లో దిగాడు?"

"న్యూయార్క్ సిటీ కొత్త మేయర్!"

"అది తెలుసు. ఎవరతను?"

"డెమోక్రాటిక్ సోషలిస్ట్!"

"అదీ తెలుసు. ఎవరతను?"

"ఒక యువకుడు!"

'అది తెలుస్తూనే ఉంది. ఎవరతను?"

"వలస వచ్చినవాడు"

"అది కూడా తెలుసు. ఎవరతను?"

"ఒక ముస్లిం"

"ఓరి దేవుడా! న్యూయార్క్ సిటీ ఒక ముస్లింని, ఒక వలస మనిషిని, ఒక డెమోక్రాటిక్ సోషలిస్ట్‌ని, ఒక అనుభవం లేని వాడిని తన మేయర్‌గా ఎన్నుకుందా? ఏం కర్మ ఈ 400 ఏళ్ల మహా నగరానికి?!"

నాతో తలపడి నన్ను గెలిపించిన ఆండ్రూ క్యూమో, కర్టిస్ స్లివా, ఎరిక్ ఆడమ్స్ ఆత్మలు సబ్‌వేలో బాధతో మూలుగుతున్నట్లుగా అనిపించింది!

ఇందులో దేనికి నేను క్షమాపణలు చెప్పి ఈ ఆత్మల ఘోషను చల్లార్చాలి?

వలస వచ్చినందుకా? ముస్లింని అయినందుకా? యువకుడిని అయినందుకా? డెమోక్రాటిక్ సోషలిస్టును అయినందుకా?... లేక, ఇవన్నీ అయి కూడా, న్యూయార్క్ సిటీ మేయర్‌గా ఓడిపోనే పోనందుకా?!

న్యూయార్క్ వలసల నగరం. వలసలు నిర్మించిన నగరం. వలసల శ్రమతో నడిచే నగరం. ఇక నుంచి ఒక వలసదారుడు నడిపే నగరం కూడా.

ఈ మూడు పరాజిత ఆత్మలు నాతో పాటుగా రోజూ సిటీ హాల్‌లోని మేయర్ ఆఫీస్‌కి వచ్చి, డ్యూటీ చేసి వెళుతుంటాయా? వెంటాడే వాళ్లు, వేటాడేవాళ్లు ఎక్కడికైనా వస్తారు!

ఇకపై వాషింగ్టన్ నుంచి వచ్చిన వారెవరైనా న్యూయార్క్ సిటీలోని ఒక వలసదారుడిని తాకాలంటే, ముందుగా జోహ్రాన్ మమ్దానీ అనే ఈ కొత్త న్యూయార్క్ మేయర్‌ను దాటే వెళ్లాలి.

కర్టిస్ స్లివా వ్యథాత్మ అసహనంగా అంటోంది: "జోహ్రాన్, నువ్వు ఎవరివైనా, ఎక్కడి నుంచి వచ్చినా... ప్రమాదకారివి అవటం మాత్రం మొదట నువ్వు డెమోక్రాటిక్ సోషలిస్ట్‌వి అయినందువల్లనే..."

నవ్వొస్తోంది నాకు.

మనిషన్న వారెవరైనా డెమోక్రాటిక్ సోషలిస్ట్ అవకుండా ఉండగలరా?

కర్టిస్ రిపబ్లికన్. మేయర్ ఎన్నికల్లో 7 శాతం ఓట్లు గెలుచుకున్న కర్టిస్ కానీ; 41 శాతం ఓట్లు సాధించిన ఆండ్రూ క్యూమో కానీ; పాయింట్ 3 శాతం ఓట్లు పొందిన ఎరిక్ ఆడమ్స్ కానీ, వ్యక్తులుగా డెమోక్రాటిక్ సోషలిస్ట్‌లు కాకుండా పోతారా?!

డెమోక్రాటిక్ సోషలిస్ట్‌గానే నేను ఎన్నికయ్యాను. డెమోక్రాటిక్ సోషలిస్టుగానే న్యూయార్క్ సిటీని నడిపిస్తాను.

ఆ నడక నాకు న్యూయార్క్ సిటీ నేర్పిందే!

ఇది పురోగమనమా... తిరోగమనమా?

జనతంత్రం

వర్ధెల్లి మురళి

ఇరవయ్యొకటో శతాబ్దంలో పాతికేళ్ల కాలం కరిగిపోయింది. ఇంకో ఇరవయ్యొక్క సంవత్సరాలు ఓపిక పట్టండి, భారత దేశాన్ని సూపర్ పవర్ చేసి చూపిస్తామని మన అధినేతలు అర చేతుల్లోనే వైకుంఠ దర్శనాలు చేయిస్తున్నారు. వైవిధ్య భారత దేశం వలస పాలన సంకెళ్లు తెంచుకొని అప్పటికి (2047) వందేళ్లు పూర్తవుతాయి. మనదేశం శతమాన స్వతంత్ర భారత మవుతుంది. అధినేతలు 'అదివో అల్లదివో' అంటూ ఆకాశం వైపు చూపెడుతున్నట్టు సూపర్ పవర్‌గా భారత్ ఆవిష్కృతమైతే ఆనందపడని పౌరుడెవరుంటారు? కానీ, ఆ గమ్యం చేరేందుకు ముందుగా స్వాతంత్ర్యోద్యమం నాటి ఆకాంక్షలు నెరవేరవలసి ఉంటుంది. దేశ బహుళత్వ స్వభావంలోంచి ఒక ఏకత్వ భావనను పెంపొందింపజేయడం స్వతంత్ర భారతానికి తొలి సవాల్‌గా ఎదురైంది. అభివృద్ధి క్రమంలో హస్తిమశకాంతరాలున్న ప్రజలు, ప్రాంతాల మధ్య సమన్వయం కూర్చడం ఒక పెద్ద బాధ్యత. బ్రిటిష్ వాళ్ల ప్రత్యక్ష పరిపాలనలో కునారిల్లిన ప్రాంతాలు ఒక పక్కన, ఫ్యూడల్ దోపిడీకి నెలవైన వందలాది స్వదేశీ సంస్థానాలు మరో పక్కన! ఈ రెండింటినీ ఒకే చట్టంతో ముడివేసి ఒక దేశంగా ముందుకు నడవ్వలసిన సందర్భం అది. విభిన్న మతవిశ్వాసాలూ, భాషా సంస్కృతులూ చేతులు కలిపి గంగాయమునా సంగమ శ్రుతిలో ప్రవాహ గీతం పాడుకోవాలని బాస చేసుకున్న సన్నివేశమది. అమానవీయమైన స్థాయిలో ఏర్పడిన ఆర్థిక అంతరాలను తొలగించడానికి అందరికీ సమానావకాశాలు లభించే విధంగా ఒడంబడిక చేసుకున్న ఓ అరుదైన ఘట్టం. కదిలే కాలంతో నాటి స్వరాజ్య భానూదయం ఒక చరిత్రాత్మకమైన ఒప్పందాన్ని చేసుకున్నది.

మహాదార్శనికుడైన పండిత జవహర్‌లాల్ నెహ్రూ మాటల్లో అదొక 'ట్రిస్ట్ విత్ డెస్టినీ'. ప్రపంచమే ప్రణమిల్లిన గాంధీ మహాత్ముని ఆశయాలకు అధికారిక హోదా కల్పించాలని నిర్ణయం తీసుకున్న ముహూర్తం. ఈ నేపథ్యంలో రూపుదిద్దుకున్నదే భారత రాజ్యాంగం. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 389 మంది రాజ్యాంగ సభ సభ్యుల మేధోశ్రమను మథించి, ప్రపంచంలోని ప్రజాస్వామ్య రాజ్యాంగాలను పరిశోధించి, దేశ అభివృద్ధి క్రమానికి అవసరమైన రీతిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య ప్రియుల మాగ్నాకార్టాగా పరిగణన పొందిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం. ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని చేకూర్చాలనీ, భావ ప్రకటనతోపాటు విశ్వాస ఆరాధనా స్వేచ్ఛ అందరికీ ఉండాలనీ, అవకాశాల్లో, హోదాల్లో అందరి మధ్యన సమానత్వం పరిఢవిల్లాలనీ, వ్యక్తిగత గౌరవ మర్యాదలతో అందరి మధ్యన సౌభ్రాతృత్వం వెల్లివిరియాలనీ రాజ్యాంగం ఆకాంక్షించింది.

ఈ రాజ్యాంగ లక్ష్యాలు పూర్తిగా సఫలమైన రోజున సుశిక్షితులూ, నిపుణులైన ప్రజలు దేశ జనాభాకు తగినట్టుగా అభివృద్ధి పథంలో కూడా దేశాన్ని నంబర్‌వన్ స్థాయిలో నిలబెట్టగలుగుతారు. నూటా నలభై కోట్ల జనాభా ఉన్న దేశానికి సూపర్ పవర్ హోదా అసాధ్యమైనదేమీ కాదు. కావలసినదల్లా ప్రజల్లో సౌభ్రాతృత్వం, విశ్వాస – ఆరాధనా స్వేచ్ఛ, సమాన స్థాయిలో లభించే అవకాశాలు. ఈ రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చే క్రమంలో మనం ఎక్కడున్నామనే విషయం తెలిస్తే సూపర్ పవర్ హోదా ఇంకెంత దూరంలో ఉన్నదో అర్థమవుతుంది. ప్రజల్లో తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట లేని నిరుపేదరికం తగ్గి వుండవచ్చునేమో. కానీ, ఆర్థిక అసమానతలు నాటికంటే నేడు మరింత పెరిగాయి. అసమానతల పెరుగుదలలో ప్రపంచంలో భారత్ మొదటి స్థానంలో ఉన్నదని నాలుగు రోజుల క్రితం విడుదలైన ప్రపంచ అసమానతల నివేదిక స్పష్టం చేసింది. రాజ్యాంగం అభిలషించిన సౌభ్రాతృత్వ భావన అంతరించే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. 'హిందూ రాష్ట్ర' సాధన లక్ష్యంగా ఆవిర్భవించిన ఆరెస్సెస్ ప్రభుత్వ అండదండలతో దేశ ఆయువుపట్టు వంటి పార్శ్వాల్లోకి ఎలా పాకిందో వెల్లడిస్తూ వారం రోజుల క్రితం ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' ఒక పరిశోధనా కథనాన్ని బ్యానర్ స్టోరీగా ప్రచురించింది.

'బ్రిటిష్ రాజ్' నాటి ఆర్థిక అసమానతల కంటే నేటి 'బిలియనీర్ రాజ్'లో భారతదేశ ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని అసమానతలపై ప్రపంచ నివేదిక – 2026 వ్యాఖ్యానించింది. భారతదేశంపై నివేదికలను రూపొందించడంలో థామస్ పికెట్టీ వంటి ప్రసిద్ధ ఆర్థికవేత్తలు భాగం పంచుకున్నారు. వార్షిక ఆదాయాన్ని మాత్రమే లెక్కగట్టి రూపొందించే ప్రపంచ బ్యాంకు నివేదికలకు భిన్నంగా ఆదాయం, సంపదలతో పాటు అనేక ఆర్థిక కార్యకలాపాలపై విస్తృత అధ్యయనం చేసి రూపొందించిన నివేదిక ఇది. 'బ్రిటిష్ రాజ్'తో పోల్చితే 1980వ దశకం నాటికి దేశంలో ఆర్థిక అసమానతలు బాగా తగ్గాయని ఈ నివేదిక వెల్లడించింది. సంఘ్ పరివార్ నిత్యం ఆడిపోసుకునే నెహ్రూ విధానాలు అమలైన కాలం కూడా ఇదే కావడం గమనించతగ్గది.

దేశంలో ఆర్థిక అసమానతలు బాగా పెరగడం 2000 సంవత్సరం తర్వాత మొదలైంది. 2014–15 నుంచి 2022–23 మధ్యకాలంలో ఈ పెరుగుదల రాకెట్ వేగాన్ని అందుకున్నది. ప్రస్తుతం దేశ వార్షికాదాయాల్లో 22.6 శాతం ఒక్క శాతం జనాభా ఉన్న అగ్రశ్రేణి సంపన్నులే దక్కించుకున్నారు. అయితే జాతి సంపదలో వీరి దగ్గర పోగుపడిన సంపద 40.1 శాతం. ఒక్క శాతం కుబేరుల చేతిలో 40.1 శాతం సంపద కేంద్రీకృతమైంది. ప్రపంచంలో మరే దేశంలోనూ టాప్ ఒక శాతం కుబేరులు ఈ స్థాయిలో దండుకోలేకపోయారు. ఇందులో గోల్డ్ మెడల్ భారత్‌దే! దేశంలోని ఈ కుబేరుల మీద సంపద పన్ను వేసి ప్రభుత్వం ఆ సొమ్మును ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి రంగాల్లో పెట్టుబడిగా పెట్టాలని ఈ నివేదిక సూచించింది. దేశంలో కేవలం 167 మంది అగ్రశ్రేణి కుబేరుల మీద రెండు శాతం పన్ను వేసినా వచ్చే మొత్తం దేశ వార్షికాదాయంలో 0.5 శాతానికి సమానమట! దీన్ని విద్యా వైద్య రంగాల్లో ప్రభుత్వం ఖర్చు చేయాలని ఈ ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ప్రభుత్వం ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన మెడికల్ కాలేజీలను ప్రోత్సాహకాలిచ్చి మరీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలంటున్న చంద్రబాబు ఆర్థిక విధానాలకూ, ఈ ఆర్థికవేత్తల సూచన పూర్తి విరుద్ధంగా ఉండడం మరో గమనించదగిన అంశం.

ఈ నివేదిక ప్రకారం దేశంలోని టాప్ 10 శాతం సంపన్నుల చేతిలో 65 శాతం సంపద పోగైంది. కిందిస్థాయిలో ఉండే 50 శాతం మంది పేదల మొత్తం సంపద దేశ సంపదలో కేవలం 3 శాతం మాత్రమే. మధ్యశ్రేణిలో ఉండే 40 శాతం మంది స్థితిమంతుల వాటా 32 శాతం. భారతదేశంలో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన గణాంకాలు సమగ్రంగా అందుబాటులో ఉండవనీ, వాస్తవానికి అసమానతలు తాము చెబుతున్నదాని కంటే మరింత ఎక్కువ ఉండే అవకాశముందనీ ఈ నివేదిక అభిప్రాయపడింది. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ జమానాకు 'బిలియనీర్ల రాజ్'గా అసమానతల నివేదిక నామకరణం చేసింది. 'బ్రిటిష్ రాజ్' జమానాలో ఏర్పడిన ఆర్థిక అసమానతల రికార్డును మన 'బిలియనీర్ల రాజ్' బద్దలు కొట్టింది.

'బిజినెస్' చేయడం ప్రభుత్వాల బిజినెస్ కాదనే ఆకర్షణీయమైన కొటేషన్‌ల మాటున కీలకమైన ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రైవేట్ వ్యాపారులకు కట్టబెట్టడానికి ఎన్డీఏ సర్కార్ ఓ పాలసీని కూడా తీసుకొచ్చింది. ఆటమిక్ ఎనర్జీ, అంతరిక్షం, రక్షణ రంగాల పరిశ్రమలు కూడా ఈ ప్రైవేటీకరణ కార్యక్రమం నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. చివరకు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఆసరాగా నిలిచి, వలసలకు కొంత మేర అడ్డుకట్ట వేసిన 'నరేగా'ను సైతం సర్కార్ నిర్వీర్యం చేసింది. డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే కూలీల హక్కును ఈ పథకం నుంచి తొలగించింది. పథకం అమలుకయ్యే వ్యయంలో 40 శాతం రాష్ట్రాలే భరించాలనడంతో నిజస్వరూపం వెల్లడైంది. పథకాన్ని నామమాత్రం చేయడం ఎన్డీఏ ఆర్థిక ప్రాధాన్యతలకు అద్దం పడితే, పథకం పేరులోంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం దాని సైద్ధాంతిక విధానంగా పరిగణించవచ్చు. ఆరెస్సెస్ భావజాలం ప్రభావం వల్లనే మహాత్ముడిని గాడ్సే హత్య చేశాడన్న ఆరోపణను నాడు ఆరెస్సెస్ ఖండించింది. ఇప్పుడో కీలకమైన పథకం నుంచి ఆయన పేరును తొలగించడం వెనుక ఆ భావజాలం ప్రమేయం లేదని మాత్రం ఆరెస్సెస్ ఇప్పటి దాకా ఖండించలేదు.

డిసెంబర్ 29వ తేదీనాడు 'న్యూయార్క్ టైమ్స్' బ్యానర్ స్టోరీగా ప్రచురించిన కథనం ప్రధానమంత్రి పంద్రాగస్టు అధికారిక ప్రసంగాన్ని ఉటంకించడంతో మొదలైంది. ఆ ప్రసంగంలో ప్రధానమంత్రి ఆరెస్సెస్‌ను ఒక గొప్ప సేవా సంస్థగా ఆకాశానికెత్తారు. మోదీ వంటి శక్తిమంతుడైన ప్రధానమంత్రి సుస్థిర పాలనను ఆసరా చేసుకొని ఆరెస్సెస్ బాగా బలపడిందని ఈ కథనం వ్యాఖ్యానించింది. పోలీసులు, రక్షణ శాఖ, ఉన్నతోద్యోగులు, వ్యాపారులు... ఇలా అన్ని రంగాల్లో చిన్న చిన్న ఉప సంఘాల పేరుతో ఆరెస్సెస్ చొచ్చుకొనిపోయిందనీ, దాదాపు రెండు వేల వరకు దాని ఉపసంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయనీ, వీటి ప్రభావం వల్ల దేశంలో విద్వేష పూరిత వాతావరణం నెలకొన్నదనీ, దాడులు ముస్లిమ్‌ల వరకే పరి మితం కాలేదు... మతమార్పిడి బూచీని చూపెట్టి చర్చిల మీద, క్రైస్తవుల మీద, క్రిస్మస్ ఉత్సవాల మీద యథేచ్ఛగా దాడులు జరిగాయనీ పత్రికా కథనం ఆరోపించింది. పత్రిక ఆరోపణే కాదు, ఇవన్నీ మన అనుభవంలోకి వచ్చిన తాజా సంఘటనలే!

ప్రజలందరికీ ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం అనే ఆశయం ఆచరణలో అభాసుపాలైంది. సమాజంలో సౌభ్రాతృత్వం స్థానాన్ని విద్వేషం ఆక్రమిస్తున్నది. అయినా మనం రాజ్యాంగబద్ధ పాలనలోనే ఉన్నామా అనే అనుమానం తొలుస్తున్నది. అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నా, ఉపాధి – ఉద్యోగాలు కొరవడుతున్నా, జాతి సంపదలు ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కైంకర్యం అవుతున్నా, పేద, మధ్యతరగతి ప్రజలు నాణ్యమైన విద్యా, వైద్య సౌకర్యాలకు దూరమవుతున్నా, వ్యవసాయ రంగం కుదేలై రైతాంగం వధ్యశిలలపై నిలబడి ఉన్నా పాలక పక్షాలకు జనం సమ్మతి ఎలా లభిస్తున్నది? తమ పాలనపై నోరెత్తే వారిని దండించడానికి అధికార పక్షాలకు ఒక చేతిలో రెడ్ బుక్ ఉన్నట్టే, తటస్థులను సంతృప్తిపరచడానికి మరో చేతిలో ప్రవచనాల పుస్తకం కూడా ఉంటుంది. మతం పేరుతో, సంస్కృతి పేరుతో, ఆచారాల పేరుతో పౌర సమాజాన్ని అదుపులో పెట్టుకోవడానికి ఇది అక్కరకొస్తుంది. దీన్నే ఆధిపత్య భావజాలం అంటారు. పౌర సమాజాన్ని ఆధిపత్య భావజాలం నియంత్రిస్తున్నంత కాలం పరిపాలన పురోగమనంలో ఉన్నదా తిరోగమనంలో ఉన్నదా అనే సంగతి జనానికి పట్టకపోవచ్చు. పౌర సమాజంలోని అన్ని పార్శ్వాలను దానికి అర్థమయ్యే భాషలో చైతన్యపరచకుండా మన జాతీయ ప్రతిపక్ష నాయకుడి మాదిరిగా అడపాదడపా స్వయం ప్రకటిత బాంబుల్ని ప్రయోగిస్తానంటే ప్రయోజనం ఉండదు. ఇప్పటికే ఆయన పేలని బాంబుల పేరయ్యగా మిగిలిపోయారు. ప్రగతిశీలమైన భారత రాజ్యాంగాన్ని రక్షించుకొని అమలుచేసే శక్తులు సమీప భవిష్యత్తులో ముందుకు వస్తాయా? లేక ఆ రాజ్యాంగమే కొంత కాలానికి అదృశ్యమయ్యే రోజును చూస్తామా అనేదే నేడు మనముందున్న కీలకమైన మీమాంస!

ఈ నివేదిక ప్రకారం దేశంలోని టాప్ 10 శాతం సంపన్నుల చేతిలో 65 శాతం సంపద పోగైంది. కిందిస్థాయిలో ఉండే 50 శాతం మంది పేదల మొత్తం సంపద దేశ సంపదలో కేవలం 3 శాతం మాత్రమే. మధ్యశ్రేణిలో ఉండే 40 శాతం మంది స్థితిమంతుల వాటా 32 శాతం. భారతదేశంలో ఆర్థిక వ్యవహారా లకు సంబంధించిన గణాంకాలు సమగ్రంగా అందుబాటులో ఉండవనీ, వాస్తవానికి అసమానతలు తాము చెబుతున్నదాని కంటే మరింత ఎక్కువ ఉండే అవకాశముందనీ ఈ నివేదిక అభిప్రాయపడింది. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ జమానాకు 'బిలియనీర్ల రాజ్'గా అసమానతల నివేదిక నామకరణం చేసింది. 'బ్రిటిష్ రాజ్' జమానాలో ఏర్పడిన ఆర్థిక అసమానతల రికార్డును మన 'బిలియనీర్ల రాజ్' బద్దలు కొట్టింది.

ప్రభుత్వం ఖర్చుపెట్టి అభివృద్ధి చేసిన మెడికల్ కాలేజీలను ప్రోత్సాహకాలిచ్చి మరీ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలంటున్న చంద్రబాబు ఆర్థిక విధానాలకూ, ఈ ఆర్థికవేత్తల సూచన పూర్తి విరుద్ధంగా ఉండడం మరో గమనించదగిన అంశం.

vardhelli1959@gmail.com

బ్యాంకింగ్ వ్యవస్థకు 'రెపో' సవాలు

విశ్లేషణ

బోగా దీపిక

దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ వంటి బ్యాంకింగ్ రంగం ప్రస్తుతం ఒక విలక్షణమైన 'రెపో' సంక్షోభంలో చిక్కుకుంది. భారత రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) అనుసరిస్తున్న ద్రవ్య విధానాలు ఒక వైపు రుణాల వృద్ధికి రెక్కలు ఇస్తుంటే, మరోవైపు డిపాజిట్ల సేకరణకు గడ్డుకాలం దాపురించేలా చేస్తున్నాయి. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గితే ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయి. అయితే అదే సమయంలో బ్యాంకుల వద్ద ఉండాల్సిన నగదు నిల్వలు హరించుకుపోవడం ఇప్పుడు వ్యవస్థాగత స్థిరత్వానికి సవాలుగా మారింది.

ప్రస్తుత బ్యాంకింగ్ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, రుణాల విస్తరణకు, డిపాజిట్ల రాకకు మధ్య అగాథం స్పష్టంగా కనిపిస్తోంది. 2025 నవంబర్ నాటి గణాంకాల ప్రకారం, బ్యాంకుల రుణ వృద్ధి 11.42 శాతంగా నమోదు కాగా... డిపాజిట్ల వృద్ధి కేవలం 10.19 శాతానికే పరిమితమైంది. ఈ 1.23 శాతం వ్యత్యాసం బేసిస్ పాయింట్ల లెక్కన చూస్తే 123 పాయింట్లు. 2024 అంతానికి ఈ అంతరం కేవలం 0.58 శాతమే. అంటే ఏడాది కాలంలోనే నిధుల కొరత రెట్టింపు స్థాయికి చేరింది. రిజర్వ్ బ్యాంకు రెపో రేటును 6.50 శాతం నుంచి 5.25 శాతానికి అంటే ఏకంగా 125 బేసిస్ పాయింట్లు తగ్గించడం వల్ల... అప్పులు చౌకయ్యాయి.

అదుపు తప్పుతున్న క్రెడిట్–టు–డిపాజిట్ నిష్పత్తి

ఆర్బీఐ తాజా లెక్కల ప్రకారం, బ్యాంకులు పంపిణీ చేసిన మొత్తం రుణాలు సుమారు రూ. 194 లక్షల కోట్లు ఉంటే, డిపాజిట్లు రూ. 241 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఆరోగ్యకరమైన బ్యాంకింగ్ వ్యవస్థలో క్రెడిట్–టు–డిపాజిట్ నిష్పత్తి సాధారణంగా 75 నుండి 80 శాతం మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం ఇది 82 శాతానికి చేరింది. అంటే బ్యాంకులు సేకరిస్తున్న ప్రతి వంద రూపాయల్లో 82 రూపాయలను అప్పులుగా ఇచ్చేస్తున్నాయి. మిగిలిన మొత్తంలో క్యాష్ రిజర్వ్ రేషియో (సీఆర్ఆర్), స్టాట్యుటరీ లిక్విడిటీ రేషియో (ఎస్ఎల్ఆర్) వంటి చట్టబద్ధ నిల్వలను పక్కన పెడితే, బ్యాంకుల వద్ద అత్యవసర ద్రవ్య లభ్యత ప్రమాదకర స్థాయికి పడిపోతోంది.

బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడానికి ప్రధాన కారణం సామాన్యుడికి దక్కే వడ్డీ ఆశించిన స్థాయిలో లేక పోవడమే. ముఖ్యంగా స్థిర ఆదాయంపై ఆధారపడే సీనియర్ సిటిజన్ల పరిస్థితి దారుణంగా తయారైంది. బ్యాంకుల్లో దొరికే స్వల్ప వడ్డీ కంటే ఎక్కువ రాబడిని ఇచ్చే మార్గాల వైపు ప్రజలు మళ్లుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్, షేర్ మార్కెట్, బంగారం, రియల్ ఎస్టేట్ వంటి రంగాలు నేడు ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానాలుగా మారాయి. ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు సైతం బ్యాంకుల ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే మెరుగైన వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. దీనికి తోడు పెరిగిన వినియోగ వ్యయం కారణంగా ప్రజల చేతుల్లో పొదుపు

◆ బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాలు, డిపాజిట్లు అనేవి ఒకే బండికి ఉన్న రెండు చక్రాల వంటివి. ఒక చక్రం వేగంగా తిరుగుతూ రెండో చక్రం మొరాయిస్తే ఆ బండి గమ్యాన్ని చేరడం అటుంచి, ప్రమాదంలో పడుతుంది.

చేసేందుకు మిగులు ఆదాయం తగ్గడం కూడా బ్యాంకులకు ప్రతిబంధకంగా మారింది. బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ పథకాలు, సీనియర్ సిటిజన్లకు అదనపు వడ్డీ, యాన్యుటీ స్కీమ్‌లు ప్రవేశపెడుతున్నప్పటికీ, ఆకాశాన్ని తాకుతున్న ద్రవ్యోల్బణం ముందు ఇవి ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు.

ద్రవ్య కొరత ప్రభావం

డిపాజిట్ల కొరత ఇలాగే కొనసాగితే బ్యాంకులు తమ ఆర్థిక అవసరాల కోసం బాండ్ మార్కెట్ లేదా అంతర్–బ్యాంక్ మార్కెట్ల నుంచి భారీ వడ్డీలకు అప్పులు తీసుకోవాల్సి వస్తుంది. రూపాంతర రహిత రుణపత్రాలు (నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్స్), మౌలిక సదుపాయాల బాండ్ల ద్వారా నిధులు సేకరించడం వల్ల బ్యాంకుల నిర్వహణ వ్యయం భారమవుతుంది. ఇది బ్యాంకుల లాభదాయకతను దెబ్బతీయడమే కాకుండా, అంతిమంగా ఖాతాదారులపైనే ప్రభావం చూపుతుంది. డిపాజిట్లను ఆకర్షించేందుకు బ్యాంకులు వడ్డీ పెంచితే, ఆటోమేటిక్‌గా రుణాలపై వడ్డీ రేట్లు కూడా పెరుగుతాయి. ఇది సామాన్య, మధ్యతరగతి ప్రజలకు గృహ, వ్యక్తిగత రుణాలను భారం చేస్తుంది. పర్యవసానంగా కొత్త పెట్టుబడులు తగ్గి ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం పొంచి ఉంది. అలాగే నిధులు షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లోకి విపరీతంగా ప్రవహించి అక్కడ 'ఆస్తి బుడగలు' ఏర్పడే అవకాశం ఉంది. ఇది విదేశీ పెట్టుబడులు తరలిపోవడానికీ, రూపాయి విలువ పడిపోవడానికీ దారితీయవచ్చు.

బ్యాంకుల్లో నిధులు తగ్గడానికి కేవలం వడ్డీ రేట్లే కారణం కాదు, వ్యవస్థపై నెలకొన్న అభద్రతా భావం కూడా ఒక ముఖ్య కారణం. గత ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ శక్తులు దాదాపు రూ. 1.70 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని ఎగ్గొట్టాయి. సైబర్ నేరగాళ్లు సామాన్యుల ఖాతాలను ఖాళీ చేస్తూ స్వైరవిహారం చేస్తున్నారు. లక్షల ఖాతాల నుంచి వేల కోట్ల రూపాయలు మాయమవుతుండటంతో హడలిపోతున్న పొదుపుదారులు బ్యాంకుల్లో డబ్బు దాచుకోవడానికి వెనుకాడుతున్నారు.

పరిష్కారం దిశగా అడుగులు

ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం, ఆర్బీఐ సమగ్ర వ్యూహంతో ముందుకు రావాలి. కేవలం రెపో రేట్ల మార్పులతోనే సరిపెట్టకుండా, డిపాజిట్ల వృద్ధిని ప్రోత్సహించేలా పన్ను రాయితీలు లేదా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. రుణ ఎగవేతదారులు, సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల్లో బ్యాంకులపై భరోసా కలుగుతుంది. ద్రవ్యోల్బణ నియంత్రణ, బ్యాంకింగ్ స్థిరత్వం, తక్కువ వడ్డీకి రుణ లభ్యత అనే మూడు అంశాల మధ్య సమతుల్యత సాధించడం దేశ ఆర్థిక భవిష్యత్తుకు అత్యంత కీలకం. బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాలు, డిపాజిట్లు అనేవి ఒకే బండికి ఉన్న రెండు చక్రాల వంటివి. ఒక చక్రం తిరుగుతూ రెండో చక్రం మొరాయిస్తే ఆ బండి గమ్యాన్ని చేరడం అటుంచి, ప్రమాదంలో పడుతుంది.

వ్యాసకర్త పరిశోధకురాలు

అక్షర కృషీవలుడు

ఇన్ బాక్స్

'కడప గడపలలోన కవుల గడపలు మెండు' అని తన ప్రాంతపు సాహిత్య వైభవాన్ని చాటిన ధన్యజీవి యమ్మనూరు చిన్న వెంకటరెడ్డి (వై.సి.వి. రెడ్డి). 1926 మార్చి 26న వైయస్సార్ కడప జిల్లా లింగాల మండలం, బోనాల గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. చదువు కోసం గుత్తి వెళ్ళిన సమయంలో చక్రాల నరసింహశాస్త్రి వంటి సాహితీవేత్తల వద్ద అధ్యయనం చేసి, అష్టావధానాలు కూడా నిర్వహించారు. 1942లో కడపలో ఇంటర్ చదివే రోజుల్లో పుట్టపర్తి నారాయణాచార్యులు, గడియారం వేంకట శేషశాస్త్రి వంటి దిగ్గజాల సాంగత్యం ఆయనను సాహిత్య మార్గంలో మరింత రాటుదేల్చింది.

తొలినాళ్ళలో ప్రబంధ శైలిలో 'తొలకరి చినుకులు', 'మేనక', 'రంభ' వంటి ఖండకావ్యాలను రాసినా, సమాజంలోని అసమానతలు ఆయనను అభ్యుదయ సాహిత్యం వైపు నడిపించాయి. గజ్జెల మల్లారెడ్డి, రాచమల్లు రామచంద్రారెడ్డి వంటి వారి స్నేహం, ఎద్దుల ఈశ్వరరెడ్డి వంటి నాయకుల ప్రభావంతో సామాజిక చైతన్యం నిండిన రచనలకు శ్రీకారం చుట్టారు. 'ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం' (అరసం) కడప జిల్లా అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం ఉండి, అనేక సాహిత్యోద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.

వై.సి.వి. రెడ్డి

రైతు జీవితంలోని అటుపోట్లు, కష్టనష్టాలను ఆయన తన రచనల్లో కళ్లకు కట్టారు. విద్వాన్ విశ్వం 'పెన్నేటిపాట' స్ఫూర్తితో ఒక రైతు ఏడాది కాలంలో అనుభవించిన కష్టసుఖాలను 'సిందూర రేఖ' కావ్యంగా మలిచారు. వ్యవసాయ కూలీల దుర్భర జీవితాలను 'రాయబారం' కావ్యంలో ఆవేదనాభరితంగా చిత్రించగా, ప్రకృతి ప్రేమికుడిగా 'సెలకన్నె' గేయకావ్యాన్ని అందించారు. కేరళ సామాజిక విప్లవాలను ఆహ్వానిస్తూ 'దక్షిణానిలం' రాశారు.

మనుచరిత్రలోని ప్రవరుడి ప్రవృత్తిని ఆక్షేపిస్తూ 'వైజయంతి', పాత సమాజానికి ప్రతీకగా నంది తిమ్మనతో సంభాషిస్తూ ప్రగతిశీల భావాలను ప్రేరేపించే 'పారిజాతం' వంటి ప్రయోగాత్మక కావ్యాలను సృష్టించారు. రాయలసీమ మాండలికం, వ్యవసాయ పదజాలం అడుగడుగునా కనిపించే 'గట్టిగింజలు' కథా సంపుటి ఆయన పల్లె జీవిత పరిశీలనకు అద్దం పడుతుంది. సాహిత్య ప్రచారమే ధ్యేయంగా 'సంవేదన' వంటి సంచలనాత్మక పత్రికను ప్రచురించిన ఘనత ఆయనదే. శశిశ్రీ, రాధేయ వంటి ఎందరో యువ కవులను ప్రోత్సహించి సాహిత్య రంగంలో నిలబెట్టారు.

సాహిత్యమే శ్వాసగా బతికిన వై.సి.వి. రెడ్డి, 1989 అక్టోబరు 8న 'అరసం' మహాసభల వేదికపైనే కన్నుమూశారు. ఆయన శతజయంతి సందర్భంగా కుమారులు ప్రచురించిన 'వంద వసంతాల వై.సి.వి.' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ 2026 జనవరి 4న కడపలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో జరగనుంది.

– భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి
కడప సి.పి. బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రంలో సహాయ పరిశోధకులు

(నేడు కడపలో వై.సి.వి. రెడ్డి శత జయంతి సభ)

మా నాన్న ఆది.. మీ సంగతి తేలుస్తా..

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు వీరంగం

గంజాయి మత్తులో పోలీసులపై బూతులతో రెచ్చిపోయిన వైనం

స్నేహితులతో పార్టీ చేసుకుంటూ ఈగల్ టీంకు అడ్డంగా దొరికిన సుధీర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి గంజాయి తీసుకుంటూ హైదరాబాద్‌లో ఈగల్ అధికారులకు అడ్డంగా దొరికాడు. గంజాయి మత్తులో బెదిరిస్తూ.. నానా యాగీ చేయడంతోపాటు అధికారులపై తిరగబడేందుకు విఫలయత్నం చేశాడు. అధికారులు ఎంతో శాంతంగా వ్యవహరించి తమదైన శైలిలో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. గంజాయి మత్తులో జోగుతున్న సుధీర్‌రెడ్డిని అరెస్టు చేసి, డీ–అడిక్షన్ సెంటర్‌కు పంపినట్టు ఈగల్ అధికారులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం నానక్‌రామ్‌గూడలోని ఏక్తా విల్లాస్‌లోని విల్లా నంబర్ 16లో ఇద్దరు స్నేహితులతో కలిసి సుధీర్‌రెడ్డి డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్నట్టు తెలంగాణ ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) అధికారులకు సమాచారం అందడంతో ఆకస్మికంగా దాడి చేశారు. విల్లా లోపల సుధీర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

సుధీర్‌రెడ్డి

బెదిరింపు ధోరణితో తిట్లపురాణం

గంజాయి సేవిస్తూ ఈగల్ టీంకు దొరికిన సుధీర్ రెడ్డి తొలుత తీవ్ర వాగ్వాదానికి దిగారు. ప్రాథమిక సమాచారం కోసం ఈగల్ అధికారులు ప్రయత్నించగా అప్పటికే గంజాయి మత్తులో ఊగిపోతున్న సుధీర్‌రెడ్డి రెచ్చిపోయాడు. తన బ్యాక్‌గ్రౌండ్ గురించి, ఏపీలో తన, తన కుటుంబ పలుకుబడి గురించి చెబుతూ ఈగల్ అధికారులతో బెదిరిస్తూ మాట్లాడడం మొదలు పెట్టాడు. 'మా నాన్న ఎవరో తెలుసా.. ఎమ్మెల్యే ఆది.. మీ సంగతి తేలుస్తా' అంటూ రెచ్చిపోయినట్లు సమాచారం. డ్రగ్స్ టెస్ట్ చేయించుకునేందుకు నిరాకరించాడు. అధికారులు సర్ది చెప్పేందుకు ప్రయత్నించినా వినకుండా దురుసుగా ప్రవర్తిస్తూ బూతులతో విరుచుకుపడ్డాడు. ఈగల్ అధికారులు కేసు నమోదు చేయకుండా తన కుటుంబానికి ఉన్న రాజకీయ పలుకుబడితో పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చినట్టు తెలిసింది. అయితే, ఈగల్ అధికారులు వాటిని పట్టించుకోకుండా మిగిలిన ఇద్దరితోపాటు తనకూ డ్రగ్స్ పరీక్ష చేయాల్సిందేనని తేల్చి చెప్పడంతో సుధీర్‌రెడ్డి వెనక్కు తగ్గాడు. ఆ తర్వాత.. కుటుంబ సమస్యలతోనే తాను గంజాయి మత్తు వైపు వెళ్లానని చెబుతూ అధికారులను వేడుకునే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. టెస్ట్ చేయించుకునేందుకు ఒప్పుకోవడంతో అధికారులు డ్రగ్స్ కిట్‌తో టెస్ట్ చేయగా, సుధీర్‌రెడ్డికి గంజాయి పాజిటివ్ వచ్చింది. మిగిలిన ఇద్దరికి నెగెటివ్ వచ్చింది. సుధీర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి కుటుంబ వైద్యుడి సహకారంతో అతడిని డీ–అడిక్షన్ సెంటర్‌కు పంపారు.

డ్రగ్స్, గంజాయి పెడ్లర్లతో సంబంధాలపై ఆరా

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం సుధీర్‌రెడ్డికి గతం నుంచే అలవాటు ఉన్నట్టుగా తెలుస్తోంది. గతంలోనూ రెండు సార్లు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఉదంతాలు ఉన్నట్టు సమాచారం. పార్టీ కల్చర్‌కు అలవాటు పడడం.. స్నేహితులతో మత్తు పార్టీలు చేసుకోవడం అలవాటే అని అతని సన్నిహితులు చెబుతున్నారు. డ్రగ్స్ పెడ్లర్లతో సంబంధాలు ఉన్నాయని తెలియడంతో ఆ కోణంలో కూడా ఈగల్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగి, నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో సుధీర్‌రెడ్డి గతంలో ఎక్కడెక్కడ డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసేవాడు.. ఎవరెవరు ఇతడికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు.. సుధీర్‌రెడ్డి సైతం డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడా.. అన్న కోణంలోనూ ఆరా తీస్తున్నారు. సుధీర్‌రెడ్డిని వదిలేయాలంటూ ఏపీ, తెలంగాణలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు, అధికారుల నుంచి ఒత్తిళ్లు వచ్చినట్టు తెలిసింది. 'సుధీర్‌రెడ్డి వివరాలు బయటికి ఎందుకు చెప్పారు? ఒక ఎమ్మెల్యే కొడుకు అని తెలిశాక విషయాన్ని గోప్యంగా ఎందుకు ఉంచలేదు? మీడియాకు ఎలా లీక్ అయ్యింది' అంటూ 'పెద్దలు' సీరియస్ అయినట్టు సమాచారం.

క్లుప్తంగా...

ఆధునికత అందిపుచ్చుకున్నప్పుడే ప్రచురణా రంగం విస్తృతి

విజయవాడ బుక్ ఫెస్టివల్‌లో వక్తలు

స్టాల్స్‌లో పుస్తక ప్రియులు

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): ఆధునికతను అందిపుచ్చుకున్నప్పుడే ప్రచురణరంగం మరింత విస్తృతమవుతుందని పలువురు వక్తలు తెలిపారు. ఆ దిశగా ప్రస్తుత విస్తృతిని అర్థం చేసుకుని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. శనివారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా 'పాతికేళ్ల ప్రచురణారంగం' అంశంపై సదస్సు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో మారుతున్న అభిరుచులనూ, అవసరాలనూ గమనించాలన్నారు. సీనియర్ పాత్రికేయులు రెంటాల జయదేవ్, సభాధ్యక్షులు ప్రచురణకర్త పల్లవి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బలమైన నాయకత్వమే ప్రజాస్వామ్యానికి పునాది

వైఎస్సార్‌సీపీ ఎన్నారై వింగ్ గ్లోబల్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

సాక్షి,అమరావతి: కులాలకే పరిమితమైన రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని, అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే బలమైన నాయకత్వమే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్‌ఆర్‌ఐ విభాగం గ్లోబల్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డి సంఘం–కువైట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యతనిస్తూ వైఎస్ జగన్ పాలన చేశారని గుర్తు చేశారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రజల విశ్వాసాన్ని వదలకుండా వైఎస్ జగన్ ధైర్యంగా నిలబడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కువైట్‌లో ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయని మహేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బీహెచ్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, దుబాయ్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గాడి రెడ్డయ్య రెడ్డి, దుబాయ్‌లో ప్రముఖ వ్యాపారవేత్త సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న వల్లే పునర్జన్మ

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

సాక్షి ప్రతినిధి, కరీంనగర్/మల్యాల: కొండగట్టు అంజన్నే తనకు పునర్జన్మ ప్రసాదించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా ముత్యంపేటలోని కొండగట్టు శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండగట్టులో టీటీడీ బోర్డు రూ.35.19 కోట్లతో నిర్మించనున్న 96 గదుల సముదాయం, స్వామివారి మాల విరమణ మంటపానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్‌తో కలిసి పవన్‌కళ్యాణ్ భూమిపూజ చేశారు. అనంతరం కొడిమ్యాల మండలం నాచుపల్లి శివారులోని బృందావన్ రిసార్ట్స్‌లో జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ పాల్గొన్నారు.

సెల్ ఫోన్.. గూగుల్ డేటా సెంటర్.. భోగాపురం!

చంద్రబాబు మరో క్రెడిట్ చోరీ

2019 ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కొబ్బరికాయ కొట్టిన చంద్రబాబు

- ఏ అనుమతీ లేకుండానే భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
- బోలెడు చిక్కుముళ్లతో క్షేత్ర స్థాయిలో ముందుకు సాగని ప్రాజెక్టు
- వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే కోర్టు కేసుల పరిష్కారం
- తగినన్ని నిధులు కేటాయింపు.. చకచకా భూసేకరణ పూర్తి
- బాధితులకు రెట్టింపు పరిహారం.. సకల సౌకర్యాలతో పునరావాసం
- అన్ని అనుమతులతో 2023 మే 3న భూమి పూజ
- జీఎంఆర్ ఆధ్వర్యంలో వేగంగా నిర్మాణం
- ప్రభుత్వం దిగిపోయేనాటికి దాదాపు 90 శాతం పనులు పూర్తి
- మిగతా అరకొర పనులు పూర్తి చేసేందుకు ఏడాదిన్నర సమయం
- ఈ వాస్తవాల మధ్య ఇదంతా తన ఘనతగా బాబు ప్రచారం
- ట్రయల్ రన్‌లో భాగంగా నేడు మొదటి విమానం ల్యాండింగ్

సాక్షి ప్రతినిధి, విజయనగరం/సాక్షి, న్యూఢిల్లీ : హైదరాబాద్‌ను నేనే కట్టాను.. సెల్ ఫోన్‌ను నేనే కనిపెట్టాను.. సత్య నాదెళ్ల, పీవీ సింధులు నా వల్లే ఎదిగారు.. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ నేనే తెచ్చాను.. అని గొప్పలు చెప్పుకునేదెవరని అడిగితే.. 'చంద్రబాబే' అని ఎవరైనా ఇట్టే సమాధానమిస్తారు. రూపాయి పని చేయకపోయినా మొత్తం తానే చేసినట్లు, గంపెడు మట్టి పోయకున్నా ప్రాజెక్టు తన వల్లనే పూర్తయినట్లు, ఇసుమంత కూడా తన ప్రమేయం లేని ప్రాజెక్టులన్నీ తన చలవేనని చెప్పుకోవడంలో ఎప్పుడూ ముందుండే ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఇప్పుడు తాజాగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కూడా తన ఖాతాలోనే వేసుకుంటున్నారు. వాస్తవానికి ఈవిమానశ్రయానికి ఏ మాత్రం అనుమతులు, భూసేకరణ వంటి ప్రాథమిక ప్రక్రియలు చేపట్టకుండానే 2019 ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఇదే చంద్రబాబు శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన కోర్టు కేసులను కొలిక్కి తెచ్చారు. భూసేకరణ పూర్తి చేసి, భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించారు. పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించి విమానాశ్రయానికి సంబంధించి 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన ఆ పనుల పూర్తికి చంద్రబాబు ఏడాదిన్నర సమయం తీసుకుని.. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం అంతా తన ఘనతగా చెప్పుకుంటున్నారు. తద్వారా మరో క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని జనం చర్చించుకుంటున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పూర్తి స్థాయిలో భూ సేకరణ

- 2014–19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏ అనుమతులు లేకుండా శంకుస్థాపన చేసి వదిలేసింది. తర్వాత వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన అనుమతుల కోసం ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు.
- భూమి పరిస్థితిని బట్టి ఎకరాకు రూ.28 లక్షల నుంచి రూ.36 లక్షల వరకు పరిహారం చెల్లించారు. డి.పట్టా భూములకు జిరాయితీ భూమితో సమానంగా పరిహారం మంజూరు చేశారు. దీంతో రైతులు చాలా మంది పిటిషన్లు ఉపసంహరించుకున్నారు. మిగతా వాటినీ సర్వోన్నత న్యాయస్థానం పరిష్కరించింది.
- విమానాశ్రయ నిర్వహణకు, ఇతర అనుబంధ కార్యకలాపాలకు 2,750.78 ఎకరాలు సరిపోతాయని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో 422.69 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మిగిలిన 1,413 మంది రైతులకు చెందిన 1,383.39 ఎకరాల జిరాయితీ భూమి, 572 మంది లబ్ధిదారుల స్వాధీనంలో ఉన్న డీ పట్టా (అసైన్డ్) భూమి సేకరణ ప్రక్రియను అధికార యంత్రాంగం పూర్తి చేసింది.
- ఇందులో విమానాశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం సుమారు 2,203 ఎకరాలను కేటాయించింది. టీడీపీ ప్రభుత్వం అక్కడక్కడ వదిలేసిన దాదాపు 117 ఎకరాల సేకరణ ప్రక్రియను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. చెన్నై–హౌరా జాతీయ రహదారిపై నుంచి నేరుగా విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుగా అనుసంధాన రోడ్డు, ట్రంపెట్ ఆకారంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ రెండో దశలో పూర్తయ్యింది.

చంద్రబాబువి టెంకాయ రాజకీయాలు

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భోగాపురంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 15 వేల ఎకరాలు అవసరమంటూ ప్రకటించారు. ప్రభుత్వ ప్రకటనతో రైతులు ఆందోళనకు దిగడంతో 5 వేల ఎకరాలకు దిగొచ్చారు. భూ సేకరణ నిబంధనలేవీ పాటించకుండా నోటిఫికేషన్ విడుదల చేశారు. పరిహారం ఎకరాకు రూ.12.50 లక్షలేనని ప్రకటించారు. నిర్వాసితులకు ఏం చేయబోతున్నామన్నది ప్రకటించలేదు. దీంతో నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రైతులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లు పరిష్కారం కాకముందే ఎన్నికలు సమీపించడంతో ఓట్ల కోసం 2019 ఫిబ్రవరి 14న టెంకాయ కొట్టి శంకుస్థాపన చేయడం గమనార్హం.

క్రెడిట్ చోరీకి పోటాపోటీ

వైఎస్ జగన్ కృషినంతటినీ పక్కన పెట్టి.. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లు భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో క్రెడిట్ చోరీలో పోటీ పడుతున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఢిల్లీ టూర్‌కు వచ్చినప్పుడల్లా భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల గురించి ప్రస్తావిస్తూ వచ్చారు. లోకేశ్ ఓ దశలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌ను నిలదీశారంటూ కూడా ఓ వర్గం మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ ఘనత తమదేనని ఈ ముగ్గురూ ఎవరంతకు వారు తమ కోటరీల ద్వారా ప్రచారానికి తెర లేపడంపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు ఘనత వైఎస్ జగన్‌ది అయినప్పటికీ.. ఆయనకు పేరు రాకుండా ఉండేందుకు వీరు పాట్లు పడుతుండటంపై సామాజిక మాధ్యమాల్లో మీమ్స్ వెల్లువెత్తుతున్నాయి.

ఈ క్రెడిట్ అంతా వైఎస్ జగన్‌దే

ఉత్తరాంధ్ర అభివృద్ధికి దిక్సూచి కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి 2023 మే 3న నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమి పూజ చేశారు. అన్ని అనుమతులతో పనుల ప్రారంభానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విమానాశ్రయం నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్నీ అధిగమించింది. రూ.1,100 కోట్లు కేటాయించింది. 2,751 ఎకరాల భూమి సేకరణ పక్కాగా పూర్తి చేసింది. కేసులు వేసిన రైతుల డిమాండ్లను పరిష్కరించింది. రెట్టింపు పరిహారం ఇచ్చింది. ఇళ్లు కోల్పోయిన 376 నిర్వాసిత కుటుంబాలకు దాదాపు రూ.80 కోట్లతో టౌన్‌షిప్‌ను తలదన్నే సౌకర్యాలతో కాలనీలు నిర్మించింది. ఒక్కో కుటుంబానికి పునరావాస పరిహారంగా 5 సెంట్ల స్థలం, రూ.8.70 లక్షల చొప్పున మంజూరు చేసింది. సంబంధిత రైతులకు సుమారు రూ.18 కోట్ల వరకూ పరిహారాన్ని చెల్లించింది. జీఎంఆర్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకుంది. 2025 నాటికి ఏటా 60 లక్షల మంది ప్రయాణించే సామర్థ్యంతో తొలి దశ పూర్తి చేయాలనే లక్ష్యంగా అడుగులు పడ్డాయి. భారీ విమానాలు దిగడానికి వీలుగా 3.8 కిలోమీటర్ల పొడవున రన్‌వే పటిష్టంగా నిర్మించేలా చర్యలు తీసుకుంది. విమానాశ్రయం చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి. భోగాపురం–విశాఖపట్నం మధ్య ఆరు లేన్ల రహదారి నిర్మించేందుకు అడుగులు పడింది కూడా వైఎస్ జగన్ హయాంలోనే. ఇప్పుడు పనులు చివరి దశకు చేరుకోవడంతో జనవరి 4న విమానం ల్యాండింగ్ ట్రయల్ రన్‌కు డీజీసీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

డ్రగ్స్ మాఫియా చేతుల్లో బాబు ప్రభుత్వం

- కూటమి నేతలకు డ్రగ్స్ ఎలా దొరుకుతాయి?
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం డ్రగ్స్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయిందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వై.నాగార్జున యాదవ్ అన్నారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్రం కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. నెల్లూరులో డ్రగ్స్ మాఫియా పెంచలయ్య అనే వ్యక్తిని చంపేసిందన్నారు. హైదరాబాదులో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు డ్రగ్స్ తీసుకుని పోలీసులకు పట్టుబడ్డాడన్నారు. డ్రగ్స్ మీద అవగాహన కల్పించామని హోంమంత్రి చెబుతున్నారని, మరి మీ కూటమి నేతలకు డ్రగ్స్ ఎలా దొరుకుతున్నాయో చెప్పాలన్నారు. కూటమి నేతలు ఎవరెవరు విదేశాలకు వెళ్తున్నారో? డ్రగ్స్ పార్టీలో ఎవరెవరు పాల్గొన్నారో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా నుంచి ఏపీని కాపాడాలని, సుధీర్ రెడ్డితో పాటు ఇంకా ఎవరెవరు ఉన్నారో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తప్పు మీరు చేసి ఉద్యోగులను బలి చేస్తారా ?



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేస్తూ ఉద్యోగులను బలి చేయడం దారుణమని వైఎస్సార్‌సీపీ ఉద్యోగ, పెన్షనర్ల విభాగం అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కనకదుర్గ గుడిలో కరెంటు నిలిపేసిన ఘటనలో ప్రభుత్వ పెద్దలదే తప్పు అన్నారు. ఆ ఘటనలో చిరుద్యోగిని బలి చేయటం ఏంటి? అన్నారు. పెద్దవాళ్లు చేసే తప్పులకు చిన్న ఉద్యోగులు బలి కావాలా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపి అసలైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయాల్లో జరుగుతున్న ఘటనలతో రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారని, పుణ్యక్షేత్రాలతో ఆటలు సరికాదని తెలిపారు.

వారం రోజులుగా అజ్ఞాతంలోనే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

- విదేశీ పర్యటనల వెనుక రహస్యం ఏమిటి?
- కనీస సమాచారం ఇవ్వకుండా ఎందుకు వెళ్లినట్టు?
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు రూరల్: సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేశ్ వారం రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని, రాష్ట్ర ప్రజలకు కనీస సమాచారం ఇవ్వకుండా విదేశీ పర్యటనలు చేయడం వెనుక రహస్యం ఏమిటో చెప్పాలని వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'కనీస సమాచారం కూడా ఇవ్వకుండా వారిద్దరూ విదేశీ పర్యటనలకు ఎందుకు వెళ్లినట్టు. తండ్రీ కొడుకుల రహస్య పర్యటనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే.. జనం దృష్టి మరల్చడానికి మళ్లీ డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారు. పెట్టుబడులు ఆకర్షించడంలో తమకు ఎవరూ సాటిలేరంటూ ఫోర్బ్స్ ఒక స్టోరీ రాసిందంటూ తండ్రీ కొడుకులు సోషల్ మీడియాలో నానా హంగామా చేస్తున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటినుంచి పెట్టుబడులన్నీ కట్టుకథలే తప్ప ఏ ఒక్కటీ నిజం లేదు. చంద్రబాబు రాష్ట్రంలో లేకపోయినా రెవెన్యూ పుస్తకాల ముద్రణ, పంపిణీ గురించి చర్చించినట్టు ఎక్స్‌లో పోస్టులు పెట్టి ప్రజలను డైవర్ట్ చేస్తున్నారు. బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవుల్లో ఉండి ఇలా రహస్య ప్రదేశాల నుంచి ట్వీట్లు వేయడం వెనుక ఉద్దేశం ఏమిటి. వైఎస్ జగన్ గతంలో తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్తున్నట్టు చెప్పి మరీ వెళ్లారు.



అయినా దాని గురించి ఈ తండ్రీ కొడుకులు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. కానీ.. చంద్రబాబు, లోకేశ్ ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి కూడా ఎక్కడున్నారో చెప్పడం లేదు. అంత రహస్యంగా పర్యటనలు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది'అని కాకాణి నిలదీశారు.

'వీటిలో ఒకటైనా వచ్చిందా'

2014–19 మధ్య భాగస్వామ్య సదస్సుల ద్వారా 1,761 ఒప్పందాల ద్వారా రూ.18.87 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 30.91 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఊదరగొట్టారు. పరిశ్రమల శాఖ కుదుర్చుకున్న రూ.7.68 లక్షల కోట్ల విలువైన 327 ఒప్పందాల్లో అమల్లోకి వచ్చినవి కేవలం 45 మాత్రమే. 2014–19 మధ్య మూడుసార్లు నిర్వహించిన సీఐఐ సదస్సు సహా అనేక సందర్భాల్లో చంద్రబాబు పెట్టుబడులు, పరిశ్రమలపై గొప్పగా ప్రకటనలు చేశారు. వీటిలో ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు. అమరావతి నుంచి విశాఖకు నిమిషాల్లో చేరుకునే హైపర్ లూప్ అన్నారు. దొనకొండ వద్ద డ్రోన్ డిఫెన్స్, సుఖోయ్ ఎయిర్ క్రాఫ్ట్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ కలిపి యూనిట్ ఏర్పాటవుతాయన్నారు. నెక్స్ ఆర్బిట్ వెంచర్స్ ద్వారా సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ యూనిట్, కాకినాడ వద్ద పెట్రో కెమికల్ యూనిట్ అంటూ హడావుడి చేశారు. టైటాన్ ఏవియేషన్ విమానాల తయారీ, స్విట్జర్లాండ్‌కి చెందిన ఏరో స్పేస్ వెంచర్స్ రూ.10 వేల కోట్ల పెట్టుబడి, ఎయిర్ బస్, మైక్రోసాఫ్ట్, బ్లాక్ చైన్ టెక్నాలజీకి విశాఖ కేరాఫ్ అన్నారు. వీటిలో ఏ ఒక్కటీ ఏపీకి రాలేదు. చంద్రబాబు హయాంలో బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ నాశనమైంది'అని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

నీతులు చెప్పే ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డీ.. ఇప్పుడేమంటావ్!

- ఆదినారాయణరెడ్డి కుమారుడు డ్రగ్స్ కేసులో పట్టుబడటం సిగ్గుచేటు
- కూటమి ప్రభుత్వ వైఫల్యమే డ్రగ్స్ విజృంభణకు కారణం
- ఎమ్మెల్యే అరాచకాలు అన్నీఇన్నీ కావు
- మాజీ మంత్రి విడదల రజిని ఫైర్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కుమారుడే డ్రగ్స్ కేసులో పట్టుబడటం సిగ్గు చేటని, గంజాయి, డ్రగ్స్‌ను పెంచి పోషిస్తున్నది కూటమి నేతలేనన్న విషయం ఈ ఘటనతో తేటతెల్లమైందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'నిద్రలేచింది మొదలు ప్రవచనకర్తలా ఆదినారాయణరెడ్డి నీతులు చెబుతుంటారు. కానీ.. ఆయన కుమారుడు సుధీర్‌రెడ్డి ఇంట్లోనే డ్రగ్స్ తీసుకుంటూ తెలంగాణ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇప్పుడేమంటావ్ ఆదినారాయణరెడ్డీ. ఇప్పటికైనా వాస్తవాలు ఒప్పుకుంటావా?గంజాయి, డ్రగ్స్‌ను పెంచి పోషిస్తున్నది మీ కూటమి నేతలేనని?

తండ్రీకొడుకులు పరువు తీశారు

'ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సాగిస్తున్న అరాచకాలు అన్నీఇన్నీ కావు. కడప జిల్లాలో ఎక్కడ రౌడీయిజం జరిగినా అక్కడ ఆదినారాయణరెడ్డి ఉంటారు. గంజాయి, డ్రగ్స్‌ను అలవాటు చేసి రౌడీలను పెంచిపోషిస్తున్నారు. చివరకు ఎమ్మెల్యే



కొడుకు అవే డ్రగ్స్‌కు అలవాటుపడి తెలంగాణ పోలీసులకు దొరికిపోయాడు. తండ్రీ కొడుకులు కలిసి ఇటు రాష్ట్రం పరువుతోపాటు వైఎస్సార్ కడప జిల్లా పరువును బజారుకు ఈడ్చారని కడప జిల్లా ప్రజలు అంటున్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే డ్రగ్స్‌ను అరికడతామని గొప్పగా చెప్పిన పాలకులు చివరకు రాష్ట్రాన్ని డ్రగ్స్ గుప్పిట్లోకి నెట్టేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం 260 శాతం పెరిగిందని డీజీపీ చెప్పడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. సాక్షాత్తు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడే డ్రగ్స్ కేసులో పట్టుబడటం చూస్తే కూటమి పాలన ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. గంజాయి నిర్మూలన కోసం నాటి వైఎస్ జగన్ సర్కార్ పెద్ద యుద్ధమే చేసింది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం డ్రగ్స్ మత్తులో కూరుకుపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం.

బాబు పాలనలో హాస్టళ్లు నిర్వీర్యం

చంద్రబాబు పాలనలో సంక్షేమ హాస్టళ్లు నిర్వీర్యం అయ్యాయని విడదల రజిని మండిపడ్డారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో 46 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆహారం, తాగునీరు కలుషితం కావడం, పారిశుధ్యం క్షీణించడం వల్లే విద్యార్థుల వరుస మరణాలు సంభవిస్తున్నాయన్నారు. హాస్టళ్లలో మరణ మృదంగం మోగటానికి కారణం పాలనా వైఫల్యం కాదా.. దీనికి సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎన్ని గుండెలు.. మమ్మల్నే ఎదిరిస్తావా..?

మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకున్నందుకు వీఆర్వోపై హత్యాయత్నం

తిరుపతి జిల్లాలో బరితెగించిన టీడీపీ నాయకులు

రేణిగుంట: మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకున్నారనే కారణంతో అధికార టీడీపీ నాయకులు వీఆర్వోను మభ్యపెట్టి తమతో తీసుకెళ్లి హత్యాయత్నానికి యత్నించిన ఘటన తిరుపతి జిల్లాలో చోటుచేసుకుంది. రేణిగుంట మండలంలోని కృష్ణాపురం వీఆర్వో సాయికుమార్ శనివారం రాత్రి రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వెంకటాపురం పంచాయతీలోని అంకమ్మ నాయుడు మిట్ట లో శుక్రవారం సాయంత్రం జేసీబీ, ట్రాక్టర్లతో మట్టి అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారని స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంకటాపురం వీఆర్వో రామ్ చరణ్ తేజ్, కృష్ణాపురం వీఆర్వో సాయికుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్రమ తవ్వకాలను అడ్డుకున్నారు. అయితే ఆర్. అగ్రహారం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, సింగల్ విండో డైరెక్టర్ గజేంద్ర రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సురేంద్ర వీఆర్వోల విధులకు ఆటంకం కలిగిస్తూ జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేయకుండా అడ్డగించారు. ఎన్ని గుండెలు.. మమ్మల్నే ఎదిరిస్తారా..?అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి సమయం కావడంతో ఈ విషయాన్ని తహసీల్దార్‌కు తెలియజేసి వీఆర్వోలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

రెండు గంటలు నిర్బంధం, బెదిరింపులు

అయితే అర్ధరాత్రి 12.15 గంటల సమయంలో, సోమశేఖర్ రెడ్డి వీఆర్వో సాయికుమార్‌కు ఫోన్ చేశాడు. 'నీతో మాట్లాడాలి' అని చెప్పి రేణిగుంట బ్రిడ్జి వద్ద గల ఒక హోటల్ దగ్గరకు పిలిపించాడు. అక్కడి నుంచి తన కారులో వీఆర్వోను తీసుకెళ్లి డాలర్స్ కాలనీ, పాత రేణిగుంట ప్రాంతంలో సుమారు రెండు గంటలు నిర్బంధించి, బెదిరింపులకు పాల్పడ్డాడు. తరువాత గజేంద్ర రెడ్డి, సురేంద్ర కూడా సాయికుమార్‌ను నిర్బంధించిన చోటుకు వచ్చారు. ఆయనను తీవ్రంగా కొట్టారు. చంపుతామని బెదిరించారు. మరో వీఆర్వో రామ్ చరణ్ తేజ్ నివాసం చూపించాలని బలవంతం చేశారు. అనంతరం తిరుపతి వరకు తిప్పి ఉదయం సుమారు 5 గంటలకు రేణిగుంట పట్టణంలో వదిలి వెళ్లారు. ఈ ఘటనను రెవెన్యూ ఉన్నత అధికారులకు తెలియజేసి, వారి సూచనల మేరకు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో సాయికుమార్ ఫిర్యాదు చేశారు.

మట్టి అక్రమ తవ్వకాలు జరిపిన టీడీపీ నాయకుడికి చెందిన జేసీబీ

పంతం నెగ్గించుకున్న ట్రంప్

ఒక అగ్రరాజ్యపు దురాశ. సొంత పాలకుల నియంతృత్వ, పెడపోకడలు. ఫలితంగా దశాబ్దాలుగా నలిగిపోతూ సాగుతున్న వెనెజువెలా ప్రస్థానం కాస్తా, ఏకంగా అధ్యక్షుడు మదురోను అమెరికా అదుపులోకి తీసుకోవడంతో తాజాగా మరో మలుపు తిరిగింది. అత్యాశ, అధికార లాలస నడుమ జరిగిన ఆరాట పోరాటాల్లో అక్కడి ప్రజల స్వేచ్ఛాకాంక్షలు మరోసారి సమాధయ్యాయి. ట్రంప్ విపరీత మనస్తత్వం దృష్ట్యా ఇకపై వెనెజువెలా భవితవ్యం ఎలా ఉండనుందన్నది ఎవరి అంచనాలకూ అందని పరిస్థితి...

దశాబ్దాల వైరానికి అలా ముగింపు!

- వెనెజువెలా అపార చమురు నిల్వలు యూఎస్ గుప్పెట్లోకి!
- విపక్ష నేత మచాడో చేతికి అధ్యక్ష పగ్గాలు?

ఆది నుంచీ అంతంతే...

అమెరికాతో వెనెజువెలా సంబంధాలు ముందునుంచీ ఉప్పూ నిప్పుగానే సాగుతూ వస్తున్నాయి. వెనెజువెలాలోని అపార చమురు నిల్వలపై అమెరికాకు తొలి నుంచీ కన్నుంది. అగ్రరాజ్యపు చమురు దోపిడీని 1999లో వెనెజువెలా అధ్యక్షుడైన హ్యూగో చావెజ్ అడ్డుకోవడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు బీటలువారాయి. నాటినుంచీ పరిస్థితి క్రమంగా దిగజారుతూనే వస్తోంది. వెనెజువెలాపై అమెరికా ఎడాపెడా ఆంక్షలు విధిస్తూ, వాటిని నానాటికీ పెంచేస్తూ వస్తోంది. తొలుత చావెజ్, ఆ తర్వాత తాజాగా పదవీచ్యుతుడైన నికొలస్ మదురో ఇద్దరూ నియంతృత్వ పోకడలతోనే పాలించారు. దాంతో పాతికేళ్లకు పైగా దేశం తిరోగమన బాటలోనే సాగుతూ వస్తోంది. అమెరికాలోకి విచ్చలవిడిగా వచ్చిపడుతున్న డ్రగ్ కార్టెల్స్ మూలాలన్నీ వెనెజువెలాలోనే ఉన్నాయన్నది ట్రంప్ ఆరోపణ. ఇది చాలదన్నట్టు వెనెజువెలా నుంచి తమ దేశంలోకి జనం విపరీతంగా వలస వచ్చిపడుతున్నారంటూ కొంతకాలంగా ఆయన మండిపడుతున్నారు. డ్రగ్స్ మోసుకెళ్తున్నాయనే సాకుతో కొన్నాళ్లుగా వెనెజువెలా చమురు నౌకలను అడ్డుకుంటూ, పేల్చేస్తూ వస్తున్న అమెరికా చివరికి తాజాగా అధ్యక్షుడే లక్ష్యంగా సైనిక చర్యకే దిగి భార్యాసమేతంగా నిర్బంధంలోకి తీసుకుంది.

వ్యతిరేకులతో దోస్తీ!

వెనెజువెలా విషయంలో అమెరికా దూకుడును అడ్డుకోవడానికి ఆ దేశాధ్యక్షులు అన్నిరకాలుగా ప్రయత్నిస్తూ వచ్చారు. చావెజ్ తన హయాంలో యూఎస్ వ్యతిరేక శక్తులైన రష్యా, ఇరాన్, క్యూబా వంటి దేశాలతో చెలిమి చేశారు. మిగతా విషయాలు ఎలా ఉన్నా దేశ ఆర్థిక పరిస్థితి మాత్రం దిగజారకుండా చూసుకోగలిగారు. అలా తనపై జనాగ్రహం ప్రబలకుండా జాగ్రత్త పడ్డారు. చమురు విక్రయాలతో వచ్చే మొత్తాలతో దేశంలో పేదరికాన్ని చాలావరకు తగ్గించారు. కానీ మదురోలో ఆ ముందుచూపు లోపించిందంటారు పరిశీలకులు. ఆయన హయాంలో దేశంలో అన్ని రంగాల్లోనూ పరిస్థితి క్రమంగా దిగజారుతూ వచ్చింది. ఇటు ద్రవ్యోల్బణం చుక్కలనంటింది. అటు ట్రంప్ రాకతో అమెరికా దూకుడు పెరిగింది. దాంతో రాజకీయంగానే గాక ఆర్థికంగానూ వెనెజువెలా పరిస్థితి దయనీయంగా మారింది. ఒక దశలో దేశంలో ఆహార నిల్వలు దాదాపుగా నిండుకున్నాయి. దాంతో బతుకుదెరువు కోసం జనం భారీగా దేశం వీడటం పరిపాటిగా మారింది. గత పదేళ్లలో కోటిమందికి పైగా విదేశాల బాట పట్టినట్టు అంచనా. విచ్చలవిడిగా పెరిగిపోయిన అధికారుల అవినీతిని అదుపు చేయడం మదురో తరం కాలేదు. దీనికితోడు వెనెజువెలా చమురు అమ్మకాలన్నింటినీ అమెరికా దాదాపుగా అడ్డుకుంది. దాంతో ప్రధాన ఆదాయ వనరు మూసుకుపోయి మదురో సమస్యలు రెట్టింపయ్యాయి. కొంతకాలంగా చైనా వంటి దేశాలకు కారుచౌకగా చమురు విక్రయించుకుంటూ నెట్టుకొస్తున్న పరిస్థితి. అంతర్గత సమస్యలు ఇలా చేయి దాటుతుండగానే ట్రంప్ ఒక్కసారిగా రూటు మార్చి వెనెజువెలాపై గత సెప్టెంబర్ నుంచే సైనిక చర్యలకు శ్రీకారం చుట్టారు. వెనెజువెలా గగనతలాన్ని మూసేస్తున్నట్టు గత నవంబర్‌లో ప్రకటించారు. వెనెజువెలా చుట్టూ సైన్యం మోహరింపులను పెంచేశారు. చివరికి మదురోను క్రిమినల్‌గా పేర్కొనడమే గాక, ఆయన్ను పట్టిస్తే ఏకంగా 5 కోట్ల డాలర్ల నజరానా ప్రకటించారు.

మచాడో ఫ్యాక్టర్!

మదురో దంపతులను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకుందన్న వార్తలపై వెనెజువెలాలో ఆగ్రహావేశాలు దేవుడెరుగు, పెద్దగా వ్యతిరేకత కూడా వ్యక్తం కావడం లేదు. ఇది మదురో స్వయంకృతమే అయినా, ఆయన పట్ల జనంలో నెలకొన్న వ్యతిరేకతను ఆగ్రహావేశాలుగా మార్చడంలో వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినా మచాడో పాత్ర కీలకమే. మదురో హయాంలో దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన కనీవినీ ఎరగని రీతిలో జరిగింది. దీనిపై అంతర్జాతీయ సంస్థలన్నీ గగ్గోలు పెట్టే పరిస్థితి. మదురోకు వ్యతిరేకంగా గళమెత్తిన వారంతా రాత్రికి రాత్రే మాయం కావడం, తీవ్ర నిర్బంధానికి గురవడం షరామామూలుగా మారింది. అలాంటి సమయంలో తెరపైకి వచ్చిన మచాడో ప్రజా గళంగా మారారు. మదురో నియంతృత్వ పోకడలపై ఏళ్లుగా మడమ తిప్పని పోరాటం చేస్తున్నారు. ప్రజల సొత్తయిన అపార వనరులన్నింటినీ మదురో, ఆయన అనుయాయులు అయినకాడికి దోచుకుంటున్నారంటూ ఆమె చేసిన ఉద్రేకపూరిత ప్రసంగాలకు ప్రజల్లో గొప్ప స్పందన వచ్చింది. చూస్తుండగానే మచాడోకు ఆదరణ విపరీతంగా పెరిగిపోయింది. 2024లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఆమె విజయం ఖాయమనే దాకా వెళ్లింది. ఈ ముప్పును ముందే పసిగట్టిన మదురో, మచాడోపై హాస్యాస్పదమైన అవినీతి, దాంతోపాటు దేశద్రోహం తదితర ఆరోపణలు మోపారు. చివరికి ఎన్నికల్లో పోటీ కూడా చేయకుండా అనర్హత వేటు వేయించారు. ఎన్నికల్లో భారీ రిగ్గింగ్ తదితరాల సాయంతో తిరిగి ఎన్నికయ్యారు. అవి అత్యంత ఏకపక్ష ఎన్నికలంటూ అంతర్జాతీయంగా విమర్శలు రేగినా పట్టించుకోలేదు. మచాడోపై పలుమార్లు హత్యాయత్నాలూ జరిగాయి. దాంతో ప్రాణరక్షణ కోసం ఆమె అజ్ఞాతంలోకి వెళ్లాల్సి వచ్చింది. ఈ ఏడాది తనకు ప్రకటించిన నోబెల్ శాంతి బహుమానం అందుకునేందుకు మారువేషంలో నార్వే వెళ్లే ప్రయత్నంలో మచాడో పడవ ప్రమాదానికి గురై గాయపడ్డారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

అమెరికా దన్ను

మదురో శకానికి తెర పడటం ఖాయమైన నేపథ్యంలో అమెరికా ఆశీస్సులున్న మచాడోయే అధ్యక్ష పీఠం ఎక్కడం ఖాయమని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే విపక్ష నేత మచాడోకు అమెరికా మొదటినుంచీ దన్నుగా నిలుస్తూ వస్తోంది. తన నోబెల్ బహుమానాన్ని ట్రంప్‌కు అంకితమిస్తున్నట్టు ఆమె చేసిన ప్రకటనపై ఆశ్చర్యం వ్యక్తమైంది. అంతా భావిస్తున్నట్టుగా అమెరికా ఆశీస్సులతో మచాడో గద్దెనెక్కినా అగ్రరాజ్యం పడగ నీడన దేశవాసుల ప్రజాస్వామిక ఆకాంక్షలను నెరవేర్చడం, దేశ పరిస్థితులను గాడిన పెట్టడం ఆమెకు కత్తిమీద సామే కానుంది.

డ్రైవర్ నుంచి అధ్యక్ష పీఠం దాకా

ముగిసిన మదురో ప్రస్థానం!

అత్యంత సాదాసీదా నేపథ్యం. పుట్టింది ఓ సామాన్య కార్మికుని కుటుంబంలో పనిచేసింది బస్సు డ్రైవర్‌గా. అలాంటి స్థాయి నుంచి ఏకంగా దేశాధ్యక్ష పీఠం దాకా! చివరికి నియంతగా అప్రతిష్ట మూటగట్టుకుని ఏ పెద్ద దేశం అధ్యక్షునికీ జరగని రీతిలో పరాయి దేశ బందీగా మారిన దైన్యం. వెనెజువెలా తాజా మాజీ అధ్యక్షుడు నికొలస్ మదురో ప్రస్థానం ఆద్యంతం ఆసక్తికరం...

నికొలస్ మదురో 1962లో వెనెజువెలా రాజధాని కరాకాస్‌లో అతి సామాన్య కుటుంబంలో పుట్టారు. ఆయన బాల్యం సాధారణంగానే గడిచింది. చదువు హైస్కూలు స్థాయి దాటలేదు. క్యూబాలో ఏడాది పాటు వామపక్ష సిద్ధాంతాల్లో శిక్షణ పొంది వచ్చారు. కార్మిక సంఘం నేత అయిన తండ్రి నుంచి నాయకత్వ వాసనలను మదురో బాగా వంటబట్టించుకున్నారు. 1992లో మాజీ అధ్యక్షుడు హ్యూగో చావెజ్ అధికార కైవసానికి విఫలయత్నం చేసిన రోజుల్లో ఆయన బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నారు. జైలుపాలైన చావెజ్ విడుదల కోసం జరిగిన ఉద్యమంలో ముందుండి నడిచారు. మదురో జీవితంలో అదే కీలక మలుపు. చూస్తుండగానే చావెజ్ వామపక్ష ఎజెండాకు గట్టి మద్దతుదారుగా మారారు. ఆ క్రమంలో తండ్రిలా తానూ కార్మిక సంఘ నేత అయ్యారు. అనంతరం చావెజ్ సారథ్యంలోని యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనెజువెలాలో చేరి చకచకా కీలక స్థానానికి ఎదిగారు. 1998లో చావెజ్‌తో పాటు తానూ జాతీయ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తర్వాత అసెంబ్లీ అధ్యక్షుడయ్యారు. చావెజ్ అధ్యక్షుడయ్యాక ఆయన కేబినెట్లో విదేశాంగ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ప్రపంచమంతా కలియదిరిగి అంతర్జాతీయంగా వెనెజువెలాకు మద్దతు పెంచడంలో మదురో కీలకపాత్ర పోషించారు. అమెరికా కర్రపెత్తనాన్ని, ఆంక్షలను ఎదుర్కొనేందుకు లాటిన్ అమెరికా–కరీబియన్ కూటమి ఏర్పాటు చేశారు. ఈ దశలోనే చావెజ్‌కు అత్యంత నమ్మకస్తునిగా మారారు. ఫలితంగా 2012లో వెనెజువెలా ఉపాధ్యక్షుడయ్యారు. మదురోను తన రాజకీయ వారసునిగా చావెజ్ ప్రకటించారు. 2013లో అనారోగ్యంతో చావెజ్ మరణించడంతో మదురో తొలుత తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలుపొంది అధ్యక్ష పీఠాన్ని పదిలపరుచుకున్నారు. నాటి నుంచి పాలకునిగా కొనసాగుతూనే ఉన్నారు. అయితే ఆ క్రమంలో ప్రతి ఎన్నికల్లోనూ విపరీతమైన అక్రమాలకు పాల్పడ్డారన్న అపకీర్తి మూటగట్టుకున్నారు. 2013 నాటి తొలి ఎన్నికల నుంచే ఆయనపై ఈ ఆరోపణలున్నాయి.

చివరకు ఇలా నేలకు!

చావెజ్ మరణానంతరం అధ్యక్షుడు కాగలిగినా పరిస్థితులన్నీ క్రమంగా మదురోకు ప్రతికూలించసాగాయి. అసలు ఆయన అధ్యక్ష జీవితమంతా వివాదాలు, సమస్యలమయంగానే సాగింది. ముఖ్యంగా వెనెజువెలా ఆర్థిక పతనం ఆయనకు పెద్ద సవాలుగా మారింది. అమెరికా ఆంక్షలకు తోడు అంతర్జాతీయ చమురు ధరలు పతనం కావడంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. ఆర్థిక సంస్కరణలు, భారీగా నోట్ల ప్రింటింగ్ వంటివి మరిన్ని సమస్యలకే దారితీశాయి. ద్రవ్యోల్బణం చుక్కలనంటింది. తిండి గింజలు కూడా లేక జనం అలమటించారు. దాంతో లక్షలాదిగా పొట్ట చేతపట్టుకుని పొరుగు లాటిన్ అమెరికా దేశాలకు వలసపోయారు. ఈ క్రమంలో 2014, 2017ల్లో వెనెజువెలా చరిత్రలోనే అతి పెద్ద ఆందోళనలు, నిరసనలు, ప్రదర్శనలు జరిగాయి. వాటన్నింటినీ ఉక్కుపాదంతో అణచేసి మదురో మరింత అప్రతిష్ట మూటగట్టుకున్నారు. నిరసనలన్న మాటే విన్పించకుండా లక్షలాది మందిని జైళ్లలో కుక్కేశారు. రాజకీయ ప్రత్యర్థులను తీవ్రాతి తీవ్రంగా హింసించారు. మానవ హక్కుల హననానికి దేశాన్ని మారుపేరుగా మార్చేశారు. ఇవన్నీ చాలవన్నట్టు 2020లో అమెరికా మదురోను అవినీతి ఆరోపణల్లో దోషిగా తేల్చింది. ఇన్ని ప్రతికూలతల మధ్యే 2024 ఎన్నికల్లో కిందామీదా పడి వరుసగా మూడోసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారాయన. కానీ ఆ క్రమంలో కనీవినీ ఎరగని అక్రమాలకు పాల్పడి అభాసుపాలయ్యారు. ప్రత్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు చాలాచోట్ల ఏకంగా 85 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలైనట్టు తేలినా మదురో మాత్రం తానే గెలిచానని ప్రకటించుకున్నారు. రాజకీయ ప్రత్యర్థులను వెంటాడి వేటాడే ప్రయత్నం చేశారు. దాంతో గొంజాలెజ్‌తో పాటు జనాదరణ ఉన్న విపక్ష నేత మరియా కొరీనా మచాడో వంటివారు అజ్ఞాతంలోకి వెళ్లాల్సి వచ్చింది. 2018లో సైనిక పరేడ్‌లో ప్రసంగిస్తుండగా డ్రోన్ల సాయంతో జరిగిన హత్యాయత్నం నుంచి త్రుటిలో బయటపడ్డారు. చివరికి ఓ పెద్ద దేశాధ్యక్షుడెవరూ ఇప్పటిదాకా ఎదుర్కోని దయనీయ పరిస్థితుల్లో అమెరికా సైన్యానికి భార్యాసమేతంగా పట్టుబడి నిస్సహాయునిగా దేశం వీడారు.

భార్య ఫ్లోరెస్‌తో మదురో

- సాక్షి, నేషనల్ డెస్క్

భర్తకు చేదోడువాదోడుగా...

రాజకీయాల్లో ఫ్లోరెస్ ఉత్థాన పతనాలు

కరాకస్: సిలియా ఫ్లోరెస్. అప్రతిష్టాకర రీతిలో అమెరికాకు పట్టుబడ్డ వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో భార్య. రాజకీయాల్లో భర్త అడుగుజాడల్లోనే నడిచారామె. మదురో మాదిరిగానే ఆమెదీ అతి సాధారణ నేపథ్యమే. వాయవ్య వెనెజువెలాలో టినాక్విలో అనే చిన్న పట్టణంలో 1956లో ఒక పేద కుటుంబంలో పుట్టారు ఫ్లోరెస్. జరుగుబాటు కోసం ఆమె కుటుంబం కరాకస్‌కు మారింది. అక్కడే ఆమె న్యాయ పట్టా పుచ్చుకున్నారు. పోలీస్ స్టేషన్లో పార్ట్‌టైం జాబ్ చేసే క్రమంలో ఓ డిటెక్టివ్‌ను పెళ్లాడి ముగ్గురు పిల్లల్ని కన్నారు. మాజీ అధ్యక్షుడు హ్యూగో చావెజ్ వ్యక్తిగత లాయర్‌గా మారడం ఆమె జీవితంలో కీలక మలుపు. అక్కడినుంచీ రాజకీయంగా క్రమంగా ఒక్కో మెట్టూ ఎక్కారు. 2000లో తొలిసారి నేషనల్ అసెంబ్లీకి ఎన్నికైన ఫ్లోరెస్, 2007కల్లా దాని ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారు. ఆ క్రమంలో మదురోతో జరిగిన పరిచయం కాస్తా ప్రణయంగా మారింది. రెండు దశాబ్దాల సన్నిహిత జీవితం అనంతరం 2013లో ఇద్దరూ తమ జీవిత భాగస్వాములకు విడాకులిచ్చి ఒకటయ్యారు. మదురో అధ్యక్షుడయ్యాక ఆయన నిర్ణయాలన్నింట్లోనూ ఫ్లోరెస్ కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. నేషనల్ అసెంబ్లీ డిప్యూటీ చీఫ్‌గా బలమైన అధికార కేంద్రంగా వ్యవహరించారు.

నొరిగా.. సద్దాం.. ఇప్పుడు మదురో

- మాట వినకపోతే దండయాత్రలు, శిక్షలు
- అమెరికా ఆధిపత్యానికి బలైన దేశాధినేతలు

నచ్చని దేశాలను నయానో భయానో లొంగదీసుకోవడం, మాట వినకపోతే ఆయా దేశాల అధినేతలను శిక్షించడం అమెరికాకు పరిపాటిగా మారింది. పనామా సైనిక పాలకుడు మాన్యేల్ నొరిగా, ఇరాక్ అధినేత సద్దాం హుస్సేన్‌ను శిక్షించింది. ఇప్పుడు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను లక్ష్యంగా చేసుకుంది. ఆయన భవిష్యత్తు ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. 1989లో అమెరికా సైన్యం టాటిన్ అమెరికా దేశమైన పనామాపై దండయాత్ర సాగించింది. అప్పటి సైనిక పాలకుడు మాన్యేల్ నొరిగాను గద్దె దించింది. అవినీతి, మాదక ద్రవ్యాలు, ప్రజాస్వామిక విధానాల నుంచి పనామాలోని తమ పౌరులను రక్షించడానికే ఈ చర్య తీసుకున్నామని అమెరికా సమర్థించుకుంది. 1988లో మియామీలో నొరిగా డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించింది. మరోవైపు పనామాలో అమెరికా వ్యతిరేక ఉద్యమాలకు నొరిగా మద్దతిచ్చారు. దాంతో అమెరికా ప్రభుత్వం ఆయనపై నేరారోపణలు నమోదు చేసింది. అరెస్టు చేసి, జైలులో నిర్బంధించింది. 2010 దాకా నొరిగా జైలులోనే ఉన్నారు. మరో కేసులో విచారణ కోసం ఫ్రాన్స్‌కు తరలించింది. ఏడాది తర్వాత మళ్లీ పనామాకు తీసుకొచ్చింది. నొరీగా తన నేరాలకు శిక్ష అనుభవిస్తూ 2017లో జైలులోనే మరణించారని అమెరికా ప్రకటించింది.

మరోవైపు అమెరికా కుట్రకు ఇరాక్ అధినేత సద్దాం హుస్సేన్ ప్రాణాలు బలి కావాల్సి వచ్చింది. ఇరాన్ వద్ద సామూహిక జన హనన ఆయుధాలున్నాయంటూ అమెరికా సర్కారు కన్నెర్ర చేసింది. 2003లో ఇరాక్‌పై యుద్ధం ఆరంభించింది. అదే సంవత్సరం డిసెంబర్ 13న అమెరికా సేనలు సద్దాం హుస్సేన్‌ను బంధించాయి. నిజానికి ఇరాక్‌లో ఎలాంటి సామూహిక జన హనన ఆయుధాలు లభించలేదు. అయినప్పటికీ సద్దాం హుస్సేన్ విచారణను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇరాక్ కోర్టు ఆయనకు మరణ శిక్ష విధించింది. 2006 డిసెంబర్ 30న సద్దాం హుస్సేన్‌కు ఉరిశిక్ష అమలు చేశారు. గిట్టని వారిని గద్దె దించి, శిక్షించడం అమెరికాకు కుట్రల్లో ఒక భాగంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నికోలస్ మదురోకు జైలుశిక్ష విధిస్తారా? లేక మరణశిక్ష విధిస్తారా? ఆయన గతి ఏమిటన్నది వేచి చూడాల్సిందే.

- సాక్షి, నేషనల్ డెస్క్

తప్పుడు సందేశం

- అతి ప్రమాదకర చర్య
- ఇతర దేశాలూ పాటిస్తే కల్లోలమే
- మదురో పదవీచ్యుతిపై నిపుణులు

న్యూఢిల్లీ: వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడికి దిగి అధ్యక్షుడు నికొలస్ మదురోను నిర్బంధించి విచారణ పేరిట తమ దేశానికి తరలించిన తీరును అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల నిపుణులు పూర్తిగా తప్పుబడుతున్నారు. ''ఇది అస్సలు సరి కాదు. అత్యంత దారుణమైన, అంతకుమించిన ప్రమాదకరమైన చర్య. ప్రపంచానికే తప్పుడు సంకేతాలు పంపే ఉదంతం. ఒక దేశం మరో సార్వభౌమ దేశ రాజధానిపై ఉరుముల్లేని పిడుగులా విరుచుకుపడి దేశాధినేతను భార్యాసమేతంగా ఎత్తుకెళ్లిపోవడమా? దీన్నసలు ఎలాంటి నీతిగా అర్థం చేసుకోవాలి? అమెరికాను చూసి స్ఫూర్తి పొంది ఇతర శక్తిమంతమైన దేశాలు తమ ఇరుగు పొరుగు ప్రత్యర్థి దేశాల్లో కంట్లో నలుసుగా మారిన అధినేతలను అడ్డు తప్పించుకునేందుకు ఈ మార్గాన్నే అందిపుచ్చుకునే ప్రమాదముంది. అదే జరిగితే ప్రపంచవ్యాప్తంగా కల్లోల పరిస్థితులు చెలరేగుతాయి''అంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జరిగింది ఇప్పటికీ నమ్మశక్యంగా లేదంటూ భారత మాజీ దౌత్యవేత్త, వ్యూహాత్మక వ్యవహారాల నిపుణుడు రాజీవ్ డోగ్రా విస్మయం వ్యక్తం చేశారు. ''అంతర్జాతీయ చట్టాలు, సంప్రదాయాలు, పద్ధతులను పూర్తిగా తుంగలో తొక్కుతూ పొరుగు దేశాధినేతను ఎత్తుకెళ్లిపోవడమా? అమెరికా చర్య ఎవరికీ ఇంకా పూర్తిగా జీర్ణం కావడం లేదు. ఇటువంటివి బహుశా ఓ వందేళ్ల క్రితం దాకా రాజుల జమానాలో జరిగి ఉంటాయేమో! ఇటీవలి కాలంలో మాత్రం కచ్చితంగా కనీవినీ ఎరుగని సంఘటనే ఇది''అని అన్నారాయన. మదురోను బందీకృతుణ్ణి చేసే క్రమంలో ట్రంప్ అన్ని సంప్రదాయాలను, చట్టాలనూ అడ్డంగా కాలదన్నారంటూ డోగ్రా దుయ్యబట్టారు. ''మదురో పట్ల వెనెజువెలా వాసులకు ఎలాంటి అభిప్రాయముందన్నది పూర్తిగా వారి అంతర్గత వ్యవహారం. ఆ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాల్సింది అక్కడి ప్రజలే. కానీ తనకు ఇలాంటివేవీ అస్సలు పట్టవని ట్రంప్ ఇప్పటికే చాలాసార్లు, చాలా విషయాల్లో రుజువు చేసుకున్నారు. ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ తన ఏకపక్ష పోకడలతో ప్రపంచాన్నే అతలాకుతలం చేస్తున్నారు''అని ఆయన విమర్శించారు. ఇంత దారుణంగా వ్యవహరించేందుకు మదురో కనీసం సైనిక నియంత కూడా కాదని మరో వ్యూహాత్మక వ్యవహారాల నిపుణుడు బ్రిగేడియర్ రాహుల్ కె.భోంస్లే గుర్తు చేశారు. ట్రంప్ తన మతిలేని దూకుడును సమర్థించుకోవడం కూడా కష్టమేనని అభిప్రాయపడ్డారు.

ఇది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనే

తీవ్రంగా ఖండించిన చైనా

బీజింగ్/న్యూఢిల్లీ: వెనెజువెలాపై అమెరికా దాడులను చైనా తీవ్రంగా తప్పుబట్టింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది. ''అమెరికా దుస్సాహ సానికి తెగబడింది. సార్వభౌమ దేశమైన వెనెజువెలాపై సైనికశక్తిని దుర్వినియోగం చేయడం నేరం. ఇది అంతర్జాతీయ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమే అవుతుంది. అమెరికా పాల్పడే ఇలాంటి చర్యలు లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు గొడ్డలిపెట్టుగా తయారవుతున్నాయి. మేం ఈ దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అంతర్జాతీయ న్యాయనిబంధనలను అమెరికా తూ.చ.తప్పకుండా పాటించాల్సిందే. ఐరాస నిబంధనలు, చట్టాలు, చార్టర్‌కు విలువ ఇచ్చి తదనుగుణంగా నడుచుకోవాల్సిందే. తమతో విబేధించే దేశాల సార్వభౌమత్వం, భద్రతను ముప్పువాటిల్లేలా ప్రవర్తించే పెడపోకడలకు అమెరికా స్వస్తిపలకాలి''అని చైనా ఘాటు వ్యాఖ్యలు చేసింది. ప్రపంచదేశాలు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాయి. సార్వభౌమదేశంపై ఏకపక్షంగా దాడులు చేసే అధికారం అమెరికాకు ఎవరిచ్చారని నిలదీశాయి. దాడులపై ఐక్యరాజ్య సమితి సైతం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.

డెల్టా ఫోర్స్‌దే కీలక పాత్ర

అత్యంత సమర్థత కలిగిన మిలటరీ యూనిట్‌గా పేరు

వాషింగ్టన్: వెనెజువెలాపై దాడుల్లో అమెరికా డెల్టా ఫోర్స్ కీలక పాత్ర పోషించింది. ఇది అమెరికా సైన్యంలో అత్యున్నత ప్రత్యేక మిషన్ యూనిట్. 1977లో డెల్టా దళాన్ని స్థాపించారు. ఉత్తర కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్ కేంద్రంగా పనిచేస్తోంది. ప్రపంచంలోనే అత్యంత సమర్థత కలిగిన, రహస్య మిలటరీ యూనిట్‌గా డెల్టా ఫోర్స్‌కు పేరుంది. యూఎస్ ఆర్మీ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ ఆధ్వర్యంలో కార్యకలాపాలు సాగిస్తోంది. జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్‌కు జవాబుదారీగా ఉంటోంది. అమెరికా సైనికాధికారి కల్నల్ చార్లెస్ బెక్‌విత్ బ్రిటన్‌కు చెందిన 22వ స్పెషల్ ఎయిర్ సర్వీసెస్ రెజిమెంట్‌ను స్ఫూర్తిగా తీసుకొని డెల్టా దళాన్ని స్థాపించారు. ఈ దళం డెల్టా అని కాకుండా కొన్ని సందర్భాల్లో వేర్వేరు పేర్లతో ఆపరేషన్లు నిర్వహిస్తోంది.

ఉగ్రవాదులపై ఆపరేషన్ల కోసం..

డెల్టా ఫోర్స్‌కు కొన్ని ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. అధిక రిస్క్‌తో కూడిన భారీ ఆపరేషన్లకు ఈ దళాన్ని రంగంలోకి దించుతారు. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు, బందీలను విడిపించడం, ఉగ్రవాద ముప్పును నిర్మూలించడం, ఉగ్రవాదులను ప్రాణాలతో అదుపులోకి తీసుకోవడం వంటివి ప్రధాన బాధ్యతలు. ఉగ్రవాదులపై పోరాటం కోసం సృష్టించిన దళాన్ని వెనెజువెలాలో సైనిక ఆపరేషన్‌కు ఉపయోగించడం గమనార్హం. సంప్రదాయేతర యుద్ధ రీతుల్లోనూ ఈ దళానికి శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక సందర్భాల్లో అత్యున్నత పదవుల్లో ఉన్నవారికి రక్షణ కల్పించాల్సి ఉంటుంది. విమానాలు, నౌకలు, రైళ్లు, ఇతర వాహనాల్లో ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేయడంలో డెల్టా దళానికి గుర్తింపు ఉంది. అంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా పని చేస్తుంది. డెల్టా ఫోర్స్ చేపట్టిన ఆపరేషన్ల గురించి బయటకు తెలిసింది చాలా తక్కువ. చాలావరకు ఆపరేషన్లు రహస్యంగానే పూర్తయిపోయాయి. 2001లో ఆపరేషన్స్ ప్రైమ్ చాన్స్‌ను ఈ దళం నిర్వహించింది. అంతర్జాతీయ ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ కోసం వేట సాగించింది. 2019లో ఐసిస్ ఉగ్రవాది అబూ బాకర్ అల్–బగ్దాదీని అంతం చేసింది. డెల్టా ఫోర్స్‌లో చేరడం అంత సులభం కాదు. యూఎస్ ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్, 75వ రేంజర్ రెజిమెంట్ నుంచి జవాన్లను ఈ దళంలోకి తీసుకుంటారు. అందుకోసం రకరకాల పరీక్షలు నిర్వహిస్తారు. పూర్తి సమర్థత, అంకితభావం ఉన్న వారికే డెల్టా దళంలో ప్రవేశం లభిస్తుంది.

10 నుంచి ఉపాధి హామీ బచావో సంగ్రామ్

దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టనున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను తిరిగి అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 10వ తేదీ నుంచి దేశ వ్యాప్త ఆందోళనలను చేపడుతున్నట్లు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రకటించింది. కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన వీబీ జీ రామ్ జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీని పునరుద్ధరించాలని, పనిహక్కు, పంచాయతీలకు అధికారం ఇవ్వాలనే డిమాండ్లతో 'ఎంజీఎన్ఆర్ఈజీఏ బచావో సంగ్రామ్'పేరుతో ఈ ఆందోళనలు ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగుతాయని ప్రకటించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'ఈ నెల 10న జిల్లా స్థాయి మీడియా సమావేశాలతో ఈ కార్యక్రమాలు మొదలవుతాయి. 11న ఒక్క రోజు నిరాహార దీక్షలు, జిల్లా ప్రధాన కేంద్రాల్లో సంఘీభావ ప్రదర్శనలు చేపడతారు. 12 నుంచి 29వ తేదీ వరకు పంచాయతీ స్థాయి నిరసనలు, ప్రజలతో చర్చలు.. ఆ తర్వాత వార్డు స్థాయి ధర్నాలు ఉంటాయి. ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు రాష్ట్రాల అసెంబ్లీల వద్ద ఘెరావ్‌లు చేపడతారు. 16 నుంచి 25 వరకు జాతీయ స్థాయి నిరసనలో భాగంగా నాలుగు ప్రధాన ర్యాలీలుంటాయి'అని వారు వెల్లడించారు.

ప్రదర్శన విశేషాలను ప్రధాని మోదీకి వివరిస్తున్న అధికారులు

యుద్ధాల యుగం కాదు బుద్ధుడి యుగం

- ఘర్షణ జరిగే చోట కరుణ చూపాలి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- తథాగతుడి అవశేషాలు మన సాంస్కృతిక వారసత్వంలో భాగమని వ్యాఖ్య

న్యూఢిల్లీ: ఇది యుద్ధాల యుగం కాదని.. బుద్ధుడి యుగమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. మానవత్వాన్ని వ్యతిరేకించేవారిని ఓడించాలంటే శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఘర్షణ జరిగే చోట కరుణ చూపడం కావాలని తెలిపారు. ప్రాచీన బౌద్ధ అవశేషాల ప్రదర్శనను ప్రధానమంత్రి శనివారం ప్రారంభించారు. దక్షిణ ఢిల్లీలోని ఖిలా రాయ్ సాంస్కృతి కేంద్రంలో ఈ అరుదైన ప్రదర్శన ఏర్పాటైంది. ఇందులో బుద్ధుడికి, బౌద్ధ మతానికి ప్రత్యక్షంగా సంబంధం ఉన్న పవిత్ర రత్నాలు, అస్థికలను ప్రదర్శిస్తున్నారు. 127 ఏళ్ల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సిద్ధార్థనగర్ జిల్లాలోని పిపరాహ్వా గ్రామంలో తవ్వకాల్లో ఈ అవశేషాలు బయటపడ్డాయి. ఇవి కేవలం కళాకృతులు మాత్రమే కాదని.. ఘన చరిత్ర కలిగిన మన సాంస్కృతిక వారసత్వంలో ఒక ముఖ్యమైన భాగమని, మన నాగరికత నుంచి విడదీయలేని అంశమని ప్రధాని మోదీ చెప్పారు. మన దేశంలో లభ్యమైన పిపరాహ్వా అవశేషాలు కొంతకాలం విదేశాలను కూడా చుట్టివచ్చాయని తెలిపారు. వియత్నాం, థాయ్‌లాండ్, రష్యా తదితర దేశాల్లో ప్రజలు వీటిని దర్శించుకొని భక్తి ప్రపత్తులు చాటుకున్నారని వెల్లడించారు. ఇతర దేశాలతో మన సంబంధాలు కేవలం రాజకీయాలు, దౌత్యం, ఆర్థిక రంగానికే పరిమితం కాలేదని.. బలమైన భావోద్వేగ, విశ్వాస, ఆధ్యాత్మిక సంబంధాలు కూడా ఉన్నాయని, బుద్ధ భగవానుడు అందించిన వారసత్వమే అందుకు కారణమని వివరించారు.

ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోదీ

సారనాథ్ నా కర్మభూమి

బ్రిటిష్ వలస పాలన హయాంలో విదేశాలకు తరలిపోయిన పిపరాహ్వా అవశేషాలు 127 ఏళ్ల తర్వాత తమ ప్రభుత్వ కృషి వల్ల స్వదేశానికి చేరుకున్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇందులో గోద్రెజ్ గ్రూప్ కృషి సైతం ఉందన్నారు. గత ఏడాది మే నెలలో హాంకాంగ్‌లో వేలం వేస్తుండగా, తాము అడ్డుకున్నామని తెలిపారు. తథాగతుడి అవశేషాలను కాపాడుకోవడమే కాకుండా ఆయన ఆశయాలు, సంప్రదాయాలను సైతం ముందుకు తీసుకెళ్లడానికి మనం కట్టుబడి ఉన్నట్లు స్పష్టంచేశారు.

లక్ష మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రత్యేక శిక్షణ

ప్రకృతి వైపరీత్యాలకు తక్షణమే స్పందించేలా తర్ఫీదు

న్యూఢిల్లీ: దేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందించేలా లక్ష మంది నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) క్యాడెట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వత్స్ వెల్లడించారు. శిక్షణ పొందిన ఈ క్యాడెట్లను యువ ఆపద మిత్రలుగా పిలుస్తామని, వీరి వివరాలను నేషనల్ డేటా బేస్‌తో అనుసంధానం చేస్తామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సేవలు అవసరమొచ్చినా దేశ వ్యాప్తంగా వీరిని ఉపయోగించుకునేందుకు అవకాశముంటుందని వీరేంద్ర వివరించారు. అదేవిధంగా, డ్రోన్ వినియోగం, డ్రోన్లను అడ్డుకోవడం వంటి వాటిపైనా ఎంపిక చేసిన క్యాడెట్లకు తర్ఫీదు ఇచ్చేఆలోచన ఉందన్నారు. ఈ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకుగాను దేశ వ్యాప్తంగా నాలుగైదు ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేయనున్నామన్నారు. సైబర్ వారియర్లుగా మరో 10 వేల మంది క్యాడెట్లను తయారు చేసే యోచన సైతం ఉందన్నారు. సైబర్ రంగాన్ని ఆయుధం చేసుకుంటూ నేరగాళ్లు చెలరేగిపోతున్న వేళ దేశంలో డిజిటల్ భద్రతను కట్టుదిట్టం చేయడంలో వీరు సహకరించగలరని వివరించారు. మొట్టమొదటిసారిగా 2026 రిపబ్లిక్ డే పరేడ్‌లో ఎన్‌సీసీ కేడెట్ కంటింజెంట్ కమాండర్లు కత్తిని చేబూని కవాతులో పాల్గొంటారని వీరేంద్ర వత్స్ ప్రకటించారు.

సాక్షి
గుంటూరు

ఆదివారం । 4 । జనవరి । 2026

లక్ష్మీ చెన్నకేశవ స్వామి కల్యాణం

మాచర్ల: పాత ఊరులోని లక్ష్మీచెన్నకేశవ స్వామి నిత్య కల్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చుని స్వామి కల్యాణం జరిపించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1200, గరిష్ట ధర రూ.2500, మోడల్ ధర రూ.1700 వరకు పలికింది.

తిరుపతమ్మ తల్లి బుర్ర కథ

దాచేపల్లి : స్థానిక వీర్ల అంకమ్మతల్లి దేవాలయంలో లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, గోపయ్యస్వామి జీవిత చరిత్రను శుక్రవారం రాత్రి బుర్రకథగా వినిపించారు.

న్యూస్‌రీల్

ఫిబ్రవరి 7,8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలు

నరసరావుపేట: ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడు కోట ఖ్యాతి రాష్ట్రం నలుమూలలా వ్యాపించేలా ఫిబ్రవరి 7, 8 తేదీల్లో అట్టహాసంగా ఉత్సవాలు నిర్వహించనున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. కొండవీడు ఫెస్ట్ నిర్వహణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి, నోడల్ అధికారిగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణప్రియను నియమించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సాహపూరిత వాతావరణంలో ఫెస్ట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకుల సంఖ్యకు తగినవిధంగా ఫుడ్‌కోర్టులు, స్టాల్స్, తాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫిరంగిపురం, నాదెండ్ల, వంకాయలపాడుల నుంచి కొండవీడు కోటకు వచ్చే రహదారులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. గత ఉత్సవాలలో పర్యాటకులను ఆకర్షించిన హెలిరైడ్, బోటింగ్ వంటి వాటికి అదనంగా కార్యక్రమాలు రూపొందించాలని ఈవెంట్ మేనేజర్‌ను ఆదేశించారు. జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, డీఆర్‌ఓ ఏకా మురళి, ఆర్డీవో మధులత, దీపీఓ నాగేశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

జగత్ రక్షకుడుగా శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసంను పురస్కరించుకొని సత్తెనపల్లిలోని అలివేలు మంగ పద్మావతి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారిని 'జగత్ రక్షకుడు'గా అలంకరించి పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. శ్రీవారికి విశేష పౌర్ణమి పూజ, గరుడ పూజ చేసి శ్రీవారిని 'ఉత్తర దిశగా' ఊరేగించారు. గరుడ ప్రసాదంను ఆలయ ప్రధాన అర్చకులు చిత్రకవి శ్యాము ఆచార్యులు భక్తులకు అందించారు. ఆలయ ప్రాంగణంలో కోలాటం ఆడారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఆలయ కమిటీ బాధ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రమౌళీశ్వరస్వామి వారి ఉత్తర ద్వార దర్శనం



నకరికల్లు: శివ ముక్కోటిని పురస్కరించుకొని పల్నాడు జిల్లా నర్సింగపాడులోని శ్రీ మరకత లింగ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు పమిడిమర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు స్వామివారి ఉత్తరద్వార దర్శనం కల్పించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారిని ఉత్తరద్వారం గుండా దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

శాస్త్రోక్తంగా అమరేశ్వరునికి ఆరుద్రోత్సవం



అమరావతి: ప్రసిద్ధ శైవక్షేత్రమైన అమరావతిలో వేంచేసియున్న శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వరునికి శనివారం ఆరుద్రోత్సవం నిర్వహించారు. శనివారం వేకువజామున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్ర అన్నాభిషేకాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన అనంతరం దాతల సహకారంతో సుమారు నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని అన్నంగా వండి స్వామివారికి అభిషేకించారు. తొలుత అర్చకులు, వేద పండితులు వెంకటాద్రినాయుని మండపంలో మహాన్యాసం నిర్వహించి అనంతరం 11 అమృతాలతో ఏకదశ రుద్రాభిషేకం వండిన నాలుగు క్వింటాళ్ల అన్నంతో అభిషేకం చేశారు. బాలచాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం అభిషేకించిన అన్నాన్ని అన్నప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు. ప్రతి ఏడాదీ అన్నప్రసాద వితరణ సాయంత్రం మూడు గంటల వరకు జరిగేది ఈ ఏడాది రెండు గంటల లోపు అన్న ప్రసాద వితరణ ముగించటంతో పలువురు భక్తులు నిరాశతో వెనుదిరిగారు.

ఎన్టీఆర్ స్తుతి... పీవీకి దక్కని చోటు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ

చిన్నారుల నృత్య ప్రదర్శన

గుంటూరు నగరంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

సాక్షిప్రతినిధి,గుంటూరు/నగరంపాలెం:మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరు శ్రీసత్య సాయి స్పిరిచ్యువల్ సిటీలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు–2026 శనివారం ప్రారంభమయ్యాయి. పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సభలు జరిగాయి. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ విచ్చేసి భాష కేవలం భావ వ్యక్తీకరణకే కాదని, అది జీవన విధానమన్నారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశ్వయోగి విశ్వంజీ, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గోడా రఘురామ్, తానా మాజీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్, హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, తెలుగు మహాసభల ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్రరాజు, కొప్పరపు కవుల సాహితీపీఠం ప్రతినిధి మా శర్మ, మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ, వివిధ దేశాల నుంచి వచ్చిన తెలుగు ప్రముఖులు, భాషావేత్తలు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీని మరిచారు.

3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తిన నిర్వాహకులు, అతిథులు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా సేవలందించిన అచ్చ తెలుగువాడు పీవీ నరసింహారావును మరిచారు. సంస్కరణలను ప్రవేశపెట్టి, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన మేధావి, రాజ నీతిజ్ఞుడు పీవీ పేరును కనీసం తలచుకోకపోవడంతో సభకు వచ్చిన ఎంతో మంది ప్రముఖులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనాడు రామోజీరావు పేరుతో ఏకంగా ఒక స్టాల్ పెట్టడమే కాకుండా ఆయన విగ్రహాన్ని కూడా సభా ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. పత్రికాధిపతుల పేరుతో ప్రదర్శన శాలలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు బహుభాషాకోవిదుడు, తెలుగులో పలు రచనలు చేసి తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేసిన పీవీ నరసింహారావు పేరును ఎక్కడా ప్రస్తావించకపోవడం విచారకరం. ప్రపంచ తెలుగు మహాసభలకు గుర్తుగా రూపొందించిన వీడియోలోనూ ఆయన ప్రస్తావన లేకపోవడం పట్ల పలువురు పెదవి విరిచారు.

హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్, న్యాయమూర్తులు

పిల్లలకు తెలుగు భాష నేర్పించాలి : కంభంపాటి హరిబాబు

- ప్రతి ఒక్కరూ తెలుగులో గర్వంగా మాట్లాడాలని, పిల్లలకు తెలుగు భాష నేర్పించాలని ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. వివిధ రంగాల ప్రముఖులకు సాయంత్రం ఆంధ్రశ్రీ–పూర్ణకుంభ పురస్కారాల ప్రదానోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన హరిబాబు మాట్లాడుతూ సాహితీ కళలను ఆదరిస్తూ, తెలుగు సంస్కృతిని కాపాడాలన్నారు.
- విశ్వహిందీ పరిషత్ అధ్యక్షుడు (న్యూఢిల్లీ) డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ జిల్లాల వారీగా తెలుగు సాంస్కృతిక, కళలను కాపాడేందుకు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, ఎంపీ కె.గోపీనాథ్ (తమిళనాడు)లు ప్రసంగించారు.

నిరసన దీక్ష పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ నాయకులు

9న పీపీపీకి వ్యతిరేకంగా
సామూహిక దీక్ష

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తున్నట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పీపీపీకి వ్యతిరేకంగా విజయవాడలో ఈనెల 9న సామూహిక దీక్షను నిర్వహిస్తున్నామన్నారు. శనివారం గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో సామూహిక నిరసన దీక్ష పోస్టర్లు ఆవిష్కరించారు.

- డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేటు అంటేనే లాభాపేక్ష అని చెప్పారు. విద్యార్థులు, రోగులపై పీపీపీ భారాన్ని మోపుతోందన్నారు. ప్రభుత్వ రంగంలోనే విద్య, వైద్యం కోట్లాది మందికి ఉచితంగా మెరుగైన ఫలితాలు అందిస్తుందని తెలిపారు.
- మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అత్యధిక అసమానతలు ఉన్న సమాజంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ చేస్తే అసమానతలు మరింత పెరుగుతాయన్నారు. ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాలలు కొనసాగించాలని కోరారు.
- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పీపీపీ విధానాన్ని విరమిస్తున్నట్లు ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.
- దళిత బహుజ ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేటీకరణతో బలహీన పరిచే దిశగా నడుస్తుందన్నారు.
- ప్రొఫెసర్ డీ.ఏ.ఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పీపీపీ విధానం కొనసాగిస్తే రిజర్వేషన్‌లకు మంగళం పాడినట్లేనని చెప్పారు.
- అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజల వైద్య అవసరాలు నెరవేర్చేందుకు వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు.

సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్, ఎస్ఆర్ శంకరన్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు బత్తుల కోటేశ్వరరావు, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గం సాంబశివరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

రేపు నృసింహస్వామిని దర్శించుకోనున్న మారిషస్ దేశ అధ్యక్షులు

ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు

మంగళగిరి టౌన్: మారిషస్ దేశ అధ్యక్షులు ధరమ్ బీర్ గోకుల్ సోమవారం మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోనున్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. గుంటూరులోని ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన అనంతరం మంగళగిరిలోని స్వామివారిని ధరమ్‌బీర్ గోకుల్ దర్శించుకోనున్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉన్నతాధికారులు వాహనాలతో ట్రయల్ రన్ నిర్వహించారు. గుంటూరు నుంచి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు ట్రయల్ రన్ నిర్వహించి ఆలయంలో ఎక్కడెక్కడ ఏఏ ఏర్పాట్లు చేస్తున్నారో ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వనరులు పుష్కలం... ఆదాయం నిల్..

- అంజుమన్ సంస్థకు ఏడాదికి రూ.1.50 కోటికి పైనే ఆదాయం
- అద్దె బాకీలు రూ.40 లక్షలు పైనే..?
- అంజుమన్ స్కూల్‌కు ప్రతినెలా అయ్యే ఖర్చు సుమారు రూ.3 లక్షలు పైనే..
- చోద్యం చూస్తున్న సంస్థ కమిటీ, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్, మేనేజర్

గుంటూరు లాలాపేటలోని అంజుమన్-ఏ-ఇస్లామియా సంస్థ (ఫైల్)

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): ''పేరు గొప్ప ఊరు దిబ్బ' అనే చందంగా వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అంజుమన్–ఏ–ఇస్లామియా సంస్థ పరిస్థితి తయారైంది. ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్నా చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి. అంజుమన్–ఏ–ఇస్లామియా సంస్థ ద్వారా వచ్చే ఆదాయాన్ని అంజుమన్ స్కూల్‌కు, ముస్లిం సమాజం అభ్యున్నతికి, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు వంటి వాటికి వినియోగించాల్సి ఉంది. కానీ ప్రస్తుతం అంజుమన్ సంస్థకు వచ్చే ఆదాయం ఖాతాకు జమకాకపోవడంతో ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం లేదని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఆదాయ వనరులు ఇలా...

- షాపుల నుంచి ప్రతి నెలా సుమారు రూ.5.50 లక్షలు అద్దెలు వస్తాయి.
- అంజుమన్ షాది ఖానాలో ప్రతి నెలా సుమారుగా రూ.3.50 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది.
- భూములు కౌలుకు ఇవ్వడం ద్వారా ప్రతి ఏడాది సుమారు రూ.5లక్షలకు పైగా ఆదాయం వస్తుంది.
- గుంటూరు నగరపాలెంలో ఉన్న ఈద్గా స్థలాన్ని ఓ ప్రైవేట్ కారు బజార్‌కి అద్దెకు ఇవ్వడంతో ఏడాదికి సుమారుగా రూ.11 లక్షల వరకు ఆదాయం వస్తుంది. మొత్తంగా

అంజుమన్–ఏ–ఇస్లామియా సంస్థకు ఏడాదికి సుమారుగా రూ.1.50 కోటి పైగానే ఆదాయం వస్తుంది. పొన్నూరు రోడ్డులోని అంజుమన్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు, పలు అవసరాలకు ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షల వరకు ఖర్చు అవుతుంది.

పట్టించుకోని కమిటీ

అంజుమన్ సంస్థకు కమిటీతోపాటు మేనేజర్ పనిచేస్తున్నారు. మేనేజర్ ప్రతి నెలా అద్దెలు వసూలు చేయాల్సి ఉండగా ఆయన తన సొంత పనులు చేసుకుంటున్నారే తప్ప సంస్థ గురించి పట్టించుకోవడం లేదని ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. పలువురు వ్యాపారస్తుల నుంచి సుమారు రూ.40 లక్షలకు పైగా అద్దె బాకీలు ఉండటం గమనార్హం. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ స్థానికంగా ముస్లిం పెద్దలకు అందుబాటులో ఉండరని కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయరని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి.

నమాజ్‌కు వచ్చే వారికి ఇక్కట్లు

లాలాపేట, పట్నంబజారు ప్రాంతంలో అత్యధికంగా ముస్లింలు నివసిస్తుంటారు. వీరు ఐదు పూటల నమాజ్ చేసుకునేందుకు అంజుమన్ మసీదుకు వస్తుంటారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నూతన కమిటీ అధ్యక్షుడుగా తూర్పు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు. కమిటీ ఏర్పడిన కొద్ది కాలానికే మసీదులో వజూ ఖానా (కాళ్లు, చేతులు కడిగే ప్రదేశం)ను తొలిగించారు. వక్ఫ్ బోర్డు అనుమంతి లేకుండానే ఆ ప్రదేశంలో కొత్త దుకాణాల నిర్మాణం చేపట్టారు. నమాజ్ చేసుకునేందుకు వచ్చే వారికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ముస్లిం సంఘాలు ప్రశ్నించగా సంస్థకు ఆదాయం వచ్చేందుకు ఈ దుకాణాలు నిర్మిస్తున్నట్లు కమిటీ పేర్కొంది.

అంజుమన్ సంస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదు...

అంజుమన –ఏ–ఇస్లామియా సంస్థకు వచ్చే ఆదాయాన్ని ఎవరికి వారు దోచుకుంటున్నారు. బాకీలను వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహించే వారితోపాటు సంస్థ ఆదాయాన్ని దోచుకునే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనికి సంస్థ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్యే నసీర్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంది. అంజుమన్ సంస్థకు వచ్చే ఆదాయం ఎంత, బ్యాంక్‌లో ఎంత బ్యాలెన్స్ ఉంది, ఏవిధంగా వినియోగిస్తున్నారు, సంస్థ కమిటీ సభ్యులు, వక్ఫ్ అధికారులు బహిరంగంగా తెలియజేయాలి. లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడబోం.

– షేక్.గులాం రసూల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

భక్తిశ్రద్ధలతో శివముక్కోటి

మల్లేశ్వరస్వామికి అన్నాభిషేకం

పెదకాకానిలో మల్లేశ్వరస్వామికి మహా రుద్రాభిషేకం

పెదకాకాని: స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తిశ్రద్ధలతో ఆరుద్రోత్సవం నిర్వహించారు. స్వామివారికి విశేష ద్రవ్యాలతో మహన్యాసపూర్వక మహా రుద్రాభిషకం చేశారు. అర్చకస్వాములు 108 కిలోల అన్నంతో అన్నసూక్త పూర్వక అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్వర స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. తొలుత శివముక్కోటి సందర్భంగా తెల్లవారు జామున ఉత్తరద్వారంలో భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా పూల అలంకణ చేసిన వాహనంపై భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం నిర్వహించారు.

ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-3 పనులకు శంకుస్థాపన

గుంటూరు రూరల్: మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ నిర్మాణ పనులకు శనివారం శిల్పారామం జంక్షన్ వద్ద కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణలు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), స్థానిక ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నసీర్, గల్లా మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి శంకుస్థాపన చేశారు. శిల్పారామం జంక్షన్ నుంచి పేరేచర్ల వరకు రూ.48 కోట్లతో మూడో దశ నిర్మాణం చేయనున్న విషయం విదితమే. అదే విధంగా నగర పాలక సంస్థ పరిధిలోని 41, 46, 47, 48 డివిజన్ల పరిధిలో రూ.69.59 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

క్లుప్తంగా

ఐదుగురికి జైలు శిక్ష

గుంటూరు లీగల్: నగరంలో గత ఏడాది డిసెంబరు 31న ఈస్ట్, వెస్ట్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రైవ్‌లో 15 మంది మద్యం తాగినట్లు నిర్ధారించారు. వీరిలో పది మందికి జరిమానా విధించి, మిగిలిన ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. వీరిలో కారు డ్రైవర్లు నలుగురు, బైక్ నడుపుతున్న ఒకరు ఉన్నారు. వీరు అధికంగా మద్యం తాగినట్లు ఉండటంతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ విచారణ తర్వాత ఐదుగురికి వారం రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

శిల్పాలు, పత్రాలను పరిరక్షించుకోవాలి

ఘనంగా ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు ప్రారంభం

పుస్తకావిష్కరణలో మండలి బుద్ధప్రసాద్ తదితరులు

పెదకాకాని: ఒక జాతి గొప్పతనం ఆ జాతి చరిత్రపై ఆధారపడి ఉంటుందని అవనిగడ్డ శాసనసభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. చరిత్ర సాక్ష్యాలైన శాసనాలు, శిల్పాలు, పత్రాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. గుంటూరు జిల్లా నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయంలో రెండురోజులపాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలను శనివారం మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర విభజన ద్వారా మన చరిత్ర చాలా నష్టపోయిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రకు సంబంధించి తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న పురావస్తు వస్తువులు, శిల్పాలు, శాసనాలు, నాణేలు, తాళపత్ర గ్రంథాలు, రాత ప్రతులను మనం ఇప్పటికీ పూర్తి స్థాయిలో తెచ్చుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరులో నిర్వహించిన 47వ వార్షిక సమావేశాలలో సమర్పించిన పరిశోధనా పత్రాల సంపుటిని హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ, అధ్యక్షులు బి.కేశవనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డిలతో కలిసి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సమావేశాలకు హాజరైన 150 మంది చరిత్ర పరిశోధకులు ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాల చరిత్ర విభాగాల కీలక ఉపన్యాసాలు, చారిత్రక రచనా విధానం స్థానిక చరిత్ర విభాగాలపై పరిశోధనా పత్రాలను ఆచార్య పి.సి. వెంకటసుబ్బయ్య, ఈఎస్ఎం ప్రసాద్, కె.గంగయ్య, బెల్లంకొండ రమేష్ చంద్రబాబు అధ్యక్షతన అందించారు.

- కేంద్ర విశ్వవిద్యాలయం హైదరాబాద్ హిస్టరీ అధ్యాపకురాలు ప్రొఫెసర్ అలోకా పరాశర్ శేస్ 6 నుంచి 14వ శతాబ్దంలో జరిగిన గ్రామీణ సామాజిక, ఆర్థిక పరిణామాల గురించి మామిడిపూడి వెంకట రంగయ్య 22వ స్మారక ఉపన్యాసంతో తొలిరోజు సమావేశాలు ముగించారు. ఈ సందర్భంగా ఈశ్వర వరప్రసాద్ పరిషత్తు సహకారంతో కోకా విజయలక్ష్మి నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన తెలుగు ప్రశస్తి నృత్య రూపకం విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, హిస్టరీ కాంగ్రెస్ పూర్వ అధ్యక్షులు ఆచార్య ఏఆర్ రెడ్డి, వీవీఐటీయూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

10న ఆర్‌ఎంపీ, పీఎంపీల రాష్ట్ర మహాసభ

ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్‌ఎంపీ, పీఎంపీ డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజి

నాదెండ్ల: గుంటూరులో ఈ నెల 10న నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్‌ఎంపీ, పీఎంపీల నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు షేక్ బాజి శనివారం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు ఫెడరేషన్లతో సంయుక్తంగా ఏర్పడిన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభ జరుగుతుందన్నారు. ఏటుకూరు రోడ్డులోని ఆదిత్య హోటల్ ప్రాంగణంలో జరిగే సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ప్రాథమిక వైద్యానికి గుర్తింపు కోసం నలబై ఏళ్ల పైబడి చేస్తున్న పోరాటం సాఫల్యం అయ్యేరోజు ఆసన్నమైందన్నారు. మహాసభకు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులను ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎమ్మెల్సీ, జేఏసీ గౌరవ అధ్యక్షుడు డీటీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు, ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని మూడు వేల మందికి పైగా ఆర్‌ఎంపీ, పీఎంపీలు హాజరవుతారన్నారు.

విద్యుత్ చౌర్యం నివారణకు చర్యలు తీసుకోవాలి

విద్యుత్ విజిలెన్స్ ఎస్ఈ మూర్తి

మాట్లాడుతున్న కేవీఎల్ఎన్ మూర్తి

కొరిటెపాడు(గుంటూరు): సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (సీపీడీసీఎల్) పరిధిలో విద్యుత్ చౌర్యం అరికట్టేందుకు ప్రజలను చైతన్య పరిచాలని విద్యుత్ విజిలెన్స్ పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎల్ఎన్ మూర్తి సూచించారు. స్థానిక సంగడిగుంట విద్యుత్ భవన్‌లో విజిలెన్స్ ఇంజినీరింగ్ అధికారులతో శనివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమన్నారు. గత ఏడాది 9,064 కేసులు నమోదు చేసి రూ.21.45 కోట్లు అపరాధ రుసుము విధించామని చెప్పారు. విద్యుత్ చౌర్యం అరికట్టడానికి గుంటూరు జిల్లా ఈఈ కరీమ్–94408 12263, పల్నాడు జిల్లా ఈఈ సుందరబాబు – 94910 66757, బాపట్ల జిల్లా ఈఈ భాస్కరరావు – 77804 56319లను సంప్రదించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి చౌర్యం వల్ల గండిపడకుండా చూడాలని కోరారు.

హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

తలపడుతున్న క్రీడాకారులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ప్రారంభించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన 128 విశ్వవిద్యాయాల జట్లు పాల్గొంటున్నట్లు చెప్పారు. సుమారు 896 మంది క్రీడాకారులు తలపడనున్నట్లు తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారథి వర్మ మాట్లాడుతూ జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు పోటీలు జరుగనున్నాయని తెలిపారు. యువత క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక శక్తిని పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరి కిషోర్ మాట్లాడుతూ తమ వర్సిటీలో క్రీడాకారులకు ఫీజు రాయితీతోపాటు పలు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ జాయింట్ సెక్రటరీ పున్నయ్య చౌదరి, ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె. కోటేశ్వరరావు, వర్సిటీ ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్‌రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తొలి రౌండ్‌లో 60 జట్లు విజయం

పోటీల వివరాలను వర్సిటీ సౌత్‌జోన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరికిషోర్ వెల్లడించారు. తొలిరోజు మొదటి రౌండ్‌లో మొత్తం 128 జట్లు పోటీ పడగా 60 జట్లు గెలుపొందగా, 4 పోటీల ఫలితాలు డ్రాగా ముగిసినట్లు తెలిపారు. ఏపీకి చెందిన శ్రీకృష్ణ దేవరాయలు యూనివర్శిటీపై తమిళనాడుకు చెందిన భారతీయార్ యూనివర్సిటీ జట్టు విజయం సాధించిందని, తమిళనాడుకు చెందిన తిరువళ్లువర్ యూనివర్సిటీపై హైదరాబాద్‌కు చెందిన జేఎన్‌టీయూ వర్సిటీ జట్టు గెలిచిందని పేర్కొన్నారు. ఆదివారం రెండో రౌండ్ పోటీలు ఉంటాయని వివరించారు.

డబ్బుల కోసం బాలుడి ఒత్తిడి

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

తెనాలి రూరల్: కొత్త సంవత్సరం వేడుకలకు డబ్బులివ్వాలని బాలికపై బాలుడు ఒత్తిడి తీసుకురావడంతో ఎలుకల మందు తిని ఆమె ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసుల కథనం మేరకు... గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన బాలిక తొమ్మిదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలుడితో ఇన్‌స్ట్రాగామ్‌లో పరిచయమైంది. బాలుడి ఖర్చులకు అప్పుడప్పుడు విద్యార్థిని డబ్బులు ఇస్తుండేది. ఈ క్రమంలో గత నెల 31వ తేదీన తనకు రూ. రెండున్నర వేలు కావాలంటూ బాలుడు ఒత్తిడి తీసుకువచ్చాడు. తన వద్ద లేవని, రూ. వెయ్యి ఇవ్వగలనని బాలిక చెప్పింది. తాను చదువు మానేస్తానని, టీసీ తీసుకుని వెళ్లిపోతానంటూ బాలుడు ఒత్తిడి చేశాడు. దీంతో బాలిక ఎలుకల మందు తిని ఈ విషయాన్ని ఇన్‌స్ట్రాగామ్‌లో పోస్ట్ చేసింది. గమనించిన కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలించారు. వైద్యశాల నుంచి వచ్చిన సమాచారం మేరకు త్రీ టౌన్ పోలీసులు శనివారం పోక్సో కేసు నమోదు చేశారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

చిలకలూరిపేటటౌన్: భార్యపై అనుమానంతో రోకలి బండతో దాడి చేసి, ఆమె మరణానికి కారణమైన నిందితుడిని చిలకలూరిపేట రూరల్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈమేరకు చిలకలూరిపేట రూరల్ సీఐ కార్యాలయంలో మీడియా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ బి.సుబ్బానాయుడు వివరాలు వెల్లడించారు.. వేలూరు గ్రామానికి చెందిన అల్లడి సల్మాన్‌రాజు తన భార్య పుష్పపై అనుమానం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 29వ తేదీ అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తలపై రోకలి బండతో దాడి చేశాడు. తీవ్ర రక్తగాయాలతో ఆస్పత్రి పాలైన పుష్ప చికిత్స పొందుతూ డిసెంబర్ 30వ తేదీన మృతి చెందింది. మృతురాలి తల్లి మంచాల సారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం అరెస్టు చేసి కోర్టు హాజరుపరచగా రిమాండ్ విధించారు. ప్రెస్‌మీట్‌లో రూరల్ ఎస్ఐ జి.అనిల్‌కుమార్, లేఖా ప్రియాంక సిబ్బంది పాల్గొన్నారు.

గంటల వ్యవధిలో దంపతులు మృతి

భౌతికకాయాల వద్ద నివాళులు అర్పిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

షేక్ సిద్ధా సాహెబ్, సైదాబీ (ఫైల్)

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని పెనుమాక గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులు అయిన భార్యభర్తలు గంటల వ్యవధిలో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పెనుమాక పార్టీ అధ్యక్షుడు మేకా శివారెడ్డిలు నాయకులతో కలిసి వెళ్లి వారి భౌతికకాయాలకు నివాళులర్పించారు. వివరాలు.. పెనుమాకకు చెందిన షేక్ సిద్ధా సాహెబ్ (70), భార్య షేక్ సైదాబి (65) దంపతులు. గురువారం రాత్రి భార్య కాలు జారి కిందపడింది. ఆమెను ఇంట్లోకి తీసుకువచ్చి సపర్యలు చేసిన భర్త ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందారు. ఆరు గంటల వ్యవధిలో భార్య కూడా మృతి చెందింది. వాకి కుమారుడు మస్తాన్ వలి అంత్యక్రియలు నిర్వహించారు. దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి అంటే దంపతలుకు ఎంతో అభిమానమని గుర్తుచేసుకున్నారు. ప్రతి సంవత్సరం వైఎస్సార్‌కు నివాళులర్పిస్తారని, అలాంటి అభిమానులు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పచ్చల విజయకుమార్, మేకా దామేష్‌రెడ్డి, భుజంగరావు, మేకా అంజిరెడ్డి, అల్లూ శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే సుభాని, బషీర్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించాలి

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని 104 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల సురేష్ కుమార్ అన్నారు. శనివారం వైద్యరంగ ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ పీహెచ్‌సీ సెంటర్‌ల వద్ద డిమాండ్స్‌తో కూడిన పోస్టర్లు అంటించి యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ అరకొర వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని, అరబిందో నుంచి రావాల్సిన బకాయిలు గ్రాడ్యుయేటీ, ఎర్న్ లీవ్‌ల డబ్బులు నేటికీ చెల్లించకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు ఏడుకొండలు, సాయిరాం, బాలకృష్ణ, హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
ఏలూరు రోడ్డు బ్రాంచ్, డోర్ నెం. 29-5-21, చెరుకుపల్లి వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520002

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(Appendix IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)
...
ఖాళీ నివాస స్థలంలోని 39 చ॥గజాలు లేదా 32.60 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దిష్ట ఉమ్మడి హక్కులతో స్టిల్ట్, జి+4 అంతస్తుల "పెనుగంటీస్ సింగ్రిల్లా" పేరుతో గల అపార్ట్‌మెంట్‌లోని క్రింది అంతస్తు 1000 చ॥అ॥లు (కామన్ మిడిల్ సైజ్ పార్కింగ్ ఏరియా)తో సహా బి-షెడ్యూల్‌లో గల ఫ్లాట్ నెం.112 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై మరియు రోడ్డు, దక్షిణం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.111 మధ్యగల ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
తేది : 02-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
ఇంకొల్లు బ్రాంచ్, పర్చూరు రోడ్డు, వార్డు నెం 8, ఇంకొల్లు, బాపట్ల జిల్లా.-523167, ఫోన్ నెం. 08594 - 244224, 9550040563 & ఇ-మెయిల్: Ubin0802328@Unionbankofindia.bank
ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI ACT, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
డిమాండ్ నోటీసు
...
తేది : 29.10.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : ఇంకొల్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2272003, Email: LAKSHM@bankofbaroda.bank.in
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
...
రిజర్వు ధర: రూ.48,45,420/- ధరావతు: రూ.4,84,542/- బిడ్ పెంపుదల: రూ.20,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 21-01-2026, మ॥ 2.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు
...
తేది: 02-01-2026, ప్రదేశము: గుంటూరు చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE
■గుంటూరు బుడంపాడులో 1074Sft 2BHK న్యూ ఫ్లాట్ 42ల & 1000Sft న్యూ ఫ్లాట్ 22ల & కంతేరు CRDA గ 23వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 9966960009
■జిల్లా కేంద్రం నరసరావుపేటలో బైపాస్ రోడ్డుకు దగ్గరగా ఇంటి స్థలాలు లభించును. ఫోన్ : 7386948543

COMMERCIAL
■గుంటూరు మెయిన్ సెంటర్లో ప్రీమియం కమర్షియల్ ఫ్లోర్ అమ్మకానికి కలదు. సెల్ : 9440509770

HOUSE FOR SALE
■తెనాలి అమరావతి ఫ్లాట్స్‌లో 168 చ.గ. నార్త్‌ఫేస్ G+2 ఇండిపెండెంట్ ఫ్లాట్ L.I.g A/40 అమ్మకం. 9885055646, 8309706440

LAND FOR SALE
■రేపల్లె ABR GOVT డిగ్రీ కాలేజి వద్ద బాల విద్యా నికేతన్ బజారులో తూర్పు ఫేస్ 311చ.గ. స్థలం అమ్మకం నోబ్రోకర్స్. 9848478498

LAND WANTED
■Buying Land - Wanted 1 Acre to 100 Acre Land. Contact :8754809650

OLD BUILDINGS
■కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367, 9966433122
■పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE
■గుంటూరు చుట్టుగుంట కృష్ణబాబు కాలనీలో ఇళ్ళ మధ్యలో 350వదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్ర॥ 7889150411
■అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5లక్షలు సంప్ర॥ 9515520741
■గుంటూరు; సిటీ పరిధిలో 1250, 1380, 3000 చ॥ గజాల తూర్పు ఫేస్ ఫ్లాట్స్ సేల్. గోరంట్ల, అడిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 14,000. సంప్ర॥ 8790894569

■గుంటూరు కార్పొరేషన్ లిమిట్స్‌కి, అమరావతి ORR Ki 1km దూరంలో CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అతి తక్కువ ధరకే కలవు. సంక్రాంతి, ప్రీ లాంచింగ్ ఆఫర్ 200గజాలు 20లక్షలు మాత్రమే. 80% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 8877668869, 9949575888
■Hyd హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, కుంట్లూర్ మెట్టు బాటసింగారం శ్రీమిత్ర జనచైతన్య వెంచర్స్ ఫ్లాట్ కొన. 9553973999, 6303049720

TOLET
■గుంటూరు సంగడిగుంట మంత్రివారి వీధిలో కొత్తగా నిర్మించిన 2 బెడ్ రూమ్ హౌస్ 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ అద్దెకు కలదు. సంప్ర॥ 9885743910

SERVICES
BUSINESS OFFER
■వ్యాపార భాగస్వాములు కావాలి. తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85959 24917.

GOLD FINANCE
■Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED
■Wanted B or D Pharmacy Candidates to work in a pharmacy Guntur City, pci registration mandatory. 6300975241
■Montessori School, Gnt. Wanted Qualified Primary Teachers, P.E.T, Receptionist మరియు వాచ్ మాన్ ఫ్యామిలీ కావలెను. 8121400100
■డయాగ్నస్టిక్ డిస్ట్రిబ్యూటర్ దగ్గర పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సిటీలోని వారు మాత్రమే. ✆7013786366
■గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ఏఎన్ఎం, జీఎన్ఎం నర్సులు, కాంపౌండర్లు, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఫార్మ్-డి, న్యూటిషన్ చదివిన వారు కావలెను. 9573399265
■శ్రీ శాంతి హోమ్‌కేర్ తెనాలి, గుంటూరు, రేపల్లె, నందు పనిచేయుటకు ఆయాలు కేర్ టేకర్స్, నర్సులు(M/F) కావలెను. 7995123705, 7893145549

■DTDC, FLIPKART డెలివరి బాయ్స్ కావలెను. వేమూరు మండలంలో వర్క్ చేయుటకు 2 వీలర్ గల యువకులు సంప్ర॥ 9533399365
■గుంటూరు హాస్పిటల్‌లో స్టాఫ్ కావలెను. లేడి రిసెప్షనిస్ట్ లోకల్-2,ANM,GNM నర్సింగ్ M/F-2 10th క్లాస్ పాస్ అయిన బాయ్స్ లోకల్‌వారు-2, ఆయాలు లోకల్‌వారు-2. ✆ 73868 17172
■ఫ్రీ కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, MS ఆఫీస్ కోర్సు 3నెలల శిక్షణఇచ్చి జాబ్ చూపబడును. ఫ్రీ భోజనం & హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ. వ:18-20 సం॥లోపు ✆ 9133444985 / 89
■రామకృష్ణ ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లు సేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ✆ 90631 72246, 96525 31847
■గాయత్రి ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లుసేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు ✆ 92907 95581, 72071 37329
■విశ్వశాంతి ట్రస్ట్, VJA. సేవ/డ్యూటీ చేయుటకు టెలికాలర్స్, వాలంటీర్స్, అన్ని రకాల స్టాఫ్ కావలెను. భో+వ+జీతము. 9491821122, 9949021122
■ఇంటిపని, ఆవులు, గేదెలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకట & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. 98481 32048
■డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW) వాచ్‌మెన్స్ కావలెను. కొత్తవారికి కూడా ప్రాధాన్యత.అహల్యా నర్సింగ్‌హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459
■ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వారికి విజయవాడ, గుంటూరు జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు (M/F) అభ్యర్థులు కావలెను. అర్హత: 10th to Any Degree. జీతం: అర్హత అనుభవమును బట్టి 16 వేల నుండి 35 వేల వరకు. సంప్ర: 9394 66 77 88
■టైటానిక్ శారీస్ + రెడిమేడ్స్ షోరూం నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (M/F)(P/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+కమిషన్ కలదు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 08632210927
■గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM అనుభవం కలిగిన M/F నర్సింగ్ స్టాఫ్ కావలెను. రూమ్ సౌకర్యం, 10th, బాయ్స్ కావలెను. సంప్ర॥ 9963287870
■పెదకాకాని దగ్గర శంకర్ కంటి ఆసుపత్రి ప్రక్కన కన్‌స్ట్రక్షన్ సైట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (5 గురు) కావలెను. జీ: 14 వేలు, 12 గం॥ డ్యూటీ ✆ 93911 11702

■గుంటూరు లక్ష్మీపురం నందు ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను. గుంటూరు టూటౌన్ వారికి ప్రాధాన్యత. ✆ 8500808778
■Best Money Gold సంస్థ నందు పనిచేయుటకు డిజిటల్ మార్కెటింగ్, లాయర్, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ కావలెను. సెల్ : 6384002617
■తుమ్మల పాలెం ప్రముఖ కంపెనీలోకి మేల్ సెక్యూరిటీ గార్డ్స్&ASO కావలెను .మంచి జీతం PF/ESI Q:10th,ఇంటర్ 26రో 8గం॥ వ.48లోపు 9441853786
■గుంటూరు మంగళగిరి రోడ్‌లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీ వారి గుంటూరు, చినకొండ్రుపాడు, మరియు చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలోని మా బ్రాంచెస్ నందు పనిచేయుటకు MSఆఫీస్‌లో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌చార్జ్, IT Admin/IT మేనేజర్, HR డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి మంచి జీతం ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో pashr.recruit@gmail.comకు పంపగలరు.
■AVR ఏజెన్సీస్ వారికి వెహికల్, గృహ రుణాలు ఇన్సూరెన్స్ కొరకు ఎగ్జిక్యూటివ్‌లు గుంటూరు, నరసరావుపేట, పిడుగురాళ్లకు కావలెను. ✆ 96032 55415.
■యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అకౌంటెంట్ 2 సం॥ అనుభవం కలిగి హిందీ మాట్లాడే (స్త్రీ) కావలెను. జీతం 25,000/-, టైమింగ్ 9.30 AM to 8 PM, అడ్రస్ : అరండల్‌పేట 3/3, గుంటూరు-02. సంప్ర॥ 77028 34555
■త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18K-20K.Ph: 9640400073, 9160900024

గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన తనయ

తాడేపల్లి రూరల్: కన్న కూతురు తన తండ్రికి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించింది. వివరాల్లోకి వెళితే.. తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ (కొత్తూరు)లో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి బుర్రముక్కు పోతురాజు రెడ్డి (63) అనారోగ్యంతో మృతి చెందాడు. పోతురాజు రెడ్డికి కుమారులు లేకపోవడం, తమ్ముడు సైతం దివ్యాంగుడు కావడంతో కుమార్తె పద్మ ముందుకు వచ్చి అంత్యక్రియలను శాస్త్రబద్ధంగా పూర్తి చేసింది. వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) పోతురాజు నివాసానికి వెళ్లి ఆయనకు నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివాభిషేక మహోత్సవం

దుగ్గిరాల: దుగ్గిరాల రథశాల వద్ద ఏర్పాటు చేసిన మండపంపై శనివారం ఉదయం 8 గంటలకు భక్త జనసందోహం నడుమ శివాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నీరు, పాలు, తేనేతో ప్రత్యేక అభిషేకాన్ని శివలింగానికి అభిషేకించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేకాన్ని తిలకించారు.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌లో 46 ఫిర్యాదులు

తాడికొండ: ఏపీ సీఆర్డీ వారంతపు గ్రీవెన్స్‌లో భాగంగా శనివారం తుళ్ళూరు మండలం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. గ్రీవెన్స్‌లో మొత్తం 46 ఫిర్యాదులు అందగా వీటిలో భూసంబంధిత సమస్యలు – 43, కార్యాలయ నిర్వహణ – 1, సామాజిక అభివృద్ధి – 1, సామాజిక అభివృద్ధి (ఇంజినీరింగ్) – 1, ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

విశాఖకు తరలిన కార్మికులు

మంగళగిరి టౌన్: విశాఖపట్నంలో జరుగుతున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు మంగళగిరి నుంచి శనివారం కార్మికులు తరలి వెళ్లారు. స్థానిక సీఐటీయూ నాయకులు కార్మికులు వెళుతున్న బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడిని తీవ్రతరం చేసిందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తోందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయులు ఎస్ఎస్ చెంగయ్య, బాలాజీ, ఐద్వా నాయకురాలు కోటేశ్వరి, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

తెనాలిఅర్బన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అత్తోట వరప్రసాద్ ఆధ్వర్యంలో 40వ వార్డులో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు శనివారం సాయంత్రం మున్సిపల్ వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ తన వార్డులో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికులు 8 మందికి వీటిని పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అత్తోట సురేష్‌బాబు, అత్తోట శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తెనాలిటౌన్: రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న రైతు సంఘం సేవలు అభినందనీయమని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ అన్నారు. రూరల్ మండలం నందివెలుగు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. తహసీల్దార్ పాల్గొని ఆవిష్కరించారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న రైతు సంఘాల నాయకులు నిజమైన రైతు పక్షపాతులని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, సర్పంచ్ ధూళ్ళిపాళ్ళ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బి.హేమకుమారి, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రిబాయి పూలే

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మంగళగిరి టౌన్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళగిరి నగరంలో సావిత్రి జయంతి వేడుకలను శనివారం ఆయా కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె జీవిత చరిత్రను వివరించారు.

నిర్మల ఫార్మసీ కళాశాలలో..

మంగళగిరి మండలం ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను మహిళా విద్యకు అందించిన ప్రాధాన్యతను ప్రతిబింబించేలా నాటక రూపంలో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ పాముల రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం కార్యాలయంలో...

మంగళగిరి పట్టణంలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ నాయకులు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వేసిన మహిళా విద్య పునాదులే నేటి మహిళా సమాజ పురోగతికి మార్గదర్శకమన్నారు. బీసీ సంఘ నాయకులు పారేపల్లి మహేష్, డోకిపర్తి శ్రీనివాస రావు, కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వడ్డెర సంఘం కార్యాలయంలో..

మంగళగిరిలోని రాష్ట్ర వడ్డెర యువ చైతన్య రాష్ట్ర కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు కుంచాల కృష్ణకిషోర్ మాట్లాడుతూ కుల, పురుషాధిపత్య వ్యవస్థలకు వ్యతిరేకంగా తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలసి దళిత, బహుజనుల విముక్తికోసం, మూఢ నమ్మకాలు, అంటరానితనానికి వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ ఉద్యమాన్ని నడిపిన ధన్యజీవి అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గోపి, దుర్గారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీ కళాశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపక బృందం, విద్యార్థులు

బీసీ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి

సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న షేక్ సుభాని, నాయకులు

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

దుగ్గిరాల: సాంఘిక సమానత్వం, స్త్రీ విద్య కోసం అలుపెరగని పొరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శనివారం దుగ్గిరాల జెండా చెట్టు సెంటర్ వద్ద సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. షేక్ సుభాని మాట్లాడుతూ దేశంలో శూద్రులకు విద్యను నిరాకరిస్తున్న సమయంలో, మహిళలకు విద్య అందుబాటులోలేని కాలంలో సావిత్రి బాయి పూలే ఆమె భర్త మహాత్మ జ్యోతి రావు పూలే సహకారంతో విద్యనభ్యసించి దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా రాణించారని, సమాజం ముందుకు నడవాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి బాలికా విద్య, మహిళా అభ్యున్నతి, సామాజిక న్యాయం, బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా జ్యోతి రావు పూలేతో కలిసి పోరాడిన వీరవనిత సావీత్రి బాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో షేక్ జానీ, మహబూబ్ సుభాని, షేక్ జిలానీ, షేక్ మహబూబ్, షేక్ సైదా, పఠాన్ మస్తాన్ వలి, కాకా వేంకటేశ్వర రావు, బులుసుపాటి యేల్లేశ్వర రావు, చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

- జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్.శోభాదేవి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే బాలికా విద్యకు, స్త్రీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తొలుత పాఠశాల ఆవరణంలో ఉన్న సావిత్రి బాయి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా కిశోర బాలికల గ్రూప్ ఆధ్వర్యంలో..

పెనుమాకలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్, పెనుమాక గ్రామంలో మదర్ థెరిస్సా కిశోర బాలికల గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో భాతరదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సభ్యులు అత్తోట పోతురాజు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడిచి కుల, మత, లింగ భేదాలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని అన్నారు. సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. స్త్రీ అభ్యున్నతి కోసం పోరాడిన సంఘ సంస్కర్త, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెపర్డ్ సిబ్బంది, మదర్ థెరిస్సా కిశోర బాలల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

దుగ్గిరాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

దుగ్గిరాల: దుగ్గిరాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. శనివారం మండల కేంద్రంలోని దుగ్గిరాల డా. కె.ఆర్.ఎం. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎంపీపీ షేక్ జబీన్, గ్రామ సర్పంచ్ బాణావత్ కుషీబాయి కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు. ఎంపీపీ జబీన్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని, యువత ఉత్సాహంగా పాల్గొని క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షురాలు కె.శ్రీఅనిత, మండల సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో విడత రీ సర్వే పనులు ప్రారంభం

- రైతులు తమ భూ పత్రాలు అధికారులకు అందజేసి సహకరించాలి
- తాడికొండ తహసీల్దార్ మెహర్ కుమార్

తాడికొండ: తాడికొండ మండలంలో 4వ విడత రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా ఐదు గ్రామాల్లో రీ సర్వేను ప్రారంభించినట్లు తాడికొండ తహసీల్దార్ మెహర్ కుమార్ తెలిపారు. రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా మండల పరిధిలోని పాములపాడు, బేజాత్పురం, బండారుపల్లి, దామరపల్లి, లాం గ్రామాల్లో 8 బృందాలతో రీ సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని రైతులు అధికారులకు తమ భూ హక్కు పత్రాలను చూపించి సహకరించాలని ఆయన సూచించారు. ఆర్ఐ సాంశివరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన

నిర్మాణంలో ఉన్న ప్రధాన కార్యదర్శులు, నాయ్యమూర్తులు, మంత్రుల బంగ్లాల పరిశీలన

తాడికొండ: రాజధాని ప్రాంతంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ శనివారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ప్రధాన కార్యదర్శులు, మంత్రులు, న్యాయమూర్తుల, బంగ్లాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న ఈ భవనాలను పూర్తిచేసి ఏప్రిల్‌లో అప్పగిస్తామన్నారు. రాజధాని ప్రాంతంలో 4026 భవనాలు, ఫ్లాట్‌లు కడుతున్నామని, ఇందులో 186 బంగళాలు కాగా ఇవి కాకుండా 3850 అపార్ట్‌మెంట్ మోడల్‌లో నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా రావడంతో వర్షాలు తగ్గిన తర్వాత అన్ని పనులు చేపట్టడం వలన పనులు కొంత ఆలస్యం అయ్యాయన్నారు. మంత్రుల బంగళాలు చాలావరకు పూర్తి కాగా జడ్జి బంగళాలలో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుది దశకు చేరాయన్నారు. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్‌లు కూడా తుది దశకు చేరగా 500 నివాస సముదాయాలు మినహా మిగిలిన అన్ని మార్చి నెలాఖరుకు పూర్తి అవుతాయని, ఈ భవనాలన్ని జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తే వారు సంబంధికులకు కేటాయిస్తారని తెలిపారు. సీడ్ యాక్సిస్ రోడ్ కు ఈనెల 7వ తేదీ బుధవారం భూసేకరణ నోటిఫికేషన్ ఇస్తామని, నిర్మాణానికి ఇంకా నాలుగున్నర ఎకరాలు రావాల్సి ఉండగా దీనిలో 2 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నారన్నారు. ఆయన వెంట సీఆర్డీయే ఇంజినీరింగ్ విభాగ అధికారులు, పలువురు సిబ్బంది ఉన్నారు.

రాజధానిలో నిర్మాణాలు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

మాట్లాడుతున్న కమిషనర్ అలీమ్ బాషా

మంగళగిరి టౌన్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో వున్న అనధికారక లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అనధికారక లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం–2020ను పొడిగించి సవరణ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ పథకం కింద 2025 జూన్ 30వ తేదీ ముందు వేసిన అనధికార లే అవుట్లు, ప్లాట్లు నిర్ణీత అపరాధ రుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీలు చెల్లించి క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఎంటీఎంసీ, ఏపీసీఆర్డీఏ చే అనుమతించబడిన లైసెన్డ్ సర్వేయర్లు, లైసెన్డ్ ఇంజినీర్లు, లైసెన్డ్ స్ట్రక్చరర్, ఆర్కిటెక్చర్లలో ఎవరిచేతనైనా అనధికారక లే అవుట్లలో ఉన్న ప్లాట్ల యజమానులు ప్లాన్లు తయారు చేయించుకుని అపరాధ రుసుములో 50 శాతం లేదా రూ.10 వేలకు తగ్గకుండా చెల్లించి ఈ నెల 23వ తేదీ లోపు సంబంధిత యాజమాన్యపు హక్కు పత్రాలు, ప్లానులతో ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది తనిఖీచేసి మిగిలిన అపరాధ రుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. క్రమబద్ధీకరణ చేసుకోని అనధికారక లే అవుట్లు, ప్లాట్లలో ఏ విధమైన భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబడవన్నారు. వారి వివరాలను అమ్మకానికి, కొనుగోలుకు వీలులేకుండా అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌లో నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వాక్సినేషన్‌కు నమోదు చేసుకోండి

మంగళగిరి టౌన్: బాలికలను గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నుంచి రక్షించాలనే ఉద్దేశ్యంతో మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ప్రగడ రాజశేకర్ పేర్కొన్నారు. మంగళగిరి వీజే జూనియర్‌కాలేజీ ఆవరణలో శనివారం ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వాక్సినేషన్ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో సుమారు వెయ్యిమందికి పైగా బాలికలకు ఈ టీకాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు 7207403150 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో ఈ టీకాలను పూర్తి ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ ఆంకాలజిస్టులు, వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో సురక్షితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అవగాహన లోపం వల్లే చాలామంది సర్వైకల్ క్యాన్సర్‌తో మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయడం ద్వారా మహమ్మారికి అడ్డుకట్ట వేయవచ్చని స్పష్టం చేశారు. గర్భాశయ ముఖద్వారా కేన్సర్ తీవ్రతను తల్లిదండ్రులు గుర్తించి సహకరించాలని కోరారు. క్లబ్ ప్రతినిధులు నిరంజన్ గుప్త, అనీల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మంగళగిరి రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఘనంగా ఆర్ఈఐ సేవా సంస్థ వార్షికోత్సవం

తెనాలిటౌన్: పట్టణ ప్యాడిసన్‌పేటలోని బిషప్ గడ్డం థామస్ కాంపౌండ్‌లో ఆర్ఈఐ సంస్థ 55వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. బిషప్ గడ్డం థామస్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం 200 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని బిషప్ గడ్డం థామస్ జూనియర్ తేజ దంపతులు పర్యవేక్షించారు. మల్లవరపు విజయ్‌కుమార్, గడ్డం జాన్‌బాబు, ఎ.నాంచారయ్య, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కోళ్ల పూడి రాజు ఉన్నారు.

రాజధానిలో పర్యటించిన రాష్ట్రస్థాయి కమిటీ

తాడికొండ: జరీబు భూముల అంశంపై శనివారం రాజధాని ప్రాంతంలో రాష్ట్రస్థాయి కమిటీ సభ్యుల బృందం పర్యటించింది. తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో పర్యటించిన కమిటీ బోరుపాలెంలో జరీబు, నాన్ జరీబు వివాదంలో ఉన్న 18 ఎకరాలను పరిశీలించారు. అమరావతిలో జరీబు, జరీబేతర భూముల అంశాన్ని నిగ్గు తేల్చేందుకు వివిధ విభాగాలకు చెందిన ఐదుగురు అధికారులతో రాష్ట్రస్థాయి కమిటీని ప్రభుత్వం నియమించింది. కమిటీలో సభ్యులుగా గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ్, భూగర్భ జలవనరుల విభాగం జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏపీఎంఐసీ ప్రాజెక్ట్ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, సీసీఎల్ఏలో సర్వే విభాగం జాయింట్ డైరెక్టర్ కెజియా, వ్యవసాయ శాఖ అదనపు డైరెక్టర్ శ్రీధర్ ఉన్నారు. 45 రోజుల్లో జరీబు, జరీబేతర సమస్య పై నివేదికను గుంటూరు కలెక్టర్‌కు ఈ కమిటీ అందజేయనుంది. రాజధానిలో వివాదంలో 202.5 ఎకరాలు ఉండగా ఆయా గ్రామాల్లో పర్యటించి వీటిపై నివేదికను రూపొందించనున్నారు.

పిచ్చి కుక్క దాడిలో నలుగురికి గాయాలు

తెనాలిటౌన్: రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో శనివారం పిచ్చికుక్క గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. పంచాయతీ కార్యాలయం సమీప ప్రాంతంలో సాయంత్రం సమయాన నలుగురిపై దాడి చేయడంతో గాయపడ్డారు. వీరిలో 13 ఏళ్ళ బాలిక ఉండగా ముగ్గురు మగవారిపై దాడి చేసింది. వీరందరికీ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యాధికారి డాక్టర్ సి.హెచ్.వి. సుబ్బారావు యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేశారు. గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని, పలుమార్లు మండల పరిషత్ సమావేశాల్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు గగ్గోలు పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. పిచ్చి కుక్క దాడిలో నలుగురు గాయ పడటంతో గ్రామస్తులు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో వీధి కుక్కల బెడద అరికట్టాలని కోరుతున్నారు.

నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్

- నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ
- కాజ గ్రామంలో విస్తృతంగా కార్డన్ సెర్చ్.. 58 వాహనాలు సీజ్

మంగళగిరి టౌన్: నేరాల కట్టడి కోసమే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ స్పష్టం చేశారు. మంగళగిరి మండలం కాజా గ్రామంలో శనివారం తెల్లవారుజామున విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేని 58 వాహనాలను సీజ్ చేశామన్నారు. నార్త్ సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బందితో గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలపై ఆరా తీశారు. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలను అప్రమత్తం చేయడమేనన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్తు పదార్థాల నివారణే లక్ష్యం....

గంజాయి, వివిధ రకాల మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీస్‌శాఖ చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. గంజాయి వినియోగం, అక్రమ రవాణా, నిల్వలు, గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్నాయన్న సమాచారం నేపథ్యంలో ముందస్తు నివారణ చర్యలుగా తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో నేరచరిత్ర ఉన్నవారు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గంజాయి, మత్తు పదార్థాల వినియోగంలో కలిగే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం గ్రామస్తులచే గంజాయి వద్దు అనే సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. మంగళగిరి పట్టణ, రూరల్ సీఐలు వీరాస్వామి, ఏవీ బ్రహ్మం, ఎస్ఐలు శ్రీహరిబాబు, రవీంద్రనాయక్, వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్‌లో భాగంగా కాజ గ్రామంలో ఓ ఇంట్లో సోదాలు చేస్తున్న పోలీసులు

ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం

అడిషనల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ

ప్రత్తిపాడు: ప్రకృతి వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయం అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ అన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంస్థ (ఏపీసీఎన్ఎఫ్) ఆధ్వర్యంలో మండల స్థాయిలో వెలుగు సీసీలు, మండల సమాఖ్య సభ్యులకు అవగాహన, సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఎన్ఎఫ్ఏ ఉమా ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రకృతి వ్యవసాయం అడిషనల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానాలు, శాఖల మధ్య సమన్వయం, మండల స్థాయి కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. డీఆర్డీఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు వీవోఏలు, గ్రామ సంఘాల లీడర్లు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామగ్రామాన ప్రోత్సహించాలని, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంతో ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయం అడిషనల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సత్యనారాయణ

దాడి ఘటనపై కేసు

తెనాలిరూరల్: దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణనందులపేటకు చెందిన షేక్‌బాజి ఈ నెల 1వ తేదీన బోస్‌రోడ్డులోని ఓ లాడ్జీలో ఉన్న మిత్రుడి వద్దకు వెళ్లాడు. పై అంతస్తులోని గది నుండి కిందకు వచ్చి తిరిగి గదికి వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు

తెనాలిటౌన్: వీఎస్సార్ కాలేజీ రోడ్డులో జరుగుతున్న ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి సారె ఉత్సవాన్ని ఘనంగా జరిపారు. పట్టణానికి చెందిన శ్రీశరణాగతి గోష్ఠి ఆశ్రమ పీఠాధిపతి శ్రీనరేంద రామానుజదాస స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న 12వ శ్రీధనుర్మాస వ్రత మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా 19వ రోజైన శనివారం అత్యంత వైభవంగా తిరుమంజనం, అష్టోత్తర, తిరుప్పా, తీర్థప్రసాద గోష్ఠి, అమ్మవారికి సారె ఉత్సవం చేశారు. శ్రీనరేంద్ర రామానుజదాస స్వామి మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీన సాయంత్రం నాలుగు గంటలనుండి సమతా శోభాయాత్రను వేలాదిమందితో నిర్వహించనున్నట్టు చెప్పారు. గాడిబావి సెంటర్లోని రామాలయం నుంచి సమతా శోభాయాత్ర బయలుదేరి గాంధీ చౌక్, నెహ్రూరోడ్డు, ప్రకాశం రోడ్డు నుంచి వీఎస్సార్ కాలేజీ రోడ్డులో శరణాగతి గోష్ఠి ఉత్సవ ప్రదేశానికి చేరుకుంటుందని వివరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

మాతృభాషతోనే మనుగడ..!

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఉద్ఘాటన

గుంటూరులో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

వేదికపై న్యాయమూర్తులు, విశ్వయోగి విశ్వంజీ, ప్రజా ప్రతినిధులు

గుంటూరు ఎడ్యుకేషన్/ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ)/మంగళగిరి టౌన్: మాతృభాషను పరిరక్షించుకోవడం ద్వారానే మనిషికి మనుగడ సాధ్యపడుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ చెప్పారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరు–ప్రత్తిపాడు ప్రధాన మార్గంలో ఉన్న శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీలో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలను (2026) శనివారం న్యాయమూర్తి ప్రారంభించారు. పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరుగుతున్న ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శ్రీనరసింహ మాట్లాడుతూ 'మాతృభాషలో రాణించినప్పుడే ఇతర భాషల్లో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతాం. ఇంజినీరింగ్, మెడిసిన్ చదువులు, పీహెచ్‌డీలు చేసే సత్తువతో, వ్యక్తిత్వం అలవడతాయనుకోవడం భ్రమ. తల్లిదండ్రుల పెంపకం, భాష ద్వారా అవి అలవడతాయి. జిల్లా స్థాయి న్యాయస్థానాల వరకు తీర్పులు తెలుగులో వెలువరించాలి. తద్వారా సామాన్య ప్రజలకు తమ కేసులకు సంబంధించిన వ్యవహారాలు తెలుసుకునే వెసులుబాటు కలుగుతుంది. కేసు వివరాలు, వాదోపవాదనలు, న్యాయమూర్తులు వెలువరించే తీర్పులను మాతృభాషలో పొందే హక్కు ప్రజలకు ఉంది. అధికారిక వ్యవహారాల్లో తెలుగుభాషకు ప్రాధాన్యత ఉండాలి. పాఠశాలల్లో మాతృభాషలోనే విద్యాబోధన కొనసాగాలి'' అని పేర్కొన్నారు. తెలుగుభాషను బోధించే ఉపాధ్యాయులను గౌరవించడం సమాజ ధర్మమని, వారికి సముచిత గౌరవాన్ని కల్పించని సమాజం సమాజమే కాదని చెప్పారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశ్వయోగి విశ్వంజీ, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోడా రఘురామ్, తానా మాజీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తదితరులు తెలుగుభాష ఔన్నత్యం గురించి వివరించారు. తెలుగు భాషాభివృద్ధికి ఆంధ్ర సారస్వత పరిషత్తు చేస్తున్న సేవలను గజల్ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, తెలుగు మహాసభల ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్రరాజు, కొప్పరపు కవుల సాహితీపీఠం ప్రతినిధి మా శర్మ, మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ, వివిధ దేశాల నుంచి వచ్చిన తెలుగు ప్రముఖులు, భాషావేత్తలు, అభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వదించారు. ఆలయ ఈవో వెంకటరెడ్డి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలు అందజేశారు. కాగా, జస్టిస్ శ్రీనరసింహ గుంటూరు జిల్లా మంగళగిరిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని కూడా దర్శించుకున్నారు.

దుర్గమ్మ సన్నిధిలో జస్టిస్ సుజాత

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత శనివారం దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించగా, ఆలయ ఏసీ రంగారావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు.

క్లుప్తంగా...

సావిత్రిబాయి పూలేకు వైఎస్ జగన్ నివాళి

సాక్షి, అమరావతి: దేశ తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. 'మహిళల అభ్యుదయానికి విద్యే నాంది అని దృఢంగా నమ్మి, సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848లోనే పూణేలో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే. శనివారం ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా ఘన నివాళులు' అంటూ వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జయంతి కార్యక్రమం

సాక్షి, అమరావతి: మహిళల్లో అక్షరాస్యత పెంచడం ద్వారా అభ్యుదయం, సాధికారత సాధ్యమని గ్రహించి.. అందుకోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రి బాయి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నాయకులు కొమ్మూరి కనకారావు, షేక్ దస్తగిరి, ఎం.మనోహర్‌రెడ్డి, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.నారాయణమూర్తి, షేక్ మస్తాన్ వలీ, హర్షవర్ధన్, కార్పొరేటర్ అంబేడ్కర్ పాల్గొన్నారు.

12వ పీఆర్సీ, డీఏ బకాయిల సాధనే లక్ష్యం

ఏపీఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్

సాక్షి, అమరావతి: ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్టు ఏపీఎన్జీవో అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం విజయవాడలోని ఎన్జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 12వ పీఆర్సీ ఏర్పాటు, డీఏ బకాయిల విడుదల, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్, ప్రమోషనల్ చానల్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ వంటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడతామన్నారు. ఏపీ ఎన్జీవో ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ.. వచ్చే నెలలో రాష్ట్ర శాఖ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షునిగా బి.సత్యనారాయణరెడ్డి, సహాధ్యక్షుడిగా వీవీ ప్రసాద్(ఐ అండ్ పీఆర్) ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గంతో విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు పాత బస్టాండ్ నుంచి ఎన్జీవో హోం వరకు జరిగిన ర్యాలీలో ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన ఉధృతం

కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన తెలుపుతున్న దృశ్యం

నూజివీడు: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళనకు దిగారు. సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరసన 11వ రోజుకు చేరినా అధికారులు పట్టించుకోకపోవడంతో శనివారం కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి ఆందోళన చేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ ఆవరణలో ర్యాలీ చేసి... 'అధికారులారా కళ్లు తెరవండి,.ఆర్జీయూకేటీ చేతిలో దగాపడ్డ ఐఐటీయన్లకు న్యాయం చేయాలి, జీతాలు వెంటనే పెంచాలి' అంటూ నినాదాలు చేశారు.

ఆలయాల్లో అపచారం

గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఎక్కిన మందుబాబు



తిరుపతి క్రైమ్: పుణ్యక్షేత్రం తిరుపతిలో శుక్రవారం అర్ధరాత్రి అపచారం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి గోవిందరాజస్వామి ఆలయ గోపురంపైకి ఎక్కి కలకలం సృష్టించాడు. '90 మిల్లీ లీటర్ల మద్యం ఇస్తేనే కిందకు దిగుతాను' అంటూ అతడు హల్‌చల్ చేయడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. టీటీడీ విజిలెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందనే ఆరోపణలకు ఈ ఘటన బలాన్నిస్తోంది. అర్ధరాత్రి వేళ ఆలయ గోపురం పైవరకు మద్యం మత్తులో వ్యక్తి చేరుకోవడం ఎలా సాధ్యమైందన్న ప్రశ్నకు ఇప్పటి వరకు టీటీడీ నుంచి స్పష్టమైన సమాధానం లేదు. భక్తుల భద్రత, ఆలయ పరిరక్షణ కోసం ఉన్న విజిలెన్స్, భద్రతా సిబ్బంది నిఘాపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుపతిలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఆలయాలకు అతి సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం తిరుపతి పవిత్రతను దెబ్బతీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడి పక్కనే మద్యం దుకాణాలు ఉండటమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని భక్తులు విమర్శిస్తున్నారు. టీటీడీ విజిలెన్స్ విభాగం పూర్తిగా విఫలమైందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

శ్రీశైల క్షేత్రంలో సినిమా డ్యాన్సులు

శ్రీశైలం: అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఆధ్యాత్మికతకు తిలోదకాలిచ్చారు. కొత్త సంవత్సరం సందర్భంగా స్థానిక సత్రంలో అభ్యంతరకర సినీ పాటలతో వేడుకలు జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాతాళగంగ రోడ్డు మార్గంలోని ఒక ప్రైవేట్ సత్రంలో వసతి పొందిన యాత్రికులు డిసెంబర్ 31 అర్ధరాత్రి ఆంగ్ల సంవత్సరాది వేడుకల్లో భాగంగా పాటలు పాడుతూ, చిందులు వేస్తూ కేక్ కటింగ్ చేశారు. శ్రీశైలంలో కొన్నేళ్లుగా ఆంగ్ల సంవత్సరాది దిని జరుపుకోరాదని దేవస్థానం కూడా ఆంక్షలు విధించింది. 10 ఏళ్ల క్రితం దేవస్థానం ప్రధాన రాజగోపురం ముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పాలతో కూడిన ఆర్చ్ కటౌట్, ధ్వజస్తంభం వద్ద అలంకరణ చేసేవారు. అయితే అప్పటి దేవదాయ కమిషనర్ అనురాధ పుణ్యక్షేత్రంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు నిషిద్ధమని ప్రకటించడంతో నేటి వరకు దేవస్థానంతో పాటు స్థానికులు కూడా నూతన సంవత్సర వేడుకలకు స్వస్తి పలికారు. కానీ దేవదాయ నిబంధనలకు విరుద్ధంగా సత్రంలో నూతన సంవత్సర వేడుకలకు అనుమతి ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలాఉంటే ఈ సత్రం నిర్మాణ దాతలలో ఒకరు కర్నూలుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు కావడంతోనే పోలీసులు, ఆలయ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించినట్టు సమాచారం. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించిన సత్రం నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత హిందూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు జి.మల్లికార్జున డిమాండ్ చేశారు.

శ్రీశైల క్షేత్రంలో సినిమా డ్యాన్సులు వీడియో కొరకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

చంద్రబాబు పాలనలో.. శ్రీవారి ప్రతిష్ట మంటగలుస్తోంది

- ఏడాదిన్నరగా టీటీడీ ఆలయాల్లో ఘోర అపచారాలు
- ఆలయాల వద్ద భద్రతా వ్యవస్థలో డొల్లతనం
- గోవిందరాజస్వామి ఆలయ గోపురంపై తాగుబోతు వీరంగం దారుణం
- పైగా.. ఆ తాగుబోతు పవనానంద స్వాముల వారి వీరాభిమాని
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ పాలన గాడి తప్పింది
- వీవీఐపీల సేవలో తరించడం తప్ప ఆలయ ధర్మాన్ని కాపాడాలన్న ఉద్దేశంలేదు
- వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ 'భూమన' ఫైర్

తిరుపతి మంగళం: అధికారంలోకి వచ్చాక తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్టను ఇనుమడింపచేస్తామని, తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడతామని, దేవాలయాల పరిరక్షణకు నడుం బిగిస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఏడాదిన్నర కాలంగా శ్రీవారి ప్రతిష్టను మంటగలుపుతున్నారని తిరుపతి, చిత్తూరు జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ మహాగోపురంపై శుక్రవారం రాత్రి ఓ తాగుబోతు చేసిన వీరంగంపై ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టాక, సనాతన పరిరక్షకుడు పవనానందస్వామి శ్రీవారి మెట్లు కడిగినప్పటి నుంచి తిరుమల పవిత్రత మంటగలుస్తోంది. ఎంతసేపు తిరుమల పవిత్రతను కాపాడుతామని గొప్పలు చెప్పుకోవడం తప్ప శ్రీవారి ఆలయాల్లో జరుగుతున్న ఘోర అపచారాలను ఆపగలుగుతున్నారా? వీవీఐపీల సేవలో తరించడం తప్ప ఆలయ ధర్మాన్ని కాపాడాలన్న ఉద్దేశం వారికే మాత్రంలేదు. బీఆర్ నాయుడు నేతృత్వంలో టీటీడీ పాలన గాడి తప్పింది. ఒక తాగుబోతు టీటీడీ ప్రధాన ఆలయాల్లో ఒకటైన గోవిందరాజస్వామి ఆలయ రాజగోపురంపై కలశాల మీదకు వెళ్లి అక్కడున్న చిన్న విగ్రహాలను కాళ్లతో తొక్కుతూ అక్కడి నుంచే తనకు మందు కావాలనడం ఘోరాతి ఘోరమైన అపచారం. అసలు అంతటి పవిత్రమైన గోపురంపైకి తాగుబోతు ఎక్కుతుంటే టీటీడీ భద్రతా వ్యవస్థ ఏం చేస్తోంది? టీటీడీ ఆలయాల్లో భద్రతా వ్యవస్థ డొల్లతనం పూర్తిగా బయటపడుతోంది. మట్లి మహారాజుల కాలంలో నిర్మించిన రాజగోపురం, తిరుపతి పుణ్యక్షేత్రానికే ఐకానిక్‌గా ఉండే రాజగోపురంపై ఇలా చేయడం అత్యంత దారుణం. పైగా.. ఆ తాగుబోతు పవనానంద స్వాముల వారి వీరాభిమాని.

టీటీడీ భద్రతా వ్యవస్థ ఏం చేస్తోంది?

ఇక తిరుమల కొండపై మద్యం, మాంసం విచ్చలవిడిగా దొరుకుతుంటే టీటీడీ భద్రతా వ్యవస్థ ఏం చేస్తోంది? ఆలయాల్లో తొక్కిసలాటలు జరుగుతున్నాయంటూ వైకుంఠ ఏకాదశి రోజున భక్తులను భయపెట్టడం ద్వారా వారిని రాకుండా చేసి.. పైగా మేం అత్యంత సమర్థవంతంగా నిర్వహించామని టీటీడీ గొప్పగా చెప్పుకోవడం దారుణం. బీఆర్ నాయుడు సొంత టీవీ ఛానల్‌కు ప్రకటనలు ఇచ్చే వ్యాపారస్తులకు వీఐపీ దర్శనాల సేవలు కల్పించినట్లు తెలిసింది. ఆ జాబితా బయటికి రావాలి. ఆయనకు వంతపాడే బోర్డు సభ్యులు ఎవరెవరు ఎంతమందికి దర్శనాలు చేయిస్తున్నారో రోజూ టీటీడీ ప్రకటించాలి. తిరుమలలో ఉన్న ఛానళ్లు, పత్రికా విలేకరులను మేనేజ్ చేసి దర్శనాలకు సంబంధించిన వివరాలు బయటకు రానీయడంలేదు. ఇవన్నీ మేము త్వరలో బయటపెడతాం. ప్రైవేట్ వ్యక్తులు కట్టిన ఆలయాలను టీటీడీ తీసుకోవడం ఎప్పుడూ చూడలేదు. తుని నియోజకవర్గంలో యనమల రామకృష్ణుడుకు సంబంధించిన గుడిని టీటీడీ ఎలా తీసుకుంటుంది? ఇదెక్కడి సంప్రదాయం?

బాబు పాలనలో దేవుడికే రక్షణ కరువు

గోవిందరాజస్వామి ఆలయ ఘటన టీటీడీ పాలనా వైఫల్యమే

ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం

సాక్షి, అమరావతి: 'చంద్రబాబు పాలనలో దేవుడికే రక్షణ కరువైంది. ఒక ఉన్మాది తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం లోపలి నుంచి పైకెక్కి కలశాలను ధ్వంసం చేయడం, దేవుడి విగ్రహాలను కాళ్లతో తన్నడం అత్యంత ఆందోళనకరం. ఇది పూర్తిగా ప్రభుత్వం, దేవదాయ శాఖ, భద్రతా సిబ్బంది, విజిలెన్స్ అధికారుల ఘోర వైఫల్యమే. వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్షలాది భక్తులు వస్తారని తెలిసినా, కనీస ఏర్పాట్లలో టీటీడీ చేతులెత్తేసింది. చివరకు గోవిందమాల స్వాములనూ అడ్డుకోవడం దారుణం' అని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు దర్శనాలు నిలిపివేయడం దుర్మార్గమని, తిరుమలకు భక్తులను రావొద్దనడం చరిత్రలో ఇదే ప్రథమమని ఆక్షేపించారు. ఆలయాల్లో తొక్కిసలాటలు, శివలింగం ధ్వంసం వంటి వరుస అపచారాలు జరుగుతున్నా ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు పాలనలో 20 నెలలుగా టీటీడీలో కోకొల్లలుగా అవకతవకలు జరుగుతున్నాయి. కొండపైకి మద్యం, మాంసంతో యథేచ్ఛగా వస్తున్నారు. చెప్పులు వేసుకుని దర్శనానికి వెళ్తున్నారు. అయినా, పాలక మండలి చోద్యం చూస్తోంది. వైకుంఠ ఏకాదశి నాడు ఎంత మంది వీఐపీలకు దర్శన టికెట్లు ఇచ్చారో వెల్లడించాలి' అని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు.

దుర్గగుడి ఘటనకు మంత్రి బాధ్యత వహించరా?

'విజయవాడ దుర్గగుడికి మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం ఘోర తప్పిదం. ఆ సమయంలో 70 వేల మంది భక్తులు ఉన్నారు. దీనికి చిన్నస్థాయి అధికారిని బాధ్యుడిని చేస్తూ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. సీఎంవోకు తెలియకుండా కరెంట్ సరఫరా నిలిపివేశారా?'' అని విష్ణు ప్రశ్నించారు.

తిరుమల లడ్డూపై దుష్ప్రచారంతో రాష్ట్రానికి చెడు

'తిరుమల లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందంటూ ఆరోపణలు చేసిన రోజు నుంచే రాష్ట్రానికి చెడ్డ కాలం మొదలైంది. నేడు ఆలయాలకు భద్రత లేదు, హుండీలకు భద్రత లేదు, గోశాలలో గోవులకు రక్షణ లేదు.హిందూ ధర్మాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఏం చేయాలనుకుంటోంది?' అని మల్లాది విష్ణు ప్రశ్నించారు.

బయోమెట్రిక్ హాజరుతోనే సచివాలయ ఉద్యోగులకు వేతనాలు

హాజరు ప్రకారమే

జీతాల బిల్లు పెట్టాలని డీడీవోలకు ఆదేశం

బయటకు వెళ్తే రిజిస్టర్‌లో సంతకం చేయాల్సిందే

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు ఇక బయోమెట్రిక్ హాజరు ప్రాతిపదికన జీతాలు చెల్లించనున్నారు. ఆ ప్రకారమే బిల్లులు పెట్టాలని డీడీవో (డ్రాయింగ్ అండ్ డిస్బర్స్‌మెంట్ ఆఫీసర్స్)లకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పష్టం చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయింపులు ఉండవని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ ఇటీవల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా బయట విధులకు వెళ్లాల్సి వస్తే ప్రత్యేక రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని సూచించారు.

స్వర్ణరథంపై దేవదేవుళ్లు

శ్రీశైల మహాక్షేత్రంలో శనివారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు. వార్షిక ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని వేకువజామున స్వామి వారికి అర్చక స్వాములు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు చేశారు. ఉదయం 7.30గంటలకు స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది.

– శ్రీశైలం టెంపుల్



వైఎస్ జగన్ పాటలు పెట్టుకున్నందుకు చిత్రహింసలు

పల్నాడు జిల్లాలో పోలీసుల అరాచకం

సాక్షి నరసరావుపేట: పల్నాడు జిల్లాలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు, పోలీసుల వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. మాచవరం మండలం తురకపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త షేక్ హుస్సేన్ డిసెంబర్ 31వ తేదీన తన ఇంటిలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి చెందిన పాటలు పెట్టుకుని కేక్ కట్ చేయడం చూసి సమీపంలో ఉన్న టీడీపీ కార్యకర్త షేక్ మాబుతో పాటు మరికొంతమంది ఆ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయారు. హుస్సేన్‌పై దాడి చేశారు. అంతటితో ఆగకుండా 'ప్రభుత్వం మాదే.. ఏమైనా చేస్తాం' అంటూ హుస్సేన్‌పై తప్పుడు కేసు బనాయించేశారు. దీనితో హుస్సేన్‌ను మాచవరం పోలీస్ స్టేషన్‌లో దాచేపల్లి సీఐ భాస్కర్‌రావుతో పాటు మాచవరం ఎస్ఐ పవన్ కుమార్ 3 రోజుల పాటు కస్టడీలో ఉంచి తీవ్ర వేధింపులకు గురిచేశారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయడంతో పోలీసులు హుస్సేన్‌ను హుటాహుటిన శనివారం సాయంత్రం పిడుగురాళ్ల న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. గత మూడు రోజులుగా సీఐ, ఎస్ఐలు తనను చిత్రహింసలకు గురిచేసినట్లు హుస్సేన్ మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో హుస్సేన్‌ను తక్షణమే గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లాలని న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. వైద్య పరీక్షల్లో హుస్సేన్‌ను పోలీసులు కొట్టినమాట వాస్తవమని తేలినట్లు సమాచారం. కాగా హుస్సేన్‌కు రిమాండ్ విధించినట్లు న్యాయవాది దారా చెన్నయ్య తెలిపారు.

మహిళకు టీడీపీ నేత లైంగిక వేధింపులు

కోరిక తీరిస్తేనే ఉద్యోగం ఇప్పిస్తానని బెదిరింపు

వీడియో కాల్ చేస్తూ అసభ్య ప్రవర్తన

వెలుగులోకి టీడీపీ శ్రీశైలం మండలాధ్యక్షుడి రాక్షస ప్రవర్తన

స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో శ్రీనివాసరెడ్డి (ఫైల్)

సాక్షి, టాస్క్‌ఫోర్స్: తమ చేష్టలతో శ్రీశైలం క్షేత్ర ప్రతిష్టను టీడీపీ నేతలు దిగజారుస్తున్నారు. ఉద్యోగం కోసం ఓ మహిళ శ్రీశైలం టీడీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి వద్దకు రాగా, ఆమెతో అతడు అసభ్యంగా ప్రవర్తించాడు. తన కోరికను తీర్చితే ఉద్యోగం ఇప్పిస్తానని మహిళను వేధించాడు. ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీశైలం దేవస్థానంలో టీడీపీ నేతలు తమకు తెలియకుండా ఏ పని జరగకూడదని అధికారులకు హుకుం జారీ చేశారు. టీడీపీ నేతల అరాచకాలకు భయపడిన అధికారులు వారు చెప్పినవారికే కాంట్రాక్టులు, ఉద్యోగాలు ఇస్తున్నారు. ఇటీవల శ్రీశైలానికి చెందిన మహిళ తన కుటుంబ పోషణ నిమిత్తం తనకు దేవస్థానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని శ్రీనివాసరెడ్డిని ఆశ్రయించింది. ఆ మహిళపై కన్నేసిన శ్రీనివాసరెడ్డి..తాను ఏది చెబితే అదే శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వద్ద ఫైనల్ అవుతుందని, తన కోరిక తీరిస్తేనే ఉద్యోగం ఇప్పిస్తానని ఆమెను వేధించాడు. అంతేకాకుండా ఆ మహిళకు వీడియో కాల్ చేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీనికి సంబంధించిన ఓ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. శ్రీనివాసరెడ్డి తీరుపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి.

మారిషస్ దేశాధ్యక్షుడికి ఘన స్వాగతం

విమానాశ్రయం(గన్నవరం)/గుంటూరు వెస్ట్: మారిషస్ దేశ అధ్యక్షుడు ధరంబీర్ గోకుల్‌కు శనివారం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. భారత్‌లో ఆరు రోజుల పర్యటన నిమిత్తం ఆయన కుటుంబ సమేతంగా ఇక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, మారిషస్ హైకమిషన్ మొదటి కార్యదర్శి గీతాంజలి, కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం మారిషస్ అధ్యక్షుడు రోడ్డు మార్గంలో గుంటూరు వెళ్లారు. గుంటూరులో ఆయనకు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ ఘన స్వాగతం పలికారు.

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
Block 4, Near APCRDA Project Office, Rayapudi Post, Tulluru Mandal, Amaravati, Guntur Dist. A.P. PIN: 522237
E-procurement –Tender Notice
No.11/HOD/UG&F/ADCL/2025-26, Dt. 02.01.2026
Name of Work: Plantation of Translocated trees including One(1) year maintenance of Avenue plants and Translocation trees at E6 road(from 1+300 to 4+460(2.07 Km)),Amaravati. ECV : Rs. 61.37 Lakh.
The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from 05.01.2026 to 19.01.2026, 3.00 PM and due date for submission of Bid on 19.01.2026 up to 3.30PM, bid opening is on 19.01.2026 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact: Joint Director(Ic), ADCL Limited,Vijayawada,Mobile Number:8977731970

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR
ANANTHAPURAMU - 515 002 (A.P.) INDIA
XV CONVOCATION NOTIFICATION
The XV Convocation of Jawaharlal Nehru Technological University Anantapur, Ananthapuramu is tentatively scheduled in the month of February/March, 2026. All UG, PG and Ph.D. Candidates who are qualified for the award of degree during the Academic year 2024-25 are hereby informed to submit the applications through Online only (https://jntuaebranchpayment.in/originaldegree) on or before **15.02.2026.** Only Ph.D. Awardees and Gold Medalists will receive the degrees on the dais and others will receive their degrees through registered Post/Courier. Further details can be seen in the web site: www.jntua.ac.in under Examinations section.
Date: 04.01.2026
Sd/- REGISTRAR

● ముగ్గు ముచ్చట



15 చుక్కలు, 5 వరుసలు 5 వచ్చే వరకు

బొంతు నీహా
శాంతి
కూకట్‌పల్లి
హైదరాబాద్

జి. ఇషా
డబ్లిన్,
కాలిఫోర్నియా
యూఎస్‌ఏ

13 చుక్కలు, 1 వచ్చే వరకు ఎదురు చుక్క

హెల్త్

పేరుకు న్యూ ఇయరే గానీ తెల్లారిలేస్తే మళ్లీ అదే తిండి. అవే సరదాలు. అవే సినిమాలు. అందుకే దాదాపుగా అందరికీ తెలిసినవే అయినా అవే ఆరోగ్య సూత్రాల్ని మళ్లీ మళ్లీ చెబుతున్నారు. అవే జాగ్రత్తల్ని చెబుతూ హెచ్చరిస్తున్నారు. కొత్త ఏడాది వచ్చినప్పుడల్లా ఎప్పట్లాగే రెజల్యూషన్స్ తీసుకుంటూ మనం మాత్రం మళ్లీ వాటిని మరుసటి ఏడాదికి వాయిదా వేయడం లేదా? కాకపోతే ఒకసారి చెబితే కొందరైనా సీరియస్‌గా తీసుకుని ఆచరిస్తారనీ, దాంతో వాళ్లు ఆరోగ్యంగా, ఫిట్‌గా, ఆయుర్దాయం మరింతగా పెంచుకుని హెల్దీగా మారకపోతారా... కొత్త ఏడాదిని హెల్దీ న్యూ ఇయర్‌గా మార్చుకోకపోతారా అనే ఆకాంక్షతో ప్రముఖ హాస్పిటల్లకు చెందిన పెద్ద డాక్టర్లంతా మరోమారు మనకు సుద్దులు చెబుతున్నారు. కొందరైనా ఆచరించి ఆరోగ్యాన్ని అందిపుచ్చుకుంటే... ఈ ఏడాదికి ఈ ఆరోగ్యవచనాల లక్ష్యాలూ, ప్రయోజనాలూ నెరవేరినట్టే! ఐదు ప్రముఖ హాస్పిటల్స్ నుంచి ఐదుగురు పెద్ద డాక్టర్లతో కొత్త ఏడాదిని హెల్దీగా మార్చుకునేందుకు సూచనలతో ప్రత్యేక కథనం...

ఆహార పరమైన సూచనలు...

డాక్టర్ సోనిక రెడ్డి
సీనియర్ కన్సల్టెంట్
ఇంటర్నల్ మెడిసిన్

● వేళకు తినండి. ఆహారం తక్కువ మోతాదుల్లో తీసుకుంటూ రోజులో ఎక్కువసార్లు తినండి. దీనివల్ల జీర్ణ వ్యవస్థపై భారం పడదు. దాంతో అది చాలాకాలం ఆరోగ్యంగా ఉంటుంది.

● రాత్రి భోజనం మితంగా ఉండాలి. ఓ ఆంగ్ల నానుడి ప్రకారం ఉదయం భోజనం రాజభోజనంలా, మధ్యానం మధ్యస్తంగా, రాత్రిభోజనం పేద వాడి భోజనంలా ఉండాలన్నది ఒక సూక్తి.

● తినే సమయంలో మీ బాడీ మాస్ ఇండెక్స్ (బీఎమ్‌ఐ)ని పరిగణనలోకి తీసుకోండి. బీఎమ్‌ఐ అంటే ఒకరి బరువు డివైడెడ్ బై వాళ్ల ఎత్తు స్క్వేర్ అని అర్థం. అంటే ఒక వ్యక్తి బరువు 80 కిలోలు అనుకుందాం. అతడి ఎత్తు 1.8 మీటర్లు అయితే 80 డివైడెడ్ బై 1.8 స్క్వేర్. ఫలితంగా దాదాపు 24.69గా వచ్చే ఆ విలువను బీఎమ్‌ఐ పట్టికతో సరిపోల్చుకుని ఎవరికి వారు తాము ఏ స్థూలకాయం పరిధిలో ఉన్నరన్నది తెలుసుకోవచ్చు.

● ఒకవేళ తమ బీఎమ్‌ఐ ప్రకారం ఎక్కువ ఊబకాయ పరిధిలోకి వచ్చేవారు బరువు తగ్గాలనుకున్నవారు డాక్టర్ సలహా మేరకు ఎలాంటి జీవనశైలి నియమాలు పాటించాలో, బరువు తగ్గడానికి ఏయే ఆరోగ్యకరమైన పద్ధతులు అవలంబించాలో తెలుసుకోవచ్చు. ఎందుకంటే అదనపు బరువు ఉన్నవారు తమ కండరాలను (మజిల్ మాస్‌ను) కాకుండా అదనపు కొవ్వును మాత్రమే కరిగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

● శాకాహారం తీసుకునేవారు అన్ని రకాల తాజా ఆకు కూరలూ, కాయగూరల వెరైటీలు తీసుకోవాలి. అదే మాంసాహారం తినేవారైతే రెడ్‌మీట్‌కు బదులు... ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే చేపలు తీసుకోవడం మంచిది. వాటితో పాటు తాజా పండ్లూ తీసుకోవాలి.

విష్యూ ఎ హెల్దీ న్యూ ఇయర్! ఆరోగ్యమస్ట్

ఒత్తిడి నియంత్రణ కోసం...

డాక్టర్ మంజుల రావు
సీనియర్ కన్సల్టెంట్
సైకియాట్రిస్ట్

● తీవ్రమైన ఒత్తిడితో పోలిస్తే పరిమితమైన ఒత్తిడి వల్ల పనులు సమయానికి పూర్తయ్యేలా చేయడం వల్ల కాస్తంత ప్రయోజనం ఉంటుంది. కానీ మితిమీరిన ఒత్తిడి ఆరోగ్యానికి ఎప్పటికీ హానిచేసేదే.

● మానసిక ఒత్తిడి పురుషుల కంటే మహిళలకే ప్రమాదకరం.

● ఒత్తిడి విషయానికి వస్తే పని ప్రదేశంలో ఒత్తిడి ఎదురైనప్పుడు మనం తప్ప ఇతరులైతే అంత పర్ఫెక్ట్‌గా చేయలేరనే భావనను వదిలిపెట్టి కొలీగ్స్‌తో పని షేర్ చేసుకుని ఓ టీమ్ వర్క్‌లా చేసే పని ఒత్తిడిని తగ్గిస్తుందని గుర్తుపెట్టుకోవాలి.

● పెంపుడు జంతువులో ఆడుకునేవారికీ, అక్వేరియమ్‌లో చేపలను చూస్తూ ఉండేవారికి, ప్రకృతిని ఆస్వాదిస్తూ నడుస్తుండేవారికి ఒత్తిడి తగ్గి, గుండెజబ్బులూ నివారితమవుతాయని అనేక అధ్యయనాల్లో తేలింది.

● ప్రకృతిసిద్ధమైన నీటి ప్రవాహం వంటి ధ్వనులూ... సంగీతం వంటివి ఒత్తిడిని తగ్గించే స్వాభావికమైన మందులు అనుకోవచ్చు.

● కోపం, విచారం వంటి ఫీలింగ్స్‌ను అణిచేయకుండా ఇతరులను ఆటంకపరచని రీతిలో వ్యక్తం చేయడమే మంచిది.

● మీ వల్ల ఏదైనా తప్పు జరిగితే వెంటనే ఒప్పుకోవడం మంచిది. ఈగో కారణంగా ఒప్పుకోలేకపోతే అది మరింత ఒత్తిడి పెంచుతుంది. ఇంకా హాని చేస్తుంది.

● చక్కటి హాస్యంతో కూడిన సినిమాలు చూస్తూ, ఎప్పుడూ నవ్వుతూ ఆహ్లాదంగా ఉండే వారికి రక్తపోటు, గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి జబ్బులు రావడం తక్కువ. తమ సెన్స్ ఆఫ్ హ్యూమర్ కారణంగా ఇలాంటివారిలో ఇమ్యూనిటీ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. కాబట్టి మంచి ఆరోగ్యకరమైన హాస్యానురక్తిని పెంచుకోండి.

చెడు అలవాట్లకు దూరంగా...

డాక్టర్ పి. కిరణ్మయి
సీనియర్ ఫిజీషియన్,
డయాబెటాలజీ అండ్
థైరాయిడ్ స్పెషలిస్ట్

● సిగరెట్, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. సిగరెట్ పొగలో కనీసం 6000 హానికరమైన వ్యర్థ పదార్థాలుంటాయి. అందులో క్యాన్సర్‌కు కారణమయ్యేవి కనీసం 60 పదార్థాలుంటాయి. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 సెకండ్ల వ్యవధిలో ఒకరు సిగరెట్ కారణంగానే ప్రాణాలు వదులుతున్నారని అంచనా.

● గుండెకు సంబంధించిన వ్యాధులతో చనిపోయేవారిని పరిశీలించినప్పుడు వారిలో కనీసం 40 శాతం మంది తమ పొగతాగే అలవాటు కారణంగా తమ గుండెకు చేటు తెచ్చుకున్నవారేనని చాలా అధ్యయనాల్లో తేలింది. అలాగే ఊపిరితిత్తులు, హెడ్ అండ్ నెక్ క్యాన్సర్లు వచ్చిన వారిలో దాదాపు 80 శాతం మంది తమ పొగతాగడం అలవాటు కారణంగా ప్రాణాంతకమైన ఆ జబ్బును తమ చేజేతులారా తెచ్చుకున్నవారే.

● పొగతాగే అలవాటు వల్ల రక్తపోటు పెరుగుతుంది. అది గుండెజబ్బులకు దారి తీస్తుంది. ఇక ఈ సిగరెట్ పొగవల్ల దేహంలో పేరుకునే కార్బన్ మోనాక్సైడ్ వల్ల దేహం తనకు ఉపయోగపడే మంచి కొలెస్ట్రాల్‌ను అంతగా తీసుకోలేకపోవడం, ఫలితంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం జరుగుతాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చేటు చేసే పరిణామాలే.

● పరిమితంగా రెడ్ వైన్ వంటి మద్యం తీసుకుంటే అది గుండెకు మేలు చేస్తుందనీ, రెండు పెగ్గులకు మించకుండా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదనే మాటలన్నీ కేవలం అపోహ మాత్రమే. ఎంత పరిమితంగా తీసుకున్నా మద్యం చేసే చేటు మాత్రం అపరిమితం. కాలేయం మొదలుకొని, రక్తనాళాలూ, రక్తప్రసరణ వ్యవస్థ, గుండె, కిడ్నీలు... అన్నిటి కంటే ముఖ్యంగా కీలకమైన మెదడు... ఇలా దేహంలోని అన్ని అవయవాలనూ, సంబంధిత వ్యవస్థలను మద్యం దెబ్బతీస్తుంది.

● పైన పేర్కొన్న కారణాల నేపథ్యంలో పొగతాగడం, మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి. ఆ అలవాట్లు ఉన్న వారు క్రమక్రమంగా కాదు... తక్షణం వాటిని మానేయాలి. మంచి ఆరోగ్యం కోసం ఇలా మానేయడం అవసరం కూడా.

వ్యాయామం తప్పనిసరి...

డాక్టర్ ఆరతీ బెల్లారీ
సీనియర్ కన్సల్టెంట్
ఇంటర్నల్ మెడిసిన్

● ఒకేచోట కదలకుండా చాలాసేపు కుదురుగా కూర్చొని ఉండటం గానీ, ఏ పనీ చేకుండా బద్ధకంగా కాలం గడపడం గానీ దేహానికి చేటు చేస్తాయని చాలా అధ్యయనాల్లో తేలిన విషయమే.

● పొగతాగే అలవాటు వల్ల దేహానికీ, దేహంలోని అవయవాలూ, వాటి వ్యవస్థలకు ఎలాంటి హాని చేకూరుతుందో, శారీరక శ్రమలేకుండా ఉండటం, వ్యాయామం లేకపోవడం వల్ల కూడా అలాంటి అనర్థాలే వస్తాయంటూ అనేక అధ్యయన ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

● ఒక అధ్యయనం ప్రకారం... క్రమం తప్పకుండా చేసే వ్యాయామం వల్ల గుండె బలంగా తయారవుతుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండటం, రక్తప్రసరణ వ్యవస్థ మెరుగ్గా ఉండటంతో ప్రతి కణానికీ తగినంత ఆహారం, ఆక్సిజన్ అందడం, గుండె కొట్టుకునే లయ (రిథమ్) క్రమం తప్పకుండా కొనసాగడం, ఎముకలకు తగిన న్యూట్రిషన్ అందడం, కండరాలు బలిష్టంగా ఉండటం, వయసు పెరుగుతున్న కొద్దీ చర్మంలో కొలాజెన్ తగ్గడం వల్ల చర్మం వదులవుతూ వృద్ధాప్యం తాలూకు చిహ్నాలు కనిపించడం వంటి ఏజింగ్ అనర్థాలు నివారితమై చాలాకాలం పాటు యౌవనంగా ఉండటం వంటి అనేక ప్రయోజనాలూ చేకూరతాయి.

● నడక లేదా ఇతరత్రా తేలికపాటి వ్యాయామాల వల్ల ఒత్తిడి తగ్గడం, నిద్రలేమి వంటివి నివారితం కావడం, ఫలితంగా మంచి గాఢమైన నిద్రపట్టడం, రోజంతా ఉల్లాసంగా చురుగ్గా ఉండటం సాధ్యమవుతుంది.

● వ్యాయామం చేయడం అన్నది బోరుగా అనిపిస్తే ఆరుబయట ఉల్లాసంగా ఆటలాడటం, ఈదడం, ఫ్రెండ్స్‌తో ముచ్చట్లు చెప్పుకుండా నడవడం వంటి ప్రక్రియల ద్వారా దేహానికి వ్యాయామాన్ని సమకూర్చడం చాలా ఆహ్లాదకరమైన, సంతోషదాయకమైన మార్గాలు. దేహానికి ఆహారం ఎంత అవసరమయో, వ్యాయామమూ అంతే అవసరమని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. అందుకే జిమ్‌లో చేరేందుకూ.. కుదరకపోతే కనీసం ఆటలాడేందుకైనా షూలేస్‌లు కట్టుకోవడం మొదలుపెట్టండి.

రిలాక్సేషన్, విశ్రాంతి, నిద్ర విషయంలో...

డాక్టర్ ఎల్. సునందిని
సీనియర్
కన్సల్టెంట్ ఫిజీషియన్

● రోజంతా పని చేస్తూనే ఉండకుండా, మధ్యమధ్య చిన్న చిన్న విరామాలు తీసుకోవడం అవసరం.ఇలా విశ్రాంతి తీసుకోవడం వల్ల మానసిక అలసట తగ్గి, పని మీద ఏకాగ్రత, సామర్థ్యం మెరుగవుతాయి.

● వారంలో కనీసం ఒక రోజు పూర్తిగా విశ్రాంతి తీసుకోవడం ఆరోగ్యానికి ముఖ్యం. ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్‌తో సమయం గడపడం మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతిలో నడక, తోటలో గడపడం, పనుల్లో బాగా బిజీగా ఉండే వారు... ఒకవేళ వాళ్లు మంచి యుక్తవయసులో ఉన్న యువత అయితే ట్రెక్కింగ్ లేదా హైకింగ్ వంటివి తమ ఒత్తిడిని తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. వీళ్లంతా ఒక స్నేహబృందంగా ఏర్పడి వెళ్లడం ఒత్తిడిని తగ్గించి మంచి ప్రయోజనాన్నిస్తుంది.

● శరీరానికి తగినంత నిద్ర తప్పనిసరి. ఎలాంటి అంతరాయం లేని 6 నుంచి 8 గంటల రాత్రి నిద్ర అవసరం. నిద్ర అనేది శరీరంలో, మెదడులో, కండరాల్లో పునరుత్తేజం తెచ్చే సహజ ప్రక్రియ.

● నిద్రలోనే మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. తగినంత నిద్రలేకపోతే ఇన్ఫెక్షన్లూ, దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు ఉంటాయని ఎన్నో అధ్యయనాలలో తేలింది.

● తగిన నిద్ర వలన జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం మెరుగవుతాయి.

● తక్కువగా నిద్ర పోయేవారిలో రక్తపోటు, షుగర్, ఊబకాయం, గుండె జబ్బులు, మైగ్రేన్ వంటి ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి.

● ప్రతిరోజూ రాత్రి ఒకే సమయానికి పడుకోవడం (సాధారణంగా రాత్రి 9 తర్వాత), ఉదయం ఒకే సమయానికి (సాధారణంగా ఉదయం 6 గంటలకు) నిద్రలేవడం చాలా ముఖ్యం. దీనివల్ల మన శరీర గడియారం (సర్కేడియన్ రిథమ్) సరిగ్గా పనిచేస్తుంది, నిద్ర నాణ్యత మెరుగవుతుంది.

● చాలా తక్కువ నిద్ర (నాలుగు గంటల వ్యవధి కంటే తక్కువ నిద్రించడం) కూడా మంచిది కాదు, అలాగే అవసరానికి మించిన నిద్ర (ఎనిమిది గంటల కంటే ఎక్కువగా నిద్రపోవడం) కూడా సమస్యలకు సంకేతం కావచ్చు. కొన్ని సందర్భాల్లో అధిక నిద్రకు డిప్రెషన్ వంటి మానసిక సమస్యలతో సంబంధం ఉండవచ్చు.

● ప్రతి వ్యక్తికి అవసరమైన నిద్ర కొంత భిన్నంగా ఉండవచ్చు. అయితే సాధారణంగా పెద్దలలో రోజుకు 7–9 గంటల నిద్ర ఆరోగ్యానికి అవసరమని నిద్ర వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మీ శరీరం సూచించే అవసరాన్ని గమనిస్తూ, క్రమబద్ధమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడమే మంచి ఆరోగ్యానికి మార్గం.

నిర్వహణ: యాసీన్

● మాస్కింగ్

ముసుగు వేయొద్దు మనసు మీద



'వాళ్లతో కష్టం లేండి' అంటుంటారు... ఉన్నదున్నట్టుగా మాట్లాడేవాళ్లను ఉద్దేశించి. సమాజంలో 'ముసుగు' వేసుకుని ఉండటం అవసరం. ఇష్టం ఉన్నా లేకున్నా అనుకూల వైఖరితో వ్యవహరిస్తే యాక్సెప్టెన్స్ ఉంటుంది. ఇది పురుషాధిపత్య సమాజం. అందుకే స్త్రీలు ఇంటా, బయట తమకు నచ్చినా నచ్చకపోయినా 'మనసుకు ముసుగు వేసి' లోన దుఃఖం ఉన్నా పైకి నవ్వుతూ కనిపించాలి. ఇది ఒక మేరకు మంచిదే అయినా కాలక్రమంలో మనసుకు వొత్తిడి తప్పదంటున్నారు మానసిక నిపుణులు.

చిన్నప్పుడు గుర్తు చేసుకోండి. ఏడ్వైనా నచ్చక ఏడిస్తే పెద్దవాళ్లు తిడతారు. అల్లరి చేస్తే తిడతారు. బంధువులు వచ్చినప్పుడు చనువుగా ఉంటే తిడతారు. లేకపోయినా తిడతారు. దీన్నిబట్టి 'మెదడు'కు అందే సజెషన్ ఏమిటి? నువ్వు నీలా కాదు... ఎదుటివాళ్లకు నచ్చేలా ఉండటమే బెటర్ అని. ఆడపిల్లలకైతే ఇలా భావాలను లోపల దాచుకోవడం చిన్నప్పటి నుంచే నేర్పుతారు. ఇదే పెరిగి పెద్దదయ్యే కొద్దీ స్వభావంగా మారుతుంది.

లోక రీతికి తగినట్టుగా, కామన్‌సెన్స్‌తో కొన్ని మనసులో దాచుకొని వ్యవహరించడం ప్రతి ఒక్కరూ చేసేదే. అయితే వ్యక్తిగతానికి వచ్చినప్పుడు... లేదా కుటుంబపరంగా, సామాజికంగా ఒక విషయంపై లోపల ఒక విధంగా ఉన్నా పైకి మరో విధంగా వ్యవహరించాల్సి వస్తే దానిని 'మాస్కింగ్' అంటారు సైకాలజీ పరిభాషలో. అంటే ముసుగు వేయడం.

స్త్రీలు- నెగెటివ్ భావాలు

పురుషులు తమ లోపల ఉన్న అసూయ, భయం, పిరికితనం, కోపం, అయిష్టాలను పైకి కనిపించనీయకుండా ముసుగు వేస్తారు నిజమే కానీ వారి కంటే స్త్రీలు ఈ విషయాలను ఎక్కువగా దాచుకొని మసలాల్సి వస్తుందని మానసిక శాస్త్ర పరిశోధనల్లో తేలింది. చదువు, పెళ్లి, కాపురం, ఉద్యోగం, స్నేహితులు, బంధువులు, ఆర్థికం... ఇలా అనేక విషయాల్లో స్త్రీలు తమ లోపల ఉన్న భావాలను దాచుకుని ముసుగు వేసుకొని బతుకుతారని, దానికి కారణం ఆ భావాలు బయటకు వెల్లడి చేస్తే మేలు కన్నా కీడు అధికమని అనుకోవడమే. ఇంత ఆధునిక కాలంలో కూడా 'ఇష్టం లేని పెళ్లి వద్దు' అని చెప్పే వీలు ఆడపిల్లలకు ఎంతమందికి ఉంది? వద్దని చెప్పినా ఉపయోగం ఉండదని మనసు మీద ముసుగు వేస్తారు.

మందకొడితనం

పరిస్థితులను గట్టెక్కించడానికి ఇలా 'ముసుగులు వేసుకోవడం' కొంతవరకూ మంచిదే కాని సుదీర్ఘ కాలం ఇదే వైఖరి కొనసాగితే స్త్రీలలో మానసిక జడత్వం వచ్చే అవకాశం ఉందని సైకియాట్రిస్టులు హెచ్చరిస్తున్నారు. ఆడవాళ్లు మేధో ఆలోచనలు, అత్యద్భుతమైన తెలివితేటలతో పుట్టినా అవన్నీ ఈ ముసుగు వేసే స్వభావం వల్ల సన్నగిల్లుతాయని ఒక రకంగా 'అన్‌రికగ్నైజ్డ్ ఆటిజమ్'కు లోనవుతారని అంటున్నారు. అంతేకాక విపరీతమైన అలసట, స్వయంగా ఆపాదించుకునే అనారోగ్యాలు వీరిని బాధిస్తాయట.

మంచీ ఉంది.. చెడూ ఉంది

పిల్లలు లోకం మెచ్చే వైఖరులతో పెరగాలని తల్లిదండ్రులు భావిస్తారు. కొత్త ఆలోచనలు, ప్రయోగాలు, ఇష్టాలు మనసులో ఉన్నా పిల్లలు మాస్క్ వేసుకొని, సమాజం ముందు తల్లిదండ్రులకు నచ్చినట్టుగా వ్యవహరించడం మొదలు పెట్టి మెల్లగా ఆ పరిధిలోనే ఉంటారు. అందరూ ఆనందంగా ఉన్న సమయంలో ఆనందాన్ని ముఖానికి పులుముకుంటే నష్టమేమీ లేదు కదా అని వీరి వాదన. అయితే ఈ 'మాస్కింగ్' అలవాటైతే కొంతకాలానికి మనిషి రెండు రకాల జీవితాలను జీవించాల్సి వస్తుందని సైకియాట్రిస్టులు అంటున్నారు. అందులో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియనంతగా వారు 'మాస్కింగ్'కు అలవాటు పడతారని, ఇది దీర్ఘకాలిక మానసిక సమస్యలకు దారి తీస్తుందని అంటున్నారు.

ముసుగు వెయ్యకుండా బతికితే...

ఎవరిని వారు ప్రేమించుకొని, గౌరవించుకుంటే ఈ మాస్కింగ్ అవసరమే లేదని నిపుణుల మాట. తమలో లేని గుణాల గురించి ఆలోచించడం మానేసి, ఉన్న గుణాల్లో మంచివాటిని మరింత మెరుగుపరుచుకోవడం, సామాజిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం చేస్తే ముసుగులు వేసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే నేర్పాలని అంటున్నారు. సమాజాన్నో, మరెవరినో ఇంప్రెస్ చేసేందుకు ముసుగులు వేసుకోవడం మొదలుపెడితే చివరకు మన అసలు ముఖం మరుగునపడి, కనిపించకుండా పోతుందని అంటున్నారు.

● సోషల్ మీడియా

యస్... ఇది నా డబ్బు!

పెళ్లికి ముందు చిన్నా చితకా ఖర్చులకు తల్లిదండ్రుల మీదే ఆధారపడేది అన్షుల్ పరేఖ్. పెళ్లి తరువాత భర్త మీదే ఆధారపడేది. 'ఇది నేను సొంతంగా సంపాదించిన డబ్బు' అనుకునే అవకాశం ఆమెకు ఎప్పుడూ రాలేదు. అయితే 52 ఏళ్ల వయసులో కంటెంట్ క్రియేషన్ ద్వారా డబ్బు సంపాదించే అవకాశం వచ్చింది. ఈ ఆనందాన్ని ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో పంచుకుంది పరేఖ్. గృహిణులు వారి అభిరుచులు, రోజువారీ అనుభవాలను పంచుకుంటూ ఎంతో కొంత డబ్బు సంపాదించుకునే అవకాశం కల్పించింది సోషల్ మీడియా. **వీడియో విషయానికి వస్తే...** ఫోన్ చూస్తున్న అన్షుల్ పరేఖ్‌ను 'ఏమైంది మమ్మీ?' అని అడుగుతుంది ఆమె కూతురు. 'నా జీవితంలో తొలి సంపాదనను 52 ఏళ్ల వయసులో, ఆరు నెలల్లో యూట్యూబ్ ద్వారా సంపాదించాను' అని తన సంతోషాన్ని కూతురితో కలిసి పంచుకుంది అన్షుల్. 'అమ్మను చూసి గర్వపడుతున్నాను' అని తల్లి గురించి చెప్పింది ఆమె కూతురు. 'కలలకు వయసు అడ్డంకి కాదు. కష్టపడితే చాలు అని మా అమ్మ నిరూపించింది' అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో క్యాప్షన్‌లో తల్లి గురించి ఎంతో మురిపెంగా రాసుకుంది కూతురు.

● సమ్‌థింగ్ స్పెషల్

సాగరంలో సాహస నృత్యం

పుదుచ్చేరికి చెందిన పదకొండు సంవత్సరాల తారుగై ఆరాధన 'అండర్ వాటర్' భరతనాట్యంతో ఆహా అనిపించడమే కాదు, ప్లాస్టిక్ పొల్యూషన్ గురించి ప్రచారం నిర్వహిస్తోంది. శిక్షణ పొందిన భరతనాట్య నృత్యకారిణి అయిన ఈ చిన్నారి సర్టిఫైడ్ డైవర్ కూడా. సముద్రజీవులకు ముప్పు కలిగించే ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన కలిగించడానికి నీటిలో 20 అడుగుల లోతున డైవింగ్, భరతనాట్యం చేసింది ఆరాధన. పూర్తిగా సాంప్రదాయ దుస్తులు, అలంకరణతో ఆరాధన చేసిన నృత్యం ఆహా అనిపించింది. శుభ భరద్వాజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ అండర్ వాటర్ భరతనాట్యం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'నృత్యాన్ని సముద్రాన్ని కాపాడుకునే మిషన్‌గా మార్చింది ఆరాధన' అని ప్రశంసించింది శుభ. 'చిన్న వయసులో ఆరాధన చేసిన సాహస నృత్యం అభినందనీయం' అన్నారు నెటిజనులు.

ముస్తఫిజుర్‌ను తప్పించిన కోల్‌కతా నైట్‌రైడర్స్

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై కొనసాగుతున్న దాడుల సెగ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు తగిలింది. 2026 సీజన్ కోసం వేలం ద్వారా ఎంపికైన ఏకైక బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తఫిజుర్ రహమాన్‌ను తమ జట్టునుంచి విడుదల చేస్తున్నట్లు కోల్‌కతా నైట్ రైడర్స్ యాజమాన్యం ప్రకటించింది. ఇరు దేశాల మధ్య మారిన పరిస్థితుల నేపథ్యంలో ముస్తఫిజుర్‌ను ఐపీఎల్‌లో ఆడించరాదంటూ కొంత కాలంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. బంగ్లా పేస్ బౌలర్ బరిలోకి దిగితే టీమ్ యజమాని షారుఖ్ ఖాన్‌పై కూడా దాడులు చేస్తామంటూ పలు చోట్ల హెచ్చరికలు జారీ అయ్యాయి. వీటిని దృష్టిలో ఉంచుకుంటూ అతడిని తప్పించాలంటూ స్వయంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కేకేఆర్ యాజమాన్యానికి సూచించింది. అతడి స్థానంలో మరో ఆటగాడిని ఎంచుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు కూడా బోర్డు స్పష్టం చేసింది. దాంతో లీగ్ నిబంధనలు అనుసరిస్తూ తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు నైట్‌రైడర్స్ వెల్లడించింది. వేలంలో ముస్తఫిజుర్‌ను కేకేఆర్ రూ.9.20 కోట్లకు సొంతం చేసుకుంది. మరో వైపు శుక్రవారం ప్రకటించిన బంగ్లాలో భారత్ పర్యటన సాగుతుందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టి20 ప్రపంచకప్‌లో ఆ జట్టుతో భారత్ తలపడుతుందా అనే అంశంపై కూడా చర్చ మొదలైంది.

గిల్, శ్రేయస్ సిద్ధం

సిరాజ్‌కు మళ్లీ దక్కిన చోటు ● తిలక్‌వర్మ, రుతురాజ్‌లపై వేటు
న్యూజిలాండ్‌తో వన్డేలకు భారత జట్టు ప్రకటన

ముంబై: శుబ్‌మన్ గిల్ మళ్లీ వన్డే కెప్టెన్‌గా భారత జట్టు బాధ్యతలు నిర్వర్తించేందుకు సిద్ధమయ్యాడు. మెడ నొప్పి కారణంగా దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరమైన గిల్ ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. దాంతో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అతను సారథిగా బరిలోకి దిగుతాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు రాహుల్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. కివీస్‌తో సిరీస్‌లో తలపడే 15 మంది సభ్యుల భారత జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన చివరి వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటినుంచి ఆటకు దూరమైన అతను ఇటీవలే సాధన మొదలు పెట్టాడు. గాయంనుంచి కోలుకున్న తర్వాత బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో అతని రీహాబిలిటేషన్ కొనసాగింది. అయితే శ్రేయస్ ఆడటం అతను పూర్తిగా ఫిట్‌గా మారడం, దీనికి సంబంధించి సీఓఈ ఇచ్చే సర్టిఫికెట్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే క్రమంలో శ్రేయస్ మంగళవారం నుంచి జైపూర్‌లో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగుతాడు. మరో వైపు అదే రోజు గిల్ కూడా జైపూర్‌లోనే గోవాతో జరిగే మ్యాచ్‌లో ఆడతాడు. నిజానికి శనివారమే సిక్కింతో జరగాల్సిన మ్యాచ్‌లోనే గిల్ ఆడాల్సి ఉన్నా...కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యానికి గురి కావడంతో చివరి నిమిషంలో మ్యాచ్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

షమీకి నో చాన్స్...

వన్డే జట్టులో పునరాగమనాన్ని ఆశిస్తున్న సీనియర్ పేసర్ మొహమ్మద్ షమీకి మరోసారి నిరాశే ఎదురైంది. విజయ్‌హజారే ట్రోఫీలో ఆడిన ఐదు మ్యాచ్‌లలో కలిపి 11 వికెట్లు తీసినా...సెలక్టర్లు అతడిని పరిగణనలోకి తీసుకోలేదు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత షమీ టీమిండియాలో చోటు కోల్పోయాడు. మరో వైపు హైదరాబాద్ పేసర్ మొహమ్మద్ సిరాజ్ తిరిగి జట్టులోకి వచ్చాడు. ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్ ఆడిన సిరాజ్‌కు ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో చోటు కల్పించలేదు. అయితే విజయ్‌హజారే ట్రోఫీలో హైదరాబాద్ ఆడిన తొలి నాలుగు మ్యాచ్‌లకు దూరమైనా సరే...సెలక్టర్లు సిరాజ్ వన్డే ఆటపై నమ్మకం ఉంచారు.

బుమ్రా, పాండ్యాలకు విశ్రాంతి...

వచ్చే నెలలో ప్రారంభమయ్యే టి20 వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని కీలక ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేస్తున్న సెలక్టర్లు ఈ సారి కూడా దానిని అనుసరించారు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ తరహాలోనే ఇక్కడ కూడా విశ్రాంతి కల్పించారు. మరో వైపు చాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలు ఆడని ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కూడా ఎంపిక చేయలేదు. ఒక మ్యాచ్‌లో 10 ఓవర్లు బౌలింగ్ చేసేంత ఫిట్‌నెస్‌ను హార్దిక్ ఇంకా అందుకోలేదని సీఓఈ ఇచ్చిన సూచనను సెలక్టర్లు పరిగణనలోకి తీసుకున్నారు.

సెంచరీ బాదినా...

గత వన్డే సిరీస్‌తో పోలిస్తే ముగ్గురు ఆటగాళ్లు తమ స్థానాలు కోల్పోయారు. రిషభ్ పంత్ ఆటపై చర్చ జరుగుతున్నా...రెండో వికెట్ కీపర్‌గా అతను తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అయితే మరో వికెట్ కీపర్ ధ్రువ్ జురేల్‌పై వేటు పడింది. హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ కూడా టీమ్‌లో స్థానం కోల్పోయాడు. తిలక్‌ను విశాఖపట్నంలో మూడో వన్డేకు తుది జట్టులోకి తీసుకున్నా...బ్యాటింగ్ రాకపోగా, జురేల్‌కు వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశమే రాలేదు. మరో వైపు దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో సెంచరీ సాధించినా రుతురాజ్ గైక్వాడ్‌పై కూడా వేటు పడింది. మిడిలార్డర్‌లో శ్రేయస్ రాకతో రుతురాజ్ స్థానం కోల్పోక తప్పలేదు. భారత్ న్యూజిలాండ్ మధ్య ఈ నెల 11, 14, 18 తేదీల్లో వరుసగా వడోదర, రాజ్‌కోట్, ఇండోర్‌లలో వన్డేలు జరుగుతాయి.

భారత జట్టు వివరాలు

శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్.

6, 6, 6, 6, 6, 4

● ఓవర్లో 34 పరుగులు బాదిన హార్దిక్ పాండ్యా
● 92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్సర్లతో 133

రాజ్‌కోట్: భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన స్థాయిని ప్రదర్శిస్తూ దేశవాళీ క్రికెట్‌లో బరోడా తరఫున మరోసారి చెలరేగిపోయాడు. విజయ్ హజారే వన్డే టోర్నీలో భాగంగా శనివారం విదర్భతో జరిగిన మ్యాచ్‌లో అతను సెంచరీతో సత్తా చాటాడు. బరోడా 71/5తో కష్టాల్లో ఉన్న స్థితిలో బరిలోకి దిగిన హార్దిక్...92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్సర్లతో 133 పరుగులు సాధించాడు. 69 బంతుల్లోనే అతని సెంచరీ పూర్తయింది. ఈ క్రమంలో విదర్భ లెఫ్టార్మ్ స్పిన్నర్ పార్థ్ రేఖడే వేసిన 39వ ఓవర్లో హార్దిక్ ఐదు సిక్సులు, ఫోర్ కొట్టాడు. అతను వరుసగా 6, 6, 6, 6, 6, 4 బాదడంతో ఈ ఓవర్లో మొత్తం 34 పరుగులు రావడం విశేషం. అయితే హార్దిక్ మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో బరోడా 50 ఓవర్లలో 9 వికెట్లకు 293 పరుగులు చేయగలిగింది. అనంతరం 41.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 296 పరుగులు సాధించిన విదర్భ విజయాన్నందుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమన్ మోఖడే (121 బంతుల్లో 150 నాటౌట్; 17 ఫోర్లు, 4 సిక్సులు) సెంచరీ సాధించగా...అథర్వ తైడే (65), ధ్రువ్ షోరే (65 నాటౌట్) అండగా నిలిచారు.

భారత కుర్రాళ్ల విజయం

● 25 పరుగులతో దక్షిణాఫ్రికా ఓటమి
● అండర్-19 వన్డే సిరీస్

బెనోనీ: అండర్-19 వరల్డ్ కప్‌కు ముందు సన్నాహకంగా దక్షిణాఫ్రికాతో మొదలైన వన్డే సిరీస్‌లో భారత యువ జట్టు శుభారంభం చేసింది. శనివారం జరిగిన తొలి వన్డేలో భారత అండర్-19 జట్టు 25 పరుగుల తేడాతో (డక్‌వర్త్ - లూయిస్ ప్రకారం) దక్షిణాఫ్రికా అండర్-19పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 301 పరుగులకు ఆలౌటైంది. హర్‌వంశ్ పంగాలియా (95 బంతుల్లో 93; 7 ఫోర్లు, 2 సిక్సులు) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఇతర బ్యాటర్లలో ఆర్ఎస్ అంబరీశ్ (79 బంతుల్లో 65; 7 ఫోర్లు) అర్ధ సెంచరీ సాధించగా, కనిష్క్ చౌహాన్ (23 బంతుల్లో 32; 3 ఫోర్లు), ఖిలాన్ పటేల్ (12 బంతుల్లో 26; 3 సిక్సులు) ధాటిగా ఆడారు. సఫారీ బౌలర్లలో జేజే బాసన్ 4 వికెట్లతో భారత్‌ను పడగొట్టాడు. అనంతరం దక్షిణాఫ్రికా 27.4 ఓవర్లలో 4 వికెట్లకు 148 పరుగులు చేసింది. జోరిక్ వాన్ షావిక్ (72 బంతుల్లో 60 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీ చేయగా, అర్మాన్ మనక్ (59 బంతుల్లో 46; 4 ఫోర్లు) రాణించాడు. భారత్ తరఫున దీపేశ్ దేవేంద్రన్ 2 వికెట్లు తీయగా, ఖిలాన్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది. ఈ దశలో ముందుగా ఉరుములు, మెరుపుల కారణంగా ఆట ఆగిపోయింది. ఆ తర్వాత వర్షం కూడా రావడంతో అంపైర్లు పూర్తిగా మ్యాచ్‌ను రద్దు చేయక తప్పలేదు. ఆట నిలిచిపోయే సమయానికి డక్‌వర్త్ - లూయిస్ నిబంధనల ప్రకారం దక్షిణాఫ్రికా గెలవాలంటే 174 పరుగులు చేయాల్సి ఉంది. అయితే జట్టు లక్ష్యానికి 26 పరుగులు వెనుకబడి ఉండటంతో ఓటమి ఖాయమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ముందంజ వేయగా...రెండో వన్డే ఇదే మైదానంలో సోమవారం జరుగుతుంది.

నేటి నుంచి 'ఎలైట్' జాతీయ బాక్సింగ్

న్యూఢిల్లీ: భారత అత్యుత్తమ బాక్సర్లు పాల్గొంటున్న 'ఎలైట్' జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే ఈ పోరులో పురుషుల, మహిళల విభాగాల్లో మన అత్యుత్తమ ఆటగాళ్లంతా పోటీ పడుతున్నారు. ఈ నెల 10 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తారు. మహిళల విభాగంలో మాజీ ప్రపంచ చాంపియన్, తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్, ప్రస్తుత వరల్డ్ చాంపియన్ జాస్మీన్ లంబోరియా, ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్, వరల్డ్ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేతలు పూజ రాణి, పర్వీన్, మాజీ ప్రపంచ చాంపియన్ నీతూ ఘంఘస్, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత ప్రీతి పన్వర్ బరిలోకి దిగుతున్నారు. పురుషుల విభాగంలో ప్రపంచ చాంపియన్‌షిప్ రజత పతక విజేత అమిత్ పంఘాల్, ఆసియా క్రీడల కాంస్యపతక విజేత నరేందర్ బెర్వాల్‌తో పాటు హితేశ్, సచిన్, అభినాశ్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ టోర్నీలో ప్రదర్శనను బట్టి ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాక్సర్లను ఎంపిక చేయనున్నారు. పతకాలు నెగ్గిన ప్లేయర్ల కోసం ప్రత్యేకంగా జాతీయ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తారు.

మరిన్ని క్రీడా వార్తలు
సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా


● రజనీకాంత్

భలే చాన్స్

ప్రముఖ నటుడు రజనీకాంత్‌ని డైరెక్ట్ చేసే భలే చాన్స్ అందుకున్నారు యువ దర్శకుడు శిబి చక్రవర్తి. రజనీకాంత్ నటించనున్న 173వ చిత్రం గురించి ఇటీవల పలు వార్తలు ప్రచారం అయిన విషయం తెలిసిందే. నటుడు కమల్‌హాసన్ తన రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మించనున్నారు. ఈ మూవీకి సుందర్. సి దర్శకత్వం వహించనున్నట్లు తొలుత ప్రకటన వెలువడింది. కమల్‌హాసన్, రజనీకాంత్‌తో సుందర్.సి కలిసి ఉన్న ఫోటోలను కూడా రిలీజ్ చేశారు. అయితే ఈ చిత్రం నుంచి సుందర్ వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత ఈ మూవీకి 'డ్రాగన్' ఫేమ్ అశ్వద్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నట్లు ప్రచారం జరిగింది. కాగా ఇప్పుడు శిబి చక్రవర్తి తెరపైకి వచ్చారు. శివ కార్తికేయన్ హీరోగా 'డాక్టర్, డాన్' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారాయన. నిజానికి ఇంతకుముందే రజనీ కోసం ఓ మంచి కథను సిద్ధం చేశారు దర్శకుడు. కాగా రజనీకాంత్ చిత్రానికి శిబి చక్రవర్తి దర్శకత్వం వహించనున్నట్లు కమల్‌హాసన్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమాని 2027 పొంగల్‌కి విడుదల చేస్తామని కమల్ పేర్కొన్నారు.

– సాక్షి సినిమా, చెన్నై

బర్త్ డే స్పెషల్


● 'హైందవ'లో సాయి శ్రీనివాస్

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టిన రోజు (జనవరి 3) సందర్భంగా ఆయన నటిస్తున్న 'హైందవ, రామమ్, టైసన్ నాయుడు' సినిమాల అప్‌డేట్స్ ఇచ్చారు మేకర్స్. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రాల్లో 'హైందవ' ఒకటి. లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ మూవీలో సంయుక్త హీరోయిన్. శివన్ రామకృష్ణ సమర్పణలో మూన్‌షైన్ పిక్చర్స్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. జనవరి 3న సాయి శ్రీనివాస్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. అదేవిధంగా లోకమాన్య దర్శకత్వంలో సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న చిత్రం 'రామమ్'. 'ది రైజ్ ఆఫ్ అకీరా' అన్నది ట్యాగ్ లైన్. దోనేపుడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ వేణు దోనేపూడి నిర్మిస్తున్నారు. శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ లుక్‌ని రిలీజ్ చేసింది యూనిట్. అలాగే సాగర్ కె చంద్ర దర్శకత్వంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న సినిమా 'టైసన్ నాయుడు'. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్.

రెబెకా వచ్చేశారు

'కేజీఎఫ్, కేజీఎఫ్ 2' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత యష్ హీరోగా నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కియారా అద్వానీ, నయన తార, హూమా ఖురేషి, తారా సుతారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో తెరకెక్కుతోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ కె.నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్, కన్నడ భాషల్లో నేరుగా, హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో డబ్బింగ్ వెర్షన్‌ని మార్చి 19న రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి నాడియా పాత్రలో నటిస్తోన్న కియారా అద్వానీ, గంగ పాత్ర చేస్తున్న నయనతార, హూమా ఖురేషి నటిస్తున్న ఎలిజిబెత్ పాత్రలకు సంబంధించిన లుక్స్‌ని విడుదల చేశారు. తాజాగా తారా సుతారియా చేస్తున్న రెబెకా పాత్రను పరిచయం చేశారు మేకర్స్. ఈ సందర్భంగా గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ–''తారా సుతారియా నటిస్తున్న తొలి పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'. ఆమె కెరీర్‌లో ఇదొక కొత్త అధ్యాయం. తను ప్రతి విషయాన్ని సునిశితంగా గమనించేది. రెబెకా పాత్రలో తను జీవించింది. తన నటన నన్ను ఎంతో ఆశ్చర్యపరిచింది. సినిమా విడుదల తర్వాత ప్రేక్షకులనూ ఆశ్చర్యపరుస్తుందనటంలో సందేహం లేదు'' అని చెప్పారు.

● తారా సుతారియా

● జన నాయకుడు పోస్టర్

ఐ యామ్ కమింగ్

తమిళ హీరో విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాగయన్'. ఈ మూవీ తెలుగులో 'జన నాయకుడు' టైటిల్‌తో విడుదల కానుంది. పూజా హెగ్డే హీరోయిన్. బాబీ డియోల్, మమితా బైజు, ప్రియమణి, ప్రకాష్‌రాజ్ ఇతర పాత్రల్లో నటించారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో వెంకట్ కె.నారాయణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. శనివారం ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'ఆడపిల్లలకు భయం ఉండకూడదు సార్.. విజ్జిని పులి పులిలాగా పెంచాలి, నా కూతుర్ని టచ్ చేయమన్నది ఎవరు?.. ఎవరు?', 'విజ్జికి ఉన్న భయం వెనక ఏదో పెద్ద కారణం ఉంది.. అది తెలిస్తే ఈ దేశానికి రాబోయే ప్రాబ్లమ్‌ని కూడా అడ్డుకోవచ్చు', 'నిన్ను నాశనం చేస్తాను.. అవమానిస్తాను అని ఎవడు చెప్పినా సరే.., తిరిగి వెళ్లే ఐడియానే లేదు', 'ఐ యామ్ కమింగ్' అన్న డైలాగ్స్ 'జన నాయకుడు' సినిమా ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమాకు సంగీతం: అనిరుధ్ రవిచందర్.

మాటలు లేని గాంధీ టాక్స్

● విజయ్ సేతుపతి

● అరవింద్ స్వామి

విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితీ రావ్ హైదరి, సిద్ధార్థ్ జాధవ్ ముఖ్య తారలుగా నటించిన తాజా చిత్రం 'గాంధీ టాక్స్'. కిషోర్ బెలేకర్ దర్శకత్వంలో జీ స్టూడియోస్ నిర్మించిన ఈ మూవీ విడుదల తేదీ ఫిక్స్ అయింది. ఈ నెల 30న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. చిత్ర దర్శకుడు కిషోర్ బెలేకర్ మాట్లాడుతూ–'' నిశ్శబ్దాన్ని నమ్మి 'గాంధీ టాక్స్'ని రూపొందించాం. మూకీ నేపథ్యంలో నటన, భావోద్వేగాలను బేస్ చేసుకుని ఈ సినిమా చేశాను. ఈ కొత్త ప్రయత్నంలో భాగం కావటానికి నటీనటులు ముందుకు రావటంతో పాటు సున్నితమైన భావాలను చక్కగా పలికించారు. ఏఆర్ రెహమాన్‌గారి సంగీతం.. సినిమా కథను చెప్పే వాయిస్‌గా మారింది. జీ స్టూడియోస్, మీరా చోప్రాగారి సహకారంతో ధైర్యంగా ఈ కొత్త ప్రయత్నం చేశాం. ఇది భారతీయ సినిమాకు కొత్త భాష, దిశను తెలియజేస్తుంది'' అని తెలిపారు.

నటిస్తూనే ఉంటాను – రాజేంద్రప్రసాద్

● మహదేవ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, ఉదయ్ శర్మ

''కుటుంబ నేపథ్యంలో రూపొందిన సినిమాలను ఆదరించడానికి తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. ఈ నేపథ్యంలో మా 'సఃకుటుంబానాం' చిత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి చూస్తుండటం నాకు మరింత ఆనందాన్ని ఇస్తోంది. నేను బతికున్నంత కాలం నా తెలుగు ప్రేక్షకుల కోసం నటిస్తూనే ఉంటాను'' అని నటుడు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'సఃకుటుంబానాం'. ఉదయ్ శర్మ రచన, దర్శకత్వంలో హెచ్. మహదేవ గౌడ్ నిర్మించిన ఈ మూవీ ఈ నెల 1న విడుదలైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఉదయ్ శర్మ, మహదేవ్ గౌడ్, రామ్ కిరణ్, నవీన్ జీవీ మాట్లాడుతూ–''మా సినిమా విజయానికి కారణమైన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇంకా చూడని వారు మా చిత్రాన్ని చూడాలి'' అని కోరారు.

ఈరోజు కోసమే ఎదురు చూశాను – శ్రీ నందు

''ఈరోజు కోసమే 18 ఏళ్లుగా ఎదురు చూశాను. ఒక బ్లాక్ బస్టర్‌తో ప్రేక్షకుల ముందు మాట్లాడాలని, సక్సెస్ ఇచ్చిన డైరెక్టర్‌కి థ్యాంక్స్ చెప్పాలని ఎదురు చూశాను. అది 'సైక్ సిద్ధార్థ'తో రావడం హ్యాపీ. మా మూవీని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్న ఆడియన్స్‌కి థ్యాంక్స్'' అని శ్రీ నందు చెప్పారు. ఆయన హీరోగా యామినీ భాస్కర్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ మూవీ ఈ నెల 1న విడుదలయింది. ఈ సందర్భంగా నిర్వహించిన న్యూ ఇయర్ బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్‌లో వరుణ్ రెడ్డి మాట్లాడుతూ–''అరుపులు, కేకలు పెట్టే టాలీవుడ్ ఆడియన్స్‌కి మా చిత్రం అంకితం'' అని చెప్పారు. ''మా సినిమాకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తోంది'' అని యామినీ భాస్కర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెంకట్ సిద్ధారెడ్డి పేర్కొన్నారు.

● శ్రీ నందు, యామినీ భాస్కర్

యాక్షన్ కామెడీ


● సత్య, రియా సింఘా

హాస్య నటుడు సత్య హీరోగా, మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'జెట్లీ'. 'మత్తు వదలరా' మూవీ ఫేమ్ రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ (నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి) సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. ఈ మూవీ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో రితేష్ రానా మాట్లాడుతూ–''సత్య అభిమానులకు చెబుతున్నా.. మార్నింగ్ హెవీ బ్రేక్ ఫాస్ట్ చేసే అలవాటు లేకపోతే మా మూవీ మార్నింగ్ షోకి రాకండి. ఎందుకంటే మేము మార్నింగ్ షోతో మీకు ఫుల్ మీల్స్ పెడతాం'' అని తెలిపారు. ''ఈ మూవీలో యాక్షన్‌లో కూడా కామెడీని ఫీల్ అవుతారు'' అన్నారు సత్య. ''ఈ వేసవిలో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాం'' అని చెర్రీ పేర్కొన్నారు. ''ఈ సినిమాతో తెలుగులోకి రావడం సంతోషంగా ఉంది'' అని రియా సింఘా చెప్పారు.

వేసవిలో దిల్ దియా


● చైతన్యారావు, సందీప్ రెడ్డి వంగా

చైతన్యారావు మదాడి హీరోగా కె.క్రాంతి మాధవ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు 'దిల్ దియా' టైటిల్ ఖరారైంది. 'ఎ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్‌లైన్. ఇరా, సఖి, జెస్సీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పూర్ణ నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ని దర్శక-నిర్మాత సందీప్‌రెడ్డి వంగా విడుదల చేసి, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ''నేటి ట్రెండ్‌కు తగినట్లు ప్రేమ, మోహం, వైఫల్యం, ఆత్మగౌరవం వంటి అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం సాగుతుంది. వేసవిలో ఈ మూవీ రిలీజ్ అవుతుంది'' అని యూనిట్ పేర్కొంది.

SSC PHYSICAL SCIENCE - PLAN OF ACTION

The Physical Sciences textbook consists of a total of 8 chapters: Chemical Reactions and Equations; Acids, Bases, and Salts; Metals and Non-metals; Carbon and its Compounds; Reflection and Refraction of Light; The Human Eye and the Colorful World; Electricity; and Magnetic Effects of Electric Current. Students should develop a complete understanding of all questions across all chapters.

Key Areas of Focus

Concepts in chapters such as Reflection and Refraction of Light, Types of Chemical Reactions, Magnetic Effects of Electric Current, The Human Eye and the Colorful World, and Metals and Non-metals are easy to understand. Therefore, all concepts within these should be learned thoroughly. Learning definitions, formulas, and fundamental concepts in every chapter will make it easier to answer Short Answer and Very Short Answer questions.

Important Diagrams to Practice

You must learn the following diagrams:

- Electrolysis process.
- Conduction of electricity in an acid solution.
- Reaction of acids with metals.
- Ray diagrams related to light.
- The human eye and diagrams related to visual defects.

Creative Thinking

Questions are designed to assess students' creative values and aesthetic sense. Therefore, every student should practice thinking independently to write answers. Students should try to formulate various types of questions on these topics themselves, seeking help from teachers if needed.

Examination Pattern

The 10th Class Public Examination Physical Science paper is for 50 marks with a duration of 2 hours. The paper is designed based on 7 Academic Standards.

The paper consists of four types of questions:

- Essay Questions (8 Marks)
- Short Answer Questions (4 Marks)
- Very Short Answer Questions (2 Marks)
- Objective/Very Brief Questions (1 Mark)

Section-wise Breakdown

- **Section I:** Contains 8 one-mark questions (Q. Nos. 1 to 8). Three are from Physics and five are from Chemistry. These include multiple-choice, fill in the blanks, matching, and small diagram-based questions. No choice is available.
- **Section II:** Contains two-mark questions (Q. Nos. 9 to 11). Two are from Physics and one is from Chemistry. No choice is available.
- **Section III:** Contains three 4-mark questions (Q. Nos. 12 to 14). Question No. 12 specifically requires drawing diagrams and labeling parts; this question has an internal choice (one from Physics and one from Chemistry). Q.No :13 related to information skills from physics or chemistry most probably reflection and refraction of light and carbon and its compounds chapters. Q.No: 14 related to Applications from physics or chemistry most probably reflection and refraction of light or Acids, Bases and salts.
- **Section IV:** Contains three 8-mark questions (Q. Nos. 15 to 17).
  - Q15: Two questions from Physics (Internal Choice).
  - Q16: Two questions from Chemistry (Internal Choice).
  - Q17: Two questions based on experimental skills (one Physics, one Chemistry) with an internal choice.

Subject-Specific Tips

- **Chemistry:** Thoroughly study formulas and balanced equations in "Acids, Bases, and Salts" and "Chemical Reactions." In "Carbon Compounds," learn functional groups and their prefixes/suffixes.
- **Physics:** Be prepared for numerical problems in "Light" and "Electricity" chapters.
- **Information Skills:** Questions regarding data/information skills are likely to come from Electricity, Light, and Acids, Bases, and Salts.
- **Applications:** Learn the uses of salts, mirrors, and lenses.
- Students must aim to write answers quickly and accurately to complete all 17 questions within the 2-hour limit.

---

1. CHEMICAL REACTIONS AND EQUATIONS

1 Mark Questions

1. What type of chemical reaction is rusting?

A. During rusting both oxidation and reduction take place hence rusting is redox reaction.

2. Name the substance which is reduced in the equation

$CuO + H_2 \longrightarrow Cu + H_2O$

A. CuO

3. Why keeping food in air tight containers?

A. Oxidation of food Can be slow down.

4. Predict, Exhalation air is hotter than inhalation air in respiration process?

A. Exhalation air is hotter than inhalation air because it absorbs heat from the respiratory system and the body during gas exchange.

5. What happened when iron nails is exposed in air or atmosphere? Predict.

A. Iron reacts with oxygen and moisture, forming iron oxide (rust).

6. Why do we apply paint on iron articles?

A. By applying paint on iron articles, they can be prevent from corrosion. paint does not allow air and moisture to came in contact with the surface of iron.

7. Why Should a magnesium ribbon be cleaned before burning in air?

A. Magnesium is a metal and formation of white layer of magnesium oxide on its surface.

8. Oil and fat containing food items are flushed with nitrogen why?

A. Avoid rancidity because oil and a fat containing food items are oxidised, they become rancid and their smell and taste change. So, oil and fat containing food items are flushed with nitrogen.

9. Why do Silver, gold and platinum not corrode in moist air?

A. They have very low in the reactivity series of metals.

2 Marks Questions

1. What is precipitate? Give example.

A.
- precipitate is an insoluble solid that forms during a chemical reaction in a liquid solution.
- It appears as a solid material setting out of the Solution.
- Precipitates are formed when two solutions react to produce an insoluble compound.
- **Ex:** $BaCl_2 + Na_2SO_4 \longrightarrow BaSO_4 + 2\,NaCl$.

2. What do you mean by corrosion? How can you prevent it ?

A. Corrosion: When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.
ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

3. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

4. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:

1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$

2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$

3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

5. Give two examples for oxidation - reduction

reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$
Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced. Aluminum is Oxidize.

6. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

7. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.
Ex: Brass, Bronze and Steel.

8. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction
Ex.
Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphate and sodium chloride.

$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 \downarrow + 2NaCl$
(Precipitate)

9. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

4 Marks Questions

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

8 Marks Questions

1. Explain the following chemical Reactions with example.
1) Chemical combination
2) Chemical decomposition
3) Chemical displacement
4) Chemical double displacement

A. Chemical combination Reaction:
A Reaction in which a single product is formed from two or more reactants is known as combination reaction.
Ex: Calcium oxide reacts vigorously with water to produce slaked lime releasing a large amount of heat.
$CaO + H_2O \rightarrow Ca(OH)_2$
Burning of coal.
$C + O_2 \rightarrow CO_2$

Chemical Decomposition Reaction:
A chemical in which a Single reactant breaks down to give simple products is called chemical decomposition reaction.
Ex:
on heating lead Nitrate, reddish brown forms of No_2 with a pungent smell are evolved and a yellow residue remains in the test tube.
$2Pb(NO_3)_2 \rightarrow 2PbO + 4NO_2 + O_2$.
Decomposition of calcium carbonate to calcium Oxide and carbon dioxide on heating.

$CaCO_3 \xrightarrow{heat} CaO + CO_2$

Chemical displacement Reaction:
A reaction in which the atom or a set of atom is displaced by another atom in a molecule is called chemical displacement reaction.
Ex:
Iron has displaced another element copper From copper sulphate solution.

$Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
Lead has displaced copper from copper chloride
$Pb + CuCl_2 \rightarrow PbCl_2\,(aq) + Cu$.

Chemical double displacement reaction:
The reaction in which two compounds react by an exchange of ions to form two new compounds are double displacement reactions.
Ex:
Sodium sulphate and Barium chloride are reacting and exchange their ions
$Na_2SO_4 + BaCl_2 \rightarrow BaSO_4 + 2NaCl$
Sodium Chloride and silver Nitrate are reacting and exchange their ions.
$NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

i) $\text{Calcium hydroxide}_{(aq)} + \text{Nitric acid}_{(aq)} \rightarrow \text{Water}_{(\ell)} + \text{Calcium nitrate}_{(aq)}$

ii) $\text{Magnesium}_{(s)} + \text{Iodine}_{(g)} \rightarrow \text{Magnesium Iodide}_{(s)}$

iii) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

iv) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

A. *i)* $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$
Double displacement reaction.

ii) $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$
Chemical combination Reaction.

iii) $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)} \uparrow$
Chemical displacement Reaction

iv) $Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$
Chemical displacement Reaction

3. Explain the following with suitable examples.
a) Oxidation b) Reduction
c) Corrosion d) Rancidity

A: a) Oxidation Reactions: In oxidation reactions, Substance gains oxygen or loses hydrogen.
Ex: ▪ Combustion of Hydrogen
$2H_2(g) + O_2(g) \rightarrow 2H_2O(g)$
▪ Oxidation of Iron
$4Fe(s) + 3O_2(g) \rightarrow 2Fe_2O_3(S)$

b) Reduction Reactions: In reduction reactions, a Substance loses oxygen or gains hydrogen.
Ex: ▪ Reduction of Copper(II) oxide by Hydrogen
$CuO(s) + H_2(g) \rightarrow Cu(s) + H_2O(g)$
▪ Reduction of zinc oxide by Carbon:
$ZnO + C \rightarrow Zn + CO$

c) Corrosion: Corrosion is the process by which metals deteriorate and weaken due to a chemical reaction with their environment, typically with oxygen and moisture.
Ex: ▪ Rusting of iron is a common example of corrosion.

d) Rancidity: Rancidity is the development of an unpleasant odor or taste in fats, oils, or food products due to oxidation.
Ex: ▪ The development of a state taste in old exposed Cooking oil is an example of rancidity.

AV Sudhakar
School Assistant (PS),
ZPPHS Chennarayunipalem,
Bogole (M), SPSR Nellore

Daily Quiz 4

1. **Which of the following statements is true about Green Which mean Time (GMT)?**
   A) It's based on the local time at the Royal Observatory in Paris
   B) It's the time at 0° longitude
   C) It's used as a reference time world wide
   D) Both B and C
2. **Which mountain range runs parallel to India's west coast?**
   A) Eastern Ghats B) Western Ghats
   C) Himalayas D) Aravalli Range
3. **Which physiographic division is known for its fertile alluvial plains?**
   A) Himalayas
   B) Indo-Gangetic Plains
   C) Deccan Plateau
   D) Coastal Plains
4. **The Thar Desert is primarily located in the state of...**
   A) Rajasthan B) Gujarat
   C) Maharashtra D) Punjab
5. **Which is NOT a perineal river**
   A) Ganga B) Brahmaputra
   C) Godavari D) Indus

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

వధువు కావలెను

కులపట్టింపు లేదు/హిందూ/34Y/6'ft/ M.Tech/ Software జాబ్ & బిజినెస్ 2.5 L(pm), 25Cr ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు (డైరెక్ట్) సంప్ర. 6304162893/9030832815 [H-983684]

రెడ్డి 34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్టుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-563]

దూదేకుల 32, 5'6", డిగ్రీ, ఓన్ హౌస్ బిజినెస్ ల్యాండ్స్ ప్రాపర్ వరంగల్ డిస్ట్రిక్ట్ వరునికి తగిన వధువు కావలెను. కట్నం, కుల ప్రసక్తి లేదు (Except sc) Self Ph: 8985773533 [HA-801310]

SC హిందు మాల: C.A/C.Govt.Asst. మేనేజర్/ మిధాని/12 Lakhs. PA/6" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 9908222406 [HA-15578]

SC హిందు మాదిగ: కట్నం ప్రసక్తి లేదు/ M.E/ C.Govt. లోకో పైలెట్/రైల్వే/ 80,000/-pm/5'11" ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 6305007091 [HA-15578]

ముదిరాజ్: M.Tech/Govt.Asst. ఇంజినీర్/ జెన్‌కో/20 Laksh. PA/ 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-15578]

యాదవ: కట్నప్రసక్తి లేదు/ M.Tech (సివిల్)/C.Govt.ఇంజినీర్/రైల్వే/ 80,000/-pm/5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-15578]

తెలుగు, దేవాంగ, A.P వరుడుకు (కులం పట్టింపు లేదు)41 Yrs, 5'5" ఫెయిర్, M.Tech, MCA, IRPM, Govt.Job, 4Cr. మంచి వ్యక్తిత్వం గుణం గల వధువు కావలెను. (డైరెక్ట్) Ph: 7036361292 [HA-15578]

SC మాదిగ & క్రిస్టియన్ : కట్నప్రసక్తి లేదు/ B.Tech(సివిల్)/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 20 Laksh. PA/ 5'8" ఎత్తు/28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 6304407230 [HA-15578]

SC మాల & క్రిస్టియన్ : కట్నప్రసక్తి లేదు/ M.Tech(IIT)/ C.Govt. Sr.ఇంజినీర్/ రైల్వే/20 Laksh. PA/ 5'8" ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-15578]

45సం॥ / రెడ్డి /B.Tech/సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/Salary: ₹ 1 lakh-P.M./ తగిన వధువు కావలెను. కుల, కట్నం ప్రసక్తి లేదు. Direct Contact: 7337586682. [A-779551]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6' 2", Rich Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, BE(IIIT), 28,5'11", Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BE, MS, 29, 5' 11", Engineer, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 26, 5' 4", Doctor, Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BS, 27, 5' 8", Manager, Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 25, 5' 3", 40 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 28, 6', Sr. SWE, 400 K, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 27, 5'10", SWE, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 30, 5' 11", USA, Rich Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MBA, 35, 5' 8", Hyderabad, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", Amazon, 250 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 28, 5' 5", AI Engineer, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 27, 5' 6", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE MSc (BITS), 30, 5' 5", SWE, 20 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

బిసి, కుల పట్టింపు లేదు విడోయర్, వయస్సు 60 సం.లు పెన్షనర్ వరునకు OC/BC వధువు కావలెను. డైరెక్ట్ (నో బ్రోకర్స్). సంప్ర: 8309158580 [HA-15584]

మాదిగ /B.Tech/C.Govt. Manager/ కెనరా బ్యాంక్/98000/-PM/5'10" ఎత్తు/28 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. 7780299703 [HA-15584]

29/ M.S, Engineer, Works in Germany. Hei: 5'.10.6" employed. need a bride with good education backup. con: visweshpadala4@gmail.com [SCA25010557]

Kamma/Converted Christian/ 49Y/5'7"/ USA Citizen/ Widower/Very Rich & Well Settled Working as Software Architect in USA. Seeking Bride, Caste No Bar. WhatsApp: +91-7032123063 [HA-801310]

★★

6వేల నియోగి బ్రాహ్మణ 36 సం॥ 5"7", MBA, ప్రైవేట్ జాబ్, 50వేలు PM, అనూరాధ 2వ పాదం, కౌశికస గోత్రం వరుడుకు వధువు కావలెను. శాఖ, కట్నం ప్రసక్తి లేదు. 98856 91115, 81253 88109 [B-1190087]

వరుడు కావలెను



కుల, ఆస్తి, పట్టింపులేదు Govt. జాబ్ వెల్ సెటిల్డ్, ఫ్లాట్స్, రెంట్స్, 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ఇల్లరికం OK ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. 9154535707 [HA-821227]

రెడ్డి/విడో/A: 45, Degree/ బిజినెస్ & స్థిరాస్తి గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) కుల, ఆస్తి పట్టింపు లేదు/అన్ని వయస్సుల వారికి సంబంధాలు మా వద్ద కలవు. ఫోన్: 9063623252 [HA-801310]

రెడ్డి 2వ(కుల ఆస్తి పట్టింపు లేదు) Age: 32, Q: Pharmacy /Own Business & Property's గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం) OK అన్ని, వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9100502526 [HA-801310]

రెడ్డి విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/Age: 35, Qly: Degree, Job కలిగిన అందమైయిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా OK) ఫోన్: 8074131208 [HA-801310]

రెడ్డి/విడో/50Y/ ఎర్రని ఛాయ/ప్రభుత్వ ఉద్యోగం/ సొంత ఇల్లు/వ్యవసాయ భూములు గల మంచి ఆర్థిక స్తోమత గల వెల్ సెటిల్డ్ వధువుకి స్నేహపూర్వకమైన వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 8008392861 [HA-821227]

రెండో పెళ్లి/విడో/55Y/ గుంటూరు/లెక్చరర్/సొంత ఇల్లు (రెంట్స్), వెల్ సెటిల్డ్ పిల్లలు లేని బాధర బంధీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును). 8519803423 [HA-821227]

వైశ్య/49Y/విడో/సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/సొంత 5 Star Hotel/52 Acres Land /21 Lax Income గల వధువుకి FC/BC వరుడు కావలెను. 9030505826 [HA-821227]

క్రిస్టియన్ మాల: ఏకైక కుమార్తె/M.A/ C.Govt. ఇన్స్‌పెక్టర్/GST Dept/ 90,000/-pm/ 5'4" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-15578]

రజక: B.Tech/C.Govt. బ్యాంక్ మేనేజర్/SBI/ 60,000/- pm/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400 [HA-15578]

క్రిస్టియన్ మాదిగ: MBBS/ VPSC/ IRS/C. Govt. Asst. కమిషనర్/ఇన్‌కమ్ ట్యాక్స్ Dept/ 1Lakh.pm/5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-15578]

కుల పట్టింపు లేదు/21Y&22Y&24Y&25Y&26Y&27Y 28Y&29Y&30Y&31Y&33Y&34Y&36Y& 37Y&39Y&40Y&41Y&42Y&43Y&45Y&47Y& 48Y &49Y&50/"మా సేవ" (Since 1998): Ph: 9291503949 [HA-15584]

మాల/కుల ప్రసక్తి లేదు/MBBS,PG/C. Govt. మెడికల్ ఆఫీసర్/రైల్వే/1Lakh. PM/5'5 ఎత్తు/26 సం.ల, అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 9908222406. [HA-15584]

వేదికలు

కమ్మ, కాపు & రెడ్డి పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Lakshmi. Ph: 7093016945/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15579]

USA,UK, Canada, AUS పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Lakshmi. Ph: 7093016945/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15579]

Christian పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam, Ph: 7032712544/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15579]

Divorcee & Widowed పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Lakshmi. Ph: 7093016945/ Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15579]

మాదిగ-మాల పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 7032712544/Blue Trend Matrimonial(P)/Ltd. [HA-15579]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర. 8688006130 [HA-821227]

Personal Service : సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, లోకల్ అన్ని కులాలు, అన్ని ప్రాంతాల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 70937 22724. [T-1434]

రెడ్డి&BC, ఇతర అన్ని కులాలకు సంవత్సరాల నుండి సంబంధాలు చూస్తున్నాం. కాబట్టి మీకు కావాలనుకుంటే మంచి సంబంధాల కొరకు సం.ప్ర. 9502732389 [HA-15584]

150రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. ✆ 94418 29644, 98490 58673, 94407 85888, 94936 61288 W. జిల్లాల వారీగా ఏజెంట్స్ కావలెను. [B-1096]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-26వ తేదీ ఉ॥ 10 గం॥లకు 68వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ॥ 2 గం॥లకు 23వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, KBN కాలేజీలో జరుగును. ✆ 99895 00130, 81064 54284 [B-1133]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహవేదిక మాత్రమే. ప్రకటన దారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యా సాధ్యాలు, వధూవరుల వివరాల ను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

సీఐ అయితే ఏంటి.. ఏం పీక్కుంటావ్

- అనంతపురం సీఐపై టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అనుచరుడు వీరంగం
- జెడ్పీ సమావేశ మందిరం వద్ద రెచ్చిపోయిన బొజ్జ మైసూరారెడ్డి

టూటౌన్ సీఐ శ్రీకాంత్‌పై రెచ్చిపోతున్న టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అనుచరుడు బొజ్జ మైసూరారెడ్డి

అనంతపురం: 'నువ్వు సీఐ అయితే ఏంటి? ఏం పీక్కుంటావ్!' అంటూ టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అనుచరుడు, ఆ పార్టీ కడప పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి నోరుపారేసుకున్నారు. జెడ్పీ కార్యాలయం ఆవరణలోనే అనంతపురం టూటౌన్ సీఐ శ్రీకాంత్‌పై బూతుపురాణం విప్పారు. ఇంత జరిగినా అతన్ని రాచమర్యాదలతో జెడ్పీ సమావేశంలోకి స్వయాన ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పిలుచుకెళ్లడం విమర్శలకు తావిచ్చింది. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై ఒంటికాలిపై లేస్తూ అక్రమ కేసులు బనాయించే సీఐ శ్రీకాంత్ తనపై టీడీపీ నేత బొజ్జ మైసూరారెడ్డి రెచ్చిపోయినా కనీసం మందలించే సాహసం కూడా చేయలేకపోయారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం అనంతపురంలోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. దీనికి టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అనుచరులతో కలసి హాజరయ్యారు. సమావేశ మందిరంలోకి ప్రజాప్రతినిధులు, సభ్యులు మినహా ఇతరులు వెళ్లకూడదని సీఐ శ్రీకాంత్ అభ్యంతరం తెలిపారు. దీంతో టీడీపీ నాయకుడు బొజ్జ మైసూరారెడ్డి రెచ్చిపోయారు. డ్యూటీలో ఉన్న పోలీసు అధికారిపైనే బూతులు తిడుతూ దాడి చేయబోయాడు. 'సమావేశంలోకి వెళ్లకుండా ఆపడానికి నువ్వెవరు? మేం కూడా నీలాగే డ్యూటీలో ఉన్నాం. ఏయ్.. నువ్వు సీఐ అయితే ఏంటి? ఏం పీక్కుంటావ్!' అంటూ రౌడీయిజం ప్రదర్శించాడు. సభ్యులు తప్ప మరెవరినీ లోపలకు అనుమతించరాదని కలెక్టర్ ఆదేశాలిచ్చారని సీఐ శ్రీకాంత్ చెబుతున్నా.. మైసూరారెడ్డి వినకుండా 'నువ్వెంత మమ్మల్ని ఆపడానికి! మాకు కుర్చీలేదని చెప్పడానికి నువ్వెవడు' అంటూ చెలరేగిపోయాడు. ఇంతలో పోలీసులు వచ్చి బయటకు గెంటే ప్రయత్నం చేశారు. వెంటనే ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి సమావేశం నుంచి బయటకు వచ్చి బొజ్జ మైసూరారెడ్డిని లోపలికి తీసుకెళ్లారు. పోలీసులను తన అనుచరుడు తీవ్ర అవమానానికి గురి చేసినప్పటికీ.. ఎమ్మెల్సీ మాత్రం అతనికే వత్తాసు పలికారు.

బండ బూతులతో రెచ్చిపోయినా..

టీడీపీ నాయకుడు బొజ్జ మైసూరారెడ్డి సీఐ శ్రీకాంత్‌ను బాహాటంగా దుర్భాషలాడినా పోలీసుల్లో ఎలాంటి చలనం కనిపించలేదు. అతనిపై కేసు నమోదు చేయకపోగా.. రాచ మర్యాదలతో సమావేశ మందిరంలోకి పంపించారు. బండ బూతులతో పబ్లిక్‌గా రెచ్చిపోయినా సీఐ శ్రీకాంత్ అతనిపై ఫిర్యాదు చేసే సాహసం చేయలేకపోయారు. అధికార పార్టీకి జీహుజూర్ అంటూ సదరు నేతను అత్యంత గౌరవంగా సమావేశంలోకి పంపించి స్వామిభక్తి ప్రదర్శించారు. టీడీపీ నాయకులపై ఒకలా.. వైఎస్సార్‌సీపీ నాయకులపై మరొకలా వ్యవహరిస్తూ నాలుగో సింహం పూర్తిగా పక్షపాతంగా విధులు నిర్వహిస్తోందనే విమర్శలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ఇళ్లను తొలగించారని టవరెక్కి నిరసన

సెల్ టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న దళిత యువకులు

ఆకివీడు : అధికారులు తమ ఇళ్లను అన్యాయంగా తొలగించారని నిరసిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులోని పిల్లలమర్రి అగ్రహారం వీధిలో శనివారం కొందరు వ్యక్తులు సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఆకివీడులో ఇటీవల అధికారులు ఆక్రమణల పేరిట పలు ఇళ్లను తొలగించారు. అయితే రాస్తారోకో చేసేవారిని అడ్డుకునేందుకు యత్నించడంతో వారు టవర్ ఎక్కి నిరసన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వచ్చి తమ సమస్యలను పరిష్కరించే వరకు దిగమని పట్టుబట్టారు. భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు, ఆకివీడు రూరల్ సీఐ జగదీశ్వరరావు.. సీడీఎంఎఫ్ అధ్యక్షుడు అజయ్ బాబు, రాజేష్ ఖన్నాతో పాటు బాధిత కుటుంబాలతో మాట్లాడి సామరస్యంగా చర్చించుకుందామని చెప్పినా వారు వినలేదు. సుమారు ఆరు గంటలకు పైగా బాధితులకు మద్దతుగా టవర్ ఎక్కి ఆందోళన చేస్తున్న పాస్టర్ ఎండీ ఇస్మాయిల్, జోసఫ్, బి.తేజ, మహేష్‌తో జిల్లా రెవెన్యూ అధికారి బీఎస్ఎన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడి సోమవారం భీమవరం కార్యాలయానికి రావాలని సూచించడంతో ఆందోళన విరమించారు. అంతకుముందు బాధిత కుటుంబాల వారు స్థానిక జాతీయరహదారిపై రాస్తారోకో చేపట్టగా తహసీల్దార్ ఎండీ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు బాధితులతో మాట్లాడారు. స్థానిక ఎస్ఐ హనుమంతు నాగరాజు, ఉండి ఎస్ఐ నజీరుల్లా, కాళ్ల ఎస్ఐ శ్రీనివాస్ శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్చడం చట్టవిరుద్ధం

హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం

సాక్షి, అమరావతి: అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మార్చడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మారుస్తూ జారీ చేసిన జీవో, తదనుగుణంగా వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి మండలం, దిగువ బత్తినవాండ్ల పల్లికి చెందిన న్యాయవాది బండ్రేవు వెంకట నారాయణరెడ్డి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. గతంలో రాయచోటిని జిల్లా కేంద్రంగా నిర్ణయించిన సమయంలో అప్పటి ప్రభుత్వం ప్రజలందరి అభిప్రాయాలను స్వీకరించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ప్రజల న్యాయబద్ధమైన ఆకాంక్షలను కాలరాసినట్టుగా ఉందన్నారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు వచ్చే వారం విచారణ జరిపే అవకాశం ఉంది.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

రెండు ఘటనల్లో 14 మంది మావోయిస్టుల మృతి

సచిన్ మంగ్డూ (ఫైల్)

హుంగా, ముచ్చకి మృతదేహాలు

దుమ్ముగూడెం : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా , బీజాపూర్ జిల్లాల్లో శనివారం జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కుంట – కిష్టారం అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది చనిపోగా, బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందనే పక్కా సమాచారంతో పాలోడి – పూటుక్ పల్లి అటవీ ప్రాంతంలో సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్‌జీ బలగాలు గాలిస్తుండగా శనివారం తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో పావలూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఉదయం 8 గంటల వరకు భీకరంగా ఎదురుకాల్పులు జరిగాయి. అనంతరం ఆ ప్రదేశం నుంచి 12 మంది మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో కుంట ఏరియా కార్యదర్శి సచిన్ మంగ్డూతో పాటు కమిటీ సభ్యులు మృతి చెందారని సమాచారం. గతంలో కుంట ఏఎస్పీ ఆకాశ్‌రావు గిరిపుంజేను హత్య చేసిన మావోయిస్టు కమాండర్లు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో హతమైనట్లు తెలిసింది. ఇక బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో పామేడు ఏసీఎం మడకం హుంగా, ఏరియా కమిటీ సభ్యురాలు మడకం ముచ్చకి మృతి చెందారు.

మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు

బర్సె దేవా, కంకనాల రాజిరెడ్డి సహా లొంగిపోయిన 20 మంది మావోలు

హైదరాబాద్‌లో డీజీపీ ఎదుట లొంగిపోయిన కంకణాల రాజిరెడ్డి దంపతులు

సాక్షి, హైదరాబాద్: మడావి హిడ్మా అనుచరుడు పీజీఎల్ఏ బెటాలియన్ కమాండర్ బడ్సె సుక్క అలియాస్ దేవా (బర్సె దేవా), దర్శన్, మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకనాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, ఆయన భార్య అడ్లూరి ఈశ్వరి అలియాస్ రంకో సహా మొత్తం 20 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. 2 ఎల్ఎంజీలతో పాటు అమెరికాలో తయారైన కోల్ట్ రైఫిల్, ఇజ్రాయెల్ దేశంలో తయారైన టవర్ రైఫిల్, 8 ఏకే 47లు, 10 ఇన్సాస్‌లు, 8 ఎస్ఎల్ఆర్ (సెల్ఫ్ లోడింగ్ రైఫిల్)లు, 4 బీజీఎల్ (బ్యారెల్ గ్రనేడ్ లాంచర్)లు, 11 సింగిల్ షాట్‌లు, రెండు గ్రనేడ్లు, ఒక ఎయిర్‌గన్, 93 మ్యాగ్జిన్‌లు, 2,206 తూటాలను మావోయిస్టులు పోలీసులకు అప్పగించారు. తాను అనారోగ్య కారణాలతోనే లొంగిపోతున్నట్టు రాజిరెడ్డి తెలిపారు.

రాంబిల్లి సెజ్‌లో అగ్ని ప్రమాదం

ఎస్‌వీఎస్ ఫార్మాలో చెలరేగుతున్న మంటలు

సాక్షి, అనకాపల్లి: అనకాపల్లి జిల్లా రాంబిల్లి సెజ్‌లో లాలం కోడురు గ్రామ సమీపంలో గల ఎస్‌వీఎస్ ఫార్మాలో శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. కెమికల్ ఫ్యాక్టరీలో 10 రియాక్టర్లు పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. భయభ్రాంతులకు గురైన కార్మికులు పరుగులు తీశారు. 4–మిథైల్–2సైనో బైఫినైల్ ఉత్పత్తి ప్రక్రియలో సెంట్రిఫ్యూజ్ వద్ద టోలున్ సాల్వెంట్ మిశ్రమంలో రియాక్షన్ కారణంగా మంటలు చెలరేగినట్టు అధికారులు చెబుతున్నారు. సాల్వెంట్ స్పిన్నింగ్ జరుగుతున్న సమయంలో నైట్రోజన్ లేకపోవడంతోనే అగ్ని ప్రమాదం సంభవించినట్లు పేర్కొన్నారు. ఇందులో మొత్తం 25 మంది కార్మికులు పనిచేస్తుండగా, ప్రమాద సమయంలో 16 మంది ఉన్నట్లు యాజమాన్యం తెలిపింది. రెండు గంటలకు పైగా శ్రమించి ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.20 కోట్ల నష్టం జరిగినట్లుగా అంచనా వేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఆరా తీశారు.

చంద్రబాబు పాలనలో ఆర్యవైశ్యులపై విచ్చలవిడిగా దాడులు

వ్యాపారాలను అడ్డుకుంటూ బెదిరిస్తున్న టీడీపీ కూటమి నేతలు

- వారికే వత్తాసు పలుకుతున్న పోలీసులు, అధికారులు
- దొనకొండ మండలంలో డీలర్‌షిప్ వదులుకోవాలని బెదిరించడం దుర్మార్గం
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి: చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని ఆర్యవైశ్యులపై దాడులు మితిమీరిపోయాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు టీడీపీ నేతలు ఆర్యవైశ్యులపై దాడులకు పాల్పడుతున్నారని, మరోవైపు అధికారులు, పోలీసులను అడ్డంపెట్టుకుని వేధిస్తున్నారని మండిపడ్డారు. దర్శి నియోజకవర్గంలో డీలర్‌షిప్ వదులుకోవాలని శ్రీరామ్ వెలుగొండ రామయ్యను బెదిరించడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక వీడియో విడుదల చేశారు. 'మొన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా పొదిలిలో వ్యాపారి అవినాష్, ఆయన తండ్రిపై అమానుషంగా దాడి చేసి కొట్టారు. నేడు దర్శి నియోజకవర్గంలోని గంగదేవిపల్లిలో దశాబ్దకాలంగా రేషన్ డిపో నిర్వహిస్తున్న శ్రీరామ్ వెలుగొండ రామయ్యపై వేధింపులకు పాల్పడ్డారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీలర్‌షిప్ వదులుకోవాలని శ్రీరామ్ వెలుగొండ రామయ్యను బెదిరించారు. లేకపోతే ఆయన కుమారుడిని కిడ్నాప్ చేస్తామని హెచ్చరించారు. వారి బెదిరింపులు భరించలేక శ్రీరామ్ వెలుగొండ రామయ్య ఇల్లు వదిలి వెళ్లి దేవస్థానంలో తలదాచుకున్నారు. టీడీపీ కూటమి నేతలకు పోలీసులు అండగా నిలుస్తున్నారు.' అని వెలంపల్లి ఆగ్రహం వ్యక్తంచేశారు.

బతకాలంటేనే భయపడుతున్న ఆర్యవైశ్యులు

'రాష్ట్రంలో రోజుకు ఒకచోట ఆర్యవైశ్యులపై దాడులు జరుగుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు రక్షణ లేదు. అసలు ఈ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులు బతకాలంటే భయపడుతున్నారు. వరుస దాడులపై ఆర్యవైశ్య సంఘాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇంత ఘోరం జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వంలోని ఆర్యవైశ్య మంత్రి, ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారు? ఎందుకని ప్రశ్నించడం లేదు? పొదిలిలో ఆర్యవైశ్యులపై దాడి చేసిన ఎస్ఐపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్యవైశ్యులపై దాడులను అరికట్టాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులమంతా కలిసి తిరుగుబాటు చేస్తాం' అని వెలంపల్లి హెచ్చరించారు.

రాయుడి హత్యలో బొజ్జల సుధీర్‌రెడ్డే సూత్రధారి

- శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద కుట్ర
- నా భార్య రాజకీయ జీవితాన్ని సమాధి చేయడమే వారి లక్ష్యం
- మా వద్ద అన్ని ఆధారాలున్నాయి..
- జనసేన బహిష్కృత నేత కోట వినుత భర్త చంద్రబాబు

కోట చంద్ర బాబునాయుడు

ఏర్పేడు: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రైవర్ రాయుడు హత్యలో శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డే ప్రధాన సూత్రధారి అని, తమ వద్ద ఉన్న అన్ని ఆధారాలు ఉన్నాయని, త్వరలోనే వాటిని బయటపెట్టి నిర్దోషిత్వం నిరూపించుకుంటామని జనసేన పార్టీ బహిష్కృత నేత కోట వినుత భర్త కోట చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన శనివారం మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు. అందులో మాట్లాడుతూ... ''నా భార్య వినుత రాజకీయంగా ఎదుగుతుండడం ఓర్వలేక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఇదంతా చేశారు. ఆమెను అడ్డు తొలగించేందుకు డ్రైవర్ రాయుడు హత్యకు కుట్ర చేసి, అందులో మమ్మల్ని ఇరికించేలా పక్కా స్క్రిప్ట్ రచించి అధికార బలంతో అమలు చేశారు. మా పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చకముందే... రాయుడిది హత్యనా? ఆత్మహత్యనా? అని పోలీసులు తేల్చకముందే సుధీర్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మాపై ఆరోపణలు చేశారు. ఆయన వ్యాపారాలన్నీ చెన్నై కేంద్రంగా చేస్తున్నారు. అక్కడినుంచే మాపై కుట్ర చేశారు. రాయుడిని మేమే హత్య చేసి ఉంటే శ్రీకాళహస్తి నుంచి 150 కి.మీ. దూరంలోని చెన్నై వెళ్లి మృతదేహాన్ని పడేయాల్సిన అవసరం ఏముంది?'' అని కోట చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఈ ఉదంతంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాత్రపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి వన్‌టౌన్ సీఐ గోపీని చెన్నై పంపి, అక్కడి పోలీసులతో ఎమ్మెల్యే మంతనాలు జరిపించారని, విచారణ ద్వారానే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

మా కారు డ్రైవర్‌తో ఆయనకు పనేంటి?

జూన్ 25న తన మామ నగరం భాస్కర్‌కు ప్రమాదం జరగడంతో చెన్నై అపోలో ఆస్పత్రిలో చేర్చి వారం పాటు అక్కడే ఉండి వైద్యం చేయించామని కోట చంద్రబాబునాయుడు తెలిపారు. అప్పటి నుంచి ఆస్పత్రి పనిపైనే చెన్నై తరచూ వెళ్లామని వెల్లడించారు. సుధీర్‌రెడ్డికి అనుచరులే సరిగా గుర్తుండరని, తమ కారు డ్రైవర్‌తో ఆయనకు పనేంటని ప్రశ్నించారు. రాయుడిని సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చాలాసార్లు ఇంటికి పిలిపించుకుని తమపై కుట్రకు బీజం వేశారని ఆరోపించారు.

కోట చంద్రబాబు నాయుడు మాట్లాడిన వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- హైకోర్టులో ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ పిటిషన్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన తరగతులకు (బీసీలు) జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సమగ్ర కులగణన, సామాజిక–ఆర్థిక–రాజకీయ సర్వే పూర్తిచేయకుండానే ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవడం బీసీల హక్కులను హరించడమేనంటూ ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర విభాగం గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సర్వేను తక్షణమే పూర్తి చేసి, ఆ సర్వే ఆధారంగా బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన హైకోర్టును కోరారు.

ఈ ప్రక్రియ పూర్తయ్యేంతవరకూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు సోమవారం విచారణ జరపనుంది.

వెనెజువెలా.. టార్గెట్ ఆయిలా?

డ్రగ్స్ .. వలసలపై పోరు, దేశ భద్రతకు ముప్పు మొదలైన అంశాల వల్లే వెనెజువెలాపై దాడికి పాల్పడినట్లు అమెరికా చెబుతున్నప్పటికీ నిజంగా కారణాలు అవేనా? లేక వేరే ఏవైనా ఉన్నాయా? అనే సందేహాలు నెలకొన్నాయి. వెనెజువెలాలో పుష్కలంగా ఉన్న చమురు నిల్వలే టార్గెట్‌గా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ పోరుకు తెరతీసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. తద్వారా ప్రపంచ ముడిచమురు మార్కెట్లో ఒపెక్ (ఆయిల్ ఎగుమతి దేశాల) ఆధిపత్యానికి గండి కొట్టి, అమెరికా కొత్త ఆయిల్ కింగ్‌గా మారే ప్రయత్నం చేయొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెనెజువెలాపై అమెరికా దాడి దరిమిలా ప్రపంచ ముడిచమురు మార్కెట్లో చోటు చేసుకునేందుకు అవకాశమున్న పరిణామాలపై కథనం. - సాక్షి, బిజినెస్ డెస్క్

- ప్రపంచంలోనే అత్యధికంగా వెనెజువెలాలో చమురు నిల్వలు
- వాటిని గుప్పిట్లో ఉంచుకోవడం ద్వారా ఆయిల్ మార్కెట్‌పై ఆధిపత్యానికి అమెరికా ప్రయత్నం
- అదే జరిగితే తగ్గనున్న ఒపెక్ దేశాల ప్రాబల్యం
- రష్యా, చైనాకూ ప్రతికూలం

అమెరికాకు ఎందుకు ఆసక్తి..

ప్రపంచంలోనే అమెరికా అత్యధికంగా రోజుకు 20–22 మిలియన్ బ్యారెళ్లు (ఎంఎంబీపీడీ) ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వెనెజువెలా తయారు చేసే రకం ఆయిల్‌ని కొంత దిగుమతి చేసుకుంటోంది. అమెరికా తయారు చేసే లైట్ స్వీట్ రకం ముడిచమురు.. పెట్రోల్‌లాంటి వాటి తయారీకి మాత్రమే ఉపయోగపడుతుంది. డీజిల్‌తో పాటు ఫ్యాక్టరీలు ఇతరత్రా అవసరాలకు కావాల్సిన ప్రొడక్టులను ఉత్పత్తి చేయాలంటే వెనెజువెలా సరఫరా చేసే హెవీ, సోర్ రకం క్రూడాయిల్ ముఖ్యం. పలు అమెరికన్ రిఫైనరీలు.. వెనెజువెలా హెవీ ఆయిల్‌ని ప్రాసెస్ చేయడానికి అనువుగా నిర్మితమై ఉన్నాయి. తమ దేశపు ఆయిల్‌తో పోలిస్తే వెనెజువెలా ఆయిల్‌తోనే అవి సమర్ధవంతంగా పని చేయగలవు. దానికి తగ్గట్లుగానే మిగతా దేశాలతో పోలిస్తే సమీపంలోనే ఉన్న వెనెజువెలా నుంచి అమెరికా రోజుకు 1.02 లక్షల బ్యారెళ్ల ఆయిల్‌ని దిగుమతి చేసుకుంటోంది. ఇప్పుడు ఈ దాడి వల్ల అగ్రరాజ్యానికి, దాని మిత్ర దేశాలకు, ముఖ్యంగా వెనెజువెలా ఎకానమీకి కూడా ప్రయోజనాలు చేకూరవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. అమెరికా తదితర దేశాలకు చెందిన ఆయిల్ కంపెనీలు వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ఆ దేశంలో ఉత్పత్తి కూడా గణనీయంగా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఫలితంగా ధరలు అదుపులో ఉంటాయంటున్నారు.

అపార ఆయిల్.. ఖనిజ నిల్వలు

ప్రపంచంలోనే అత్యధికంగా వెనెజువెలాలో 303 బిలియన్ బ్యారెళ్లకు పైగా చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా చమురు నిక్షేపాల్లో ఇది ఐదో వంతు. అదే అమెరికా, రష్యాలో చెరి 80 బిలియన్ బ్యారెళ్లు ఉండగా.. సౌదీ అరేబియాలో 267 బిలియన్ బ్యారెళ్ల మేర నిక్షేపాలు ఉన్నాయి. అత్యధికంగా చమురు నిల్వలు ఉన్నప్పటికీ, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే పరిస్థితి లేక వెనెజువెలా ఆయిల్ పరిశ్రమ అనేక సంవత్సరాలుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతూనే ఉంది. సరైన నాయకత్వం లేకపోవడం, అవినీతి, అమెరికా ఆంక్షలు, పరిశ్రమలోకి పెట్టుబడులు రాకపోవడం మొదలైనవి ఇందుకు కారణం. ఫలితంగా, 25 ఏళ్ల క్రితం రోజుకు 3 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును ఉత్పత్తి చేసిన వెనెజువెలా ప్రస్తుతం ఒక మిలియన్ బ్యారెళ్ల స్థాయికి పడిపోయింది. ఇలా ఉత్పత్తి చేసే ఆయిల్‌లో సింహభాగాన్ని (రోజుకు 6,00,000 బ్యారెళ్లు) చైనా దిగుమతి చేసుకుంటోంది. వెనెజువెలా ప్రభుత్వానికి రుణాలు ఇవ్వడం ద్వారా ఆ దేశపు ఆయిల్ రంగంలో చైనా గణనీయంగా ఇన్వెస్ట్ చేసింది. ఇక వెనెజువెలాలో ముడిచమురుతో పాటు అరుదైన ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఈ ఖనిజ సంపద విలువ దాదాపు 1.36 లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో ఉంటుందని అంచనా.

మనపై ఎఫెక్ట్ ఏంటంటే..

భారత్‌కి కూడా వెనెజువెలా నుంచి రోజుకు సుమారు 60,000 నుంచి 1,00,000 బ్యారెళ్ల (బీపీడీ) మేర సరఫరా అవుతోంది. మనం క్రూడాయిల్ దిగుమతుల్లో ఇది సుమారు 2–3 శాతం ఉంటుంది. 2024లో వెనెజువెలా నుంచి 1.76 బిలియన్ డాలర్ల విలువ చేసే ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఒకవేళ వెనెజువెలా ఆయిల్‌పై పూర్తి స్థాయిలో ఆంక్షలు అమలైతే మధ్యప్రాచ్యదేశాల నుంచి అధిక ప్రత్యామ్నాయాలను కొనుగోలు చేయాల్సి రావచ్చు. దీనితో సుమారు 10 బిలియన్ డాలర్ల వరకు దిగుమతుల బిల్లు భారం పెరగొచ్చని అంచనా. అటు వెనెజువెలా కోవకి చెందినది కాకపోయినప్పటికీ రష్యా నుంచి కూడా చమురు దిగుమతులను పెంచుకోవడం ద్వారా లోటును భర్తీ చేసుకునే వీలున్నా, ప్రస్తుతం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయాలంటూ మనపై అమెరికా ఒత్తిడి తెస్తున్న కారణంగా ఇలాంటి అవకాశాలపై కొంత సందేహాలు నెలకొన్నాయి.

తాత్కాలికంగా రేట్లకు రెక్కలు..

వెనెజువెలా సరఫరా చేసేది స్వల్పమే అయినా అది కూడా నిల్చిపోతే చమురు రేట్లు తాత్కాలికంగా, బ్యారెల్‌కి 3–5 డాలర్ల మేర పెరిగే అవకాశం ఉంది. కానీ ఇప్పటికే మార్కెట్లో ఓవర్–సప్లై నెలకొనడంతో పాటు ఒపెక్ దేశాలు ఆ మేరకు అదనంగా ఉత్పత్తి పెంచితే ధరలు మళ్లీ సాధారణ స్థాయికి తిరిగి రావచ్చు. అయితే, వెనెజువెలా ఉత్పత్తి చేసే క్రూడాయిల్ రకం ప్రత్యేకమైనది కావడం వల్ల దానిపైనే ఆధారపడిన వర్గాలపై కొంత ప్రభావం పడనుంది.

రష్యాకు చెక్..

రష్యా ఆయిల్ కూడా దాదాపు వెనెజువెలా క్రూడాయిల్ తరహాలోనే ఉంటుంది. అందుకే భారత్, చైనాలాంటి దేశాలు అక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. వెనెజువెలాలో ఉత్పత్తి పెరిగితే అది రష్యాకి ప్రత్యామ్నాయంగా తయారవుతుంది. ఇప్పటిదాకా రష్యా దగ్గర కొంటున్న దేశాలు నెమ్మదిగా వెనెజువెలావైపు మళ్లుతాయి. ఫలితంగా రష్యా ఎకానమీ దెబ్బతింటుంది. అలాగే ఉక్రెయిన్ మీద యుద్ధం చేసే సామర్థ్యాలు కూడా సన్నగిల్లుతాయి. ఆ విధంగా రష్యాని అమెరికా కట్టడి చేసినట్లవుతుంది. అదే సమయంలో అత్యధిక నిల్వలున్న వెనెజువెలాను గుప్పిట్లో ఉంచుకోవడం ద్వారా అంతర్జాతీయంగా క్రూడాయిల్ మార్కెట్‌పైనా ఆధిపత్యం దక్కించుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే అగ్రరాజ్యంలో షెల్ ఆయిల్ ఉత్పత్తి బూమ్ వల్ల మార్కెట్ ఆధిపత్యం ఒపెక్ దేశాల నుంచి కొంత అమెరికాకు వెళ్లిపోయింది. ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద ఉత్పత్తిదారుగా అమెరికా మారింది. రాబోయే రోజుల్లో వెనెజువెలాలోని చమురు నిక్షేపాలు, అమెరికా, దాని మిత్ర దేశాల చేతిలోకి వెళ్తే.. అంతర్జాతీయంగా ఆయిల్ మార్కెట్ తీరుతెన్నులు మారిపోవచ్చు. భవిష్యత్తులో ఒపెక్, దాని మిత్ర దేశాల సామర్థ్యాలను బలహీనపర్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



కరాకస్‌లో పేలుళ్ల శబ్దాలు విని పరుగులు తీస్తున్న స్థానికులు

వెనెజువెలాపై అమెరికా భీకర దాడులు

దేశాధ్యక్షుడు బందీ

ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

యుద్ధనౌకలో మదురో దంపతులు న్యూయార్క్‌కు తరలింపు

కరాకస్: ఎన్నో యుద్ధాలను ఆపానంటూ నోబెల్ శాంతి బహుమతికి అర్హుడనని జబ్బలు చరుచుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అందుకు పూర్తి భిన్నంగా సమీప దేశంపై ఏకపక్షంగా దాడి చేసి ఏకంగా దేశాధినేతను బందీగా పట్టుకొని ప్రపంచ దేశాలను విస్మయపరిచారు. అమెరికాలోకి మాదకద్రవ్యాల సరఫరాను హోరెత్తించి పరోక్షంగా హింసను ప్రేరేపిస్తున్నారని ఆరోపిస్తూ వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో నివాసంపై శుక్రవారం అర్ధరాత్రి దాటాక అమెరికా సైన్యం మెరుపుదాడులు చేసింది. మదురోతోపాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌నూ బందీలుగా పట్టుకుంది. కరాకస్ సిటీలోని ఫోర్ట్ టియూనా సైనిక స్థావరంలోని సొంతింట్లో ఉన్న మదురో దంపతులను అమెరికా సైన్యం బందీలుగా పట్టుకున్నట్లు వెనెజువెలా అధికార పార్టీ నేత నహూమ్ ఫెర్నాండెజ్ వెల్లడించారు. అంతకుముందు కరాకస్ సిటీపై అమెరికా యుద్ధవిమానాలు బాంబుల వర్షం కురిపించాయి. భారీ స్థాయిలో క్షిపణులు, రాకెట్లను ప్రయోగించి వెనెజువెలా సైనిక స్థావరాలు, జనావాసాలను భూస్థాపితం చేశాయి. దీంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని, పెద్ద సంఖ్యలో జనం గాయాలపాలయ్యారని వార్తలొచ్చాయి. అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న కరాకస్‌వాసులు పేలుళ్ల కారణంగా నిద్రలోనే కన్నుమూశారు. ఒక్కసారిగా బాంబులు పేలుతున్న శబ్దాలు, నేలమట్టమవుతున్న భవనాలతో జనం ప్రాణభయంతో పరుగులుతీశారు. సైనిక స్థావరాలు, పలు భవనాలు అగ్నికి ఆహుతవుతున్న, దట్టంగా పొగలు వెలువడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాడుల ధాటికి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి గాఢాంధకారం అలుముకుంది. ''అర్ధరాత్రి పుట్టినరోజు పార్టీకి వెళ్లి తిరిగొస్తూ బంధువులతో కలిసి రోడ్డుపై నడుస్తుంటే హఠాత్తుగా బాంబుల వర్షం కురిసింది. అవి పేలిన ధాటికి భూమి కూడా కంపించింది. ప్రతి ఒక్క వస్తువు కదిలిపోయింది. మా ప్రాంతం ఒక్కసారిగా యుద్ధభూమిగా మారిపోయింది'' అని 21 ఏళ్ల కార్మికురాలు కార్మెన్ హిదాల్గో ఏడుస్తూ చెప్పారు. మాదకద్రవ్యాల రవాణా కట్టడికి, ద్వైపాక్షిక చర్చలుజరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మదురో ప్రభుత్వం ప్రకటించిన కొద్ది గంటలకే అమెరికా దాడులు చేయడం గమనార్హం.

యుద్ధనౌకలో తరలిస్తున్నాం: వెనెజువెలాపై సైనిక దాడి విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు. ''వెనెజువెలాపై అమెరికా అతిపెద్ద దాడిని విజయవంతంగా పూర్తిచేసింది. వాళ్ల అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణిని బంధించి వెనెజులా నుంచి దూరంగా వేరే దేశానికి మా 'అయోమా జిమా' యుద్ధ నౌకలో తరలిస్తున్నాం. నౌక న్యూయార్క్‌కు చేరుకోబోతోంది. వాళ్లను న్యూయార్క్ చట్టాల ప్రకారం శిక్షిస్తాం. దాడి సందర్భంగా అమెరికా సైనికులు సైతం గాయపడ్డారు. కానీ ఎవరికీ ఎలాంటి ప్రాణహాని జరగలేదు. ఒక హెలికాప్టర్ బాగా దెబ్బతింది. అయినాసరే మా సైనికులు అందరూ క్షేమంగా తిరిగొచ్చారు. దాడులు చేయక తప్పలేదు. ఎందుకంటే ఇది యుద్ధం'' అని ట్రంప్ పెట్టిన పోస్ట్‌ను అమెరికా శ్వేత సౌధం తన 'ఎక్స్' ఖాతాలో జతచేసింది. ''మదురోను అదుపులోకి తీసుకున్నాక వెనెజువెలాను అలా వదిలేయలేం. మదురో మాకు ముఖ్యం కాదు. ఆ దేశం నుంచి డ్రగ్స్ ఆగడమే మాకు కావాలి. డ్రగ్స్ ముఠాలను కట్టడిచేసే దమ్మున్న ప్రభుత్వం అక్కడ నెలకొనాలి. అక్కడ ఎవరు పరిపాలించాలనేదే మేం నిర్ణయిస్తాం. దాడులపై అమెరికా కాంగ్రెస్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోలేదన్న డెమొక్రాట్ల వాదనలో పసలేదు. డెమొక్రాట్లు అసమర్థులు, తెలివితక్కువ వాళ్లు. నిజానికి గొప్ప పని చేశావని నన్ను పొగడాలి. కానీ చట్టవ్యతిరేకమని తిడుతున్నారు.'' అని తర్వాత ఫాక్స్‌న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఎగతాళిగా మాట్లాడారు. ఒక పరాయిదేశంపై దాడి చేసి ఏకంగా అగ్రనేతను అపహరించడం అమెరికా చరిత్రలో గత 4 దశాబ్దాల్లో ఇదే తొలిసారి. చివరిసారిగా 36 ఏళ్ల క్రితం పనామా దేశ నాటి సైనిక పాలకుడు ఆంటోనియో నోరిగాను అమెరికా సైన్యం దాడిచేసి పట్టుకొచ్చింది. ''మెక్సికో సైతం డ్రగ్స్ భరతం పడితే మంచిది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బమ్ చేతులు ముడుచుకుని కూర్చుంటే మెక్సికో మీద సైనిక చర్యకు అమెరికా రంగంలోకి దిగక తప్పదేమో''అని ట్రంప్ హెచ్చరించారు.

మదురో దంపతుల జాడ తెలీదు..

అమెరికా దాడుల తర్వాత మదురో దంపతుల జాడ తెలియలేదని వెనెజువెలా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిజ్ శనివారం ఉదయం ప్రకటించారు. ''శత్రుదేశం దాడుల తర్వాత మదురో, ఫ్లోరెస్‌ల జాడ తెలియడం లేదు. వాళ్ల యోగక్షేమాల వివరాలను అమెరికా బయటపెట్టాలి. మా సాయుధ బలగాలన్నింటినీ రంగంలోకి దింపుతున్నాం. సైనిక చర్యకు దీటుగా స్పందిస్తాం.'' అని రోడ్రిజ్ పిలుపునిచ్చారు. అత్యయిక విదేశీ విధ్వంసక స్థితిని రోడ్రిజ్ ప్రకటించారు. పౌరహక్కులు తాత్కాలికంగా రద్దయి సాయుధ బలగాలకు సర్వాధికారాలు లభించాయి.

అమెరికా చట్టాల ప్రకారం శిక్షిస్తాం

మదురోను తమ అదుపులోకి తీసుకున్నాక అమెరికా అటార్నీ జనరల్ పామ్ బోండీ శనివారం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ''డ్రగ్స్ మాఫియాతో మదురో దంపతులకూ సంబంధం ఉంది. అందుకే వాళ్లను బంధించి తీసుకొచ్చాం. న్యూయార్క్ చట్టాల ప్రకారం అమెరికా చట్ట నిబంధనల మేరకే అమెరికా గడ్డపై మదురో దంపతులకు శిక్ష పడేలా చేస్తాం'' అని పామ్ అన్నారు. ఈ మేరకు అమెరికా న్యాయ విభాగం శనివారం మదురో దంపతులపై నేరారోపణలు చేసింది. ''అవినీతి సర్కార్ దశాబ్దాల తరబడి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకర మాదకద్రవ్యాల రవాణా ముఠాలతో స్వయంగా దేశ ప్రభుత్వం చేతులు కలిపింది'' అని యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. మరోవైపు సముద్రమార్గంలో అమెరికాలోకి మాదకద్రవ్యాలను తరలిస్తున్న నౌకలపై దాడులు పెంచామని శుక్రవారం నాటికి మొత్తంగా 35 నౌకలను నాశనం చేశామని.. సిబ్బంది సహా అందులోని సాయుధులను మొత్తంగా 115 మందిని అంతమొందించామని అమెరికా శనివారం ప్రకటించింది.

కరాకస్‌లో మొదలైన ఆందోళనలు

దేశాధ్యక్షుడిని బందీగా అమెరికా పట్టుకెళ్లడంపై కరాకస్ సిటీలో పౌరులు ఆందోళనకు దిగారు. అమెరికా దాడులను ఖండించారు. అధికార పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో కార్యకర్తలు రోడ్లపైకి చేరుకొని మదురో జెండాలను చేతబూని నిరసన మొదలెట్టారు. దేశంలోని అపార ముడిచమురు నిల్వలపై కన్నేసిన ట్రంప్.. వాటిని దక్కించుకునేందుకే దాడులు చేశారని, మదురోను కిడ్నాప్ చేశారని వెనెజువెలా పౌరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనెజువెలాపై దాడి నేపథ్యంలో సమీప దేశమైన కొలంబియా అప్రమత్తమైంది. తమ దేశంలోకి వచ్చిపడే వెనెజువెలావాసులను అడ్డుకునేందుకు సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. ఈ మేరకు కొలంబియా అధ్యక్షుడు గస్తావ్ పెట్రో శనివారం జాతీయ భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేసి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. తరచూ అమెరికాపై, ట్రంప్‌పై విమర్శలు గుప్పించే గస్తావ్ తమ దేశం మీదా దాడి జరగొచ్చన్న అంచనాతో సైన్యాన్ని అప్రమత్తం చేశారు. అమెరికా సైతం వెనెజువెలాలో ఉన్న తమ పౌరుల రక్షణ కోసం ఒక అడ్వైజరీని జారీ చేసింది. ''అమెరికన్లు ఎవరైనా వెనెజువెలాలో ఉంటే తక్షణం వెనక్కి వచ్చేయాలి. ఆ దేశం వైపు ఎవరూ వెళ్లొద్దు'' అని వెనెజువెలాలోని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. విమానాలను సైతం నిలిపివేసింది.

అప్పటిదాకా మా పాలనే: ట్రంప్

వాషింగ్టన్: వెనెజువెలా అధ్యక్షుడు మదురోను బందీగా పట్టుకెళ్లాక ఆ దేశ పరిపాలనా బాధ్యతలను తామే చూసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దాడుల తర్వాత శనివారం మీడియాతో ట్రంప్ మాట్లాడారు. ''అధ్యక్షుడిని ఇప్పటికే బంధించాం. ఇక పరిపాలనా బాధ్యతలను మేమే చూసుకుంటాం. మా కనుసన్నల్లో ఎవరి చేతుల మీదుగా పరిపాలన జరగబోతోందనేది త్వరలోనే ప్రకటిస్తాం. నూతన ప్రభుత్వం ఏర్పడి భద్రంగా, సవ్యంగా, పారదర్శకంగా అధికార బదిలీ జరిగేదాకా పరిపాలన బాధ్యత మాదే. పరిపాలన సవ్యంగా సాగేలా చూసుకుంటాం''అని ట్రంప్ అన్నారు. విపక్ష నేత మరియా కొరీనా మచాడోకు పాలనాబాధ్యతలు అప్పగిస్తారా? అని మీడియా ప్రశ్నించింది. ''ఆమె సారథ్యంలో పాలన కష్టమేమో. ఆమెకు వెనెజువెలా ఇంటా, బయటా పూర్తిస్థాయి మద్దతు లేదు. ఆమె చాలా మంచి మనిషి''అని అన్నారు. ''వెనెజువెలా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిజ్‌తో మాట్లాడా. అమెరికా ఏమి అడిగినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె నాతో చెప్పారు''అని ట్రంప్ వెల్లడించారు. ''వెనెజువెలాపై అమెరికా తన అమేయ సాయుధశక్తి, యుక్తులను అసాధారణ స్థాయిలో ఉపయోగించింది. వెనెజువెలా సైనికకోట అయిన కరాకస్‌లో శత్రు దుర్భేద్యమైన సైనికస్థావరం నుంచి విజయవంతంగా మదురోను తీసుకొచ్చి అమెరికా న్యాయదేవత ఎదుట నిలబెట్టాం.' అని అన్నారు.

బాబు హామీల అమలు కోసం

యువత పోరుబాట

- 14న భోగిమంటల్లో టీడీపీ మేనిఫెస్టో దహనం
- విద్యార్థి, యువజన సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానం

రౌండ్‌టేబుల్ సమావేశంలో ఐక్యతను చాటుతున్న విద్యార్థి, యువజన సంఘాల నేతలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): హామీలు అమలు చేయకుండా సీఎం చంద్రబాబు మోసగించడంపై విద్యార్థి, యువజన సంఘాలు కన్నెర్రజేశాయి. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాడాలని ఉద్యమ కార్యాచరణ ప్రకటించాయి. ప్రభుత్వంపై పోరాటాన్ని ముందుకు నడిపేందుకు జేఏసీ ఏర్పాటు చేస్తూ తీర్మానించాయి. చంద్రబాబు ఎన్నికల ముందు విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ శనివారం విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 1.31 లక్షల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలు గాలికొదిలేసి విదేశీ పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈవెంట్లకు కోట్లాది రూపాయలు వృథా చేస్తున్న ప్రభుత్వానికి నిరుద్యోగులకు భృతి ఇవ్వడానికి మాత్రం మనసు రావడం లేదన్నారు. హామీల అమలు కోరుతూ ఆందోళన చేసిన విద్యార్థులు, యువతపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

9న కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

విద్యార్థి సంఘాలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేయాలని, 14న భోగిమంటల్లో టీడీపీ మేనిఫెస్టో దహనం చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యుగంధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జుల వలరాజు, బి.నాసర్‌జీ, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఇంజారపు రాజేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కో–ఆర్డినేటర్ వేముల శ్రీనివాస్, పీవైఎల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ భూషణం, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లంక గోవిందరాజులు మాట్లాడారు. కార్మిక, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హరిబాబు తదితరులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ స్థాయికి ఎదిగిన మహిళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శం అని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రచించిన 'అగ్ని సరస్సులో వికసించిన కమలం ద్రౌపది ముర్ము' పుస్తకాన్ని హరిబాబు శనివారం విజయవాడలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమెస్కో అధినేత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మర బోటు దగ్ధం

నిజాంపట్నం: బాపట్ల జిల్లా నిజాంపట్నం హార్బర్‌లో శనివారం మరబోటు దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు.. నిజాంపట్నంకు చెందిన సున్నంపూడి గోవిందరాజు తన మర బోటులో నిజాంపట్నం హార్బర్ నుంచి వేటకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. బోటు ఇంజిన్ ఆన్ చేసే సమయంలో షార్ట్ సర్క్యూట్ అయ్యింది. అప్పటికే బోటులో రెండు వేల లీటర్లకు పైగా డీజిల్ ఉండటంతో మంటలు క్షణాల్లో బోటు అంతా వ్యాపించాయి. బోటులో ఉన్న కార్మికుడు కె.కొండలు స్వల్పంగా గాయపడి సముద్రంలోకి దూకాడు. అతన్ని ఒడ్డుకు చేర్చి ఆస్పత్రికి తరలించారు. రూ.70 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని గోవిందరాజులు వాపోయాడు.

'అనంత'లో టీడీపీ నేతల గూండాగిరి

- రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డిపై దాడి
- బలం లేకున్నా బొమ్మనహాళ్ ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకునేలా కుట్ర
- అధికారులకు అనుబంధ పత్రాలు అందజేసేందుకు వెళ్లిన సమయంలో దాడి
- కవరేజీకి వెళ్లిన సాక్షి విలేకరిపైనా దాడికి యత్నం

అధికారులకు అనుబంధ పత్రాలు అందజేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

సాక్షి టాస్క్‌ఫోర్స్: అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలంలో టీడీపీ నేతలు రెచ్చిపోయారు. రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డిపై టీడీపీ గూండాలు తిమ్మరాజు, గిడ్డి మల్లి, ముల్లంగి నారాయణస్వామి, ముల్లంగి భాస్కర్, గిడ్డి రవి తదితరులు దాడికి పాల్పడ్డారు. ఈ దృశ్యాన్ని చిత్రీకరించేందుకు వెళ్లిన సాక్షి విలేకరిపైనా దాడికి యత్నించారు. సెల్‌ఫోన్ లాక్కుని బెదిరింపులకు దిగారు. ఈ ఘటన బొమ్మనహాళ్ మండల పరిషత్ కార్యాలయం ముందు శనివారం జరిగింది. బొమ్మనహాళ్ ఎంపీపీ పద్మ రాజీనామా చేయడంతో సోమవారం ఉప ఎన్నిక జరుగుతోంది. ఈ నేపథ్యంలో అనుబంధ పత్రాలు అందజేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన మెట్టు గోవిందరెడ్డిపై టీడీపీ నాయకులు దాడి చేశారు. అడ్డుకోబోయిన వైఎస్సార్‌సీపీ నాయకులపైనా విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఇంత జరుగుతున్నా... అక్కడే ఉన్న అధికారులు, పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు.

అధికారంలో ఉన్నాం.. అడ్డొస్తే అంతు చూస్తాం..

బొమ్మనహాళ్ మండలంలో 16 మంది ఎంపీటీసీలున్నారు. ఇందులో వైఎస్సార్‌సీపీ తరఫున 15 మంది, ఇండిపెండెంట్‌గా ఒకరు ఎన్నికయ్యారు. పలు కారణాలతో నలుగురు సభ్యులు వైఎస్సార్‌సీపీకి దూరంగా ఉంటున్నారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీకి 11 మంది సభ్యుల బలం ఉంది. ఎంపీపీ పదవిని దక్కించుకోవడానికి వైఎస్సార్‌సీపీకి పూర్తి మెజార్టీ ఉంది. అయినప్పటికీ అధికార దర్పంతో ఎలాగైనా తన సతీమణిని ఎంపీపీ చేసుకోవాలని టీడీపీ నేత ముల్లంగి నారాయణస్వామి కుట్రలకు తెరతీశారు. ఈ నేపథ్యంలోనే అధికారులకు అనెగ్జర్ పత్రాలు ఇవ్వడానికి వెళ్లిన మెట్టుగోవిందరెడ్డిపై దాడికి దిగారు. 'అధికారంలో ఉన్నాం.., అడ్డొస్తే అంతు చూస్తాం' అంటూ టీడీపీ నాయకులు గిడ్డి మల్లి, తిమ్మరాజు, ముల్లంగి నారాయణస్వామి రెచ్చిపోయారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. 'మీ నాయకుడినే చొక్కా పట్టుకుని దాడి చేశాం. మీరెంత రా..మిమ్మల్నీ పాతేస్తాం' అంటూ వైఎస్సార్‌సీపీ నేతలను టీడీపీ నేతలు హెచ్చరించారు. 'సోమవారం ఎన్నికంతా ఏకపక్షం చేస్తాం.. మీకు, మీ నాయకులకు దమ్ముంటే అడ్డుకోండి రా' అంటూ సవాల్ చేశారు. కాగా..గూండాల్లా వ్యవహరిస్తున్న టీడీపీ నేతలపై కఠిన చర్యలు చేపట్టాలని మెట్టు గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా నాయకులతో కలిసి ఎస్పీ, జిల్లా కలెక్టర్‌ను కలిసి జరిగిన ఘటనపై రాతపూర్వకంగా ఫిర్యాదులు చేస్తామన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడబోమని, ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని గోవిందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.